# సూర్య

www.suryaa.com

18వ వసంతంలోకి...




సోమవారం 27, జనవరి 2025 | 8 పేజీలు




## ఆదర్శ మండలంగా రఘునాథపాలెంను తీర్చిదిద్దుతాం

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

7వ పేజీలో...



## సంపదను సృష్టించి ప్రతి పైసా పేదలకు పంచుతాం

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు

9వ పేజీలో...



## ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా సేవలు

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

- ప్రతి రోజూ సుమారు 69 వేల మహిళలకు అందుతున్న ఉచిత బస్సు ప్రయాణం
- 21 కోట్ల 31 లక్షల సబ్సిడితో 7 లక్షల 53 వేల గ్యాస్ సిలిండర్‌లు సరఫరా
- ప్రతి నెలా 10 కోట్ల ఖర్చుతో 2 లక్షల 57 వేల గృహాలకు ఉచిత విద్యుత్
- ఉగాది నాటికి మంచుకొండ ఎత్తిపోతల పథకం పనులు పూర్తికి చర్యలు
- 690 కోట్లతో మున్నేరు నదికి ఇరువైపులా రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు
- మహిళల ఆర్థిక ఎదుగుదలకు ప్రత్యేక చర్యలు
- జాతీయ జెండా ఆవిష్కరించి సందేశాన్నిచ్చిన జిల్లా కలెక్టర్

8లో













## పేదలకు సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్
- ప్రగతి మైదానంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు..

కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)- పేదలకు సంక్షేమ పథకాలు అందించేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రగతి మైదానంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, వివిధ శాఖల అధికారులతో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం పోలీసుల కవాతులో పాల్గొని, గౌరవ వందనాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా ప్రగతి పై వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి వివరించారు.

2లో



## దేశాభివృద్ధిలో కీలకంగా ఉన్న సింగరేణి సంస్థ

- సింగరేణిలో 300 మెగా వాట్ల సోలార్ ప్లాంట్ ఏర్పాటు
- 136 యేండ్ల చరిత్ర ఉన్న సింగరేణి బహుముఖంగా విస్తరణ
- రక్షణతో కూడిన ఉత్పత్తి చేయాలి
- కార్మికుల సంక్షేమమే ప్రధాన లక్ష్యం
- గణతంత్ర వేడుకల్లో సి అండ్ ఎండీ బలరాం

2లో



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)- మనకు లభించిన రాజ్యాంగం వల్లే నేడు భారతదేశం అగ్ర దేశాలకు ధీటుగా అభివృద్ధిలో ముందుకు సాగుతోందని, దేశం అభివృద్ధి పథంలో సాగడంలో పారిశ్రామిక, వ్యవసాయ రంగాల పాత్ర ఎంతో ఉందన్నారు. ఇలాంటి కీలక రంగాలకు ఇంధన వనరు అయిన విద్యుత్ ను నిరంతరాయం గా అందించడానికి కావాల్సిన బొగ్గును నిర్విరామంగా అందిస్తూ దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తూన్నామన్నారు. కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియంలో సింగరేణి ఆధ్వర్యం లో 76వ గణతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి తీరని అవమానం

కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్‌న్యూస్)- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో గణతంత్ర దినోత్సవం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి తీరని అవమానం జరిగింది. దీనిపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాల మహానాడు అధ్యక్షులు పూల. రవీందర్ స్పందిస్తూ గణతంత్ర దినోత్సవం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దయవల్ల జరుపుకునే ఈ పర్వదినం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచి శుభ్రం చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.





3లో

సూర్య
www.suryaa.com
సోమవారం 27, జనవరి 2025

# పేదలకు సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి





మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులకు జిల్లా కలెక్టర్, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, ఎస్పీ రోహిత్ రాజ్, అదనపు కలెక్టర్ ఇంటి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందనతో కలిసి ప్రశంసా పత్రాలు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మనల్ని మనం పరిపాలించుకోవడానికి దేశానికి రాజ్యాంగం అవసరమని భావించిన నాటి దార్శినికులు, మేధావులు రాజ్యాంగ పరిషత్తును ఏర్పాటు చేసి రాజ్యాంగ ముసాయిదా కమిటీ చైర్మన్ గా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ను ఎన్నుకున్నారని, డ్రాఫ్టింగ్ కమిటీ రూపొందించిన రాజ్యాంగం 1950 జనవరి 26న అమల్లోకి రావడంతో గణతంత్ర దినోత్సవాన్ని ఎంతో ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. రాజ్యాంగంలో ప్రజలకు అన్ని హక్కులను కల్పిస్తూ రాజ్యాంగాన్ని రూపొందించారని, బ్రిటీష్ పరిపాలన నుండి విముక్తి పొందిన తరువాత భారత పౌరులందరిని ఒక ప్రజాస్వామ్య వ్యవస్థలో నడిపించడానికి, స్వాతంత్ర్య పోరాట ఆశయాలను నెరవేర్చడానికి ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని రూపొందించుకున్నామని తెలిపారు. ప్రజా సేవకులుగా, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సాగుతున్న ఉద్యోగుల జీవన ప్రయాణం ఫలప్రదం కావాలని, సేవా కాలం ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ప్రగతి గురించి ఆయన వివరించారు. పేదలకు అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందాలనే లక్ష్యంతో రాష్ట్రప్రభుత్వం ఈ నెల 16వ తేదీ నుండి 20వ తేదీ వరకు రైతు భరోసా, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు క్షేత్రస్థాయి విచారణ నిర్వహించామని, క్షేత్రస్థాయి విచారణ అనంతరం 21 నుండి 24వ తేదీ వరకు జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపాల్టీలలో ప్రజల సమక్షంలో పూర్తి వివరాలతో గ్రామసభలు నిర్వహించి, ఈ పథకాలకు జాబితాల్లో పేర్లు లేని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని. సంక్షేమ పథకాలు అమలు చేయడం అనేది నిరంతర ప్రక్రియ అని అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు గ్రామసభల్లోను, ప్రజాపాలన సహాయ కేంద్రాల్లోను దరఖాస్తులు తీసుకుంటున్నామని, వచ్చిన ప్రతి దరఖాస్తును జవాబుదారీతనంగా రిజిష్టర్లులో నమోదు చేయడం జరిగిందని తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలు రాష్ట్ర నలుమూలలకు ఎక్కడి నుండి ఎక్కడికైనా ఎలాంటి ఖర్చు లేకుండా ఆర్టీసి బస్సుల్లో ప్రయాణించేందుకు ఉచిత బస్సు ప్రయాణం అమలు లో భాగంగా జిల్లాలో ఇప్పటి వరకు కోటి



83 లక్షల మంది మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడం జరిగిందని వివరించారు. దేశ చరిత్రలో తొలిసారిగా రూ 2 లక్షల వరకు రైతన్నలను రుణ మాఫీ అమలు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలోనే ఆయిల్ ఫామ్, కోకో సాగు విస్తీర్ణంలో మొదటి స్థానంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉన్నదని తెలిపారు. వ్యవసాయంతో పాటు మిగిలిన అన్ని రంగాలకు 24 గంటలు నిరంతరాయ విద్యుత్ సరఫరా చేస్తున్నామన్నారు. మహాలక్ష్మి పథకం పేద కుటుంబాలకు వరం లాంటిదని, ఈ పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు రూ 500 లకే గ్యాస్ సిలెండర్ ఇస్తున్నదన్నారు. మహిళలు, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో అంగన్వాడీ కేంద్రాలు ద్వారా పౌష్టికాహార పథకం కింద పిల్లలకు బాలామృతంతో పాటు ప్రీ స్కూలు విద్యను అందిస్తున్నామని తెలిపారు. విద్యాశాఖలో కోట్ల రూపాయలతో మౌలిక సదుపాయాల కల్పన పనులు చేపట్టామని, ఆకాంక్షిత జిల్లాల పథకంలో భాగంగా కోటి రూపాయల వ్యయంతో 165 ప్రాథమిక పాఠశాలల్లో గ్రంథాలయాలు ఏర్పాటు చేసి పిల్లల్లో పుస్తక పఠనం పట్ల ఆసక్తి కలిగిస్తున్నామని, 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధన కోసం విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. అదే విధంగా వెనుకబడిన తరగతుల అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో జిల్లాలో 12 బాలురు, 5 బాలికల ప్రీ మెట్రిక్ వసతి వసతిగృహాలు నిర్వహించబడుతున్నాయని తెలిపారు. మైనార్టీ సంక్షేమ శాఖ ద్వారా జిల్లాలో 6 గురుకుల పాఠశాలలు, 6 గురుకుల కళాశాలలో విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియంలో విద్యాబోధన చేపడుతున్నామని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకం కింద పేద ముస్లిం, క్రిస్టియన్ మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మౌలికసదుపాయాలు కల్పించాల్సిన భాధ్యతను ప్రభుత్వం గుర్తించి, పేద విద్యార్థుల చదువుతో పాటు వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో ఒకే రకమైన పౌష్టికాహారం అందించేందుకు డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్ చార్జీలు 200 శాతం పెంచారని, దీంతో జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ సంక్షేమ వసతిగృహాల్లో ఒకేసారి కామన్ మెనూ విజయవంతంగా ప్రారంభమైందన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకం కింద క్యాంటిన్లు, మీ-సేవ కేంద్రాలు, సంఘ వ్యాపారాలు, వ్యక్తిగత వ్యాపారాల కోసం రూ 2.14 కోట్ల వ్యయంతో 28 యూనిట్లు, అదేవిధంగా సూక్ష్మ రుణ వ్యాపారాలకు 7 కోట్ల వ్యయంతో 322 యూనిట్ల స్థాపనకు రుణాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద




2023-24 ఆర్థిక సంవత్సరంలో కనీసం 20 రోజులు ఉపాధిహామి పథకం పనులకు హాజరైన భూమిలేని వ్యవసాయ కూలీల కుటుంబానికి సంవత్సరానికి రూ 12 వేలు అందించేందుకు గ్రామసభల తో అమలుచేసే ప్రక్రియ మొదలు అయిందని ఆయన వివరించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రగతి మైదానంలో వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు ఏర్పాటుచేసిన స్టాళ్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అదే విధంగా చిన్నారుల నృత్య ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది.

## దేశాభివృద్ధిలో కీలకంగా ఉన్న సింగరేణి సంస్థ





మొదటి పేజీ తరువాయి

ఈ కార్యక్రమానికి సింగరేణి ఛైర్మన్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఎస్, పిసి సిబ్బంది స్కౌట్స్ కలర్ పార్టీ ముఖ్య అతిథిని వేదిక వద్దకు తీసుకొని రాగా, జాతీయ పతాకాన్ని ముఖ్య అతిథి సింగరేణి ఛైర్మన్, మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్ ఎగరవేశారు. అంతకు ముందు సింగరేణి ప్రధాన కార్యాలయములో డైరక్టర్ (ఈ,ఎం) ఆపరేషన్స్ డి.సత్యనారాయణ రావు జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. అదే విధముగా సింగరేణి కార్పొరేట్ ఏరియా పరిధి లోని అన్ని డిపార్ట్మెంట్స్, సింగరేణి ప్రధాన ఆసుపత్రి నందు జాతీయ జెండా ను ఎగరవేశారు. ఏటా ఉత్పత్తి చేస్తున్న బొగ్గుతో మన రాష్ట్రంతోపాటు పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్ తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల్లో విద్యుత్ ఉత్పత్తి జరుగుతోందని తెలిపారు. అలాగే 2 వేల చిన్న, మధ్యతరహా పరిశ్రమలైన సిమెంట్, స్పాంజ్ ఐరన్, పేపర్, సెరామిక్స్ ఎరువుల వంటి కర్మాగారాల అవసరాలను తీర్చగలుగుతున్నామన్నారు. అలాగే కంపెనీ ఖాళీ స్థలాలలో, ఓవర్ బర్డెన్ డంపులపై 245.5 మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేసి రాష్ట్ర అభివృద్ధితోపాటు కంపెనీ సుస్థిర భవిష్యత్ కోసం ముందుకు సాగుతున్నామన్నారు. ప్రపంచ వ్యాప్తంగా సంప్రదాయేతర ఇంధన వనరులకు పెరుగుతున్న మద్దతు లిథియం లాంటి క్రిటికల్ మినరల్స్ ఆవశ్యకత పెరుగుతున్న నేపథ్యంలో మైనింగ్ లో 136 ఏళ్ల సుదీర్ఘ అనుభవం ఉన్న సింగరేణి సంస్థను బహుముఖంగా విస్తరించాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశాల మేరకు ప్రణాళికాబద్ధంగా అడుగులు వేస్తున్నామని తెలపడానికి సంతోషిస్తున్నాం. సింగరేణి ద్వారా ఇతర దేశాల్లో క్రిటికల్ మినరల్స్ అన్వేషణ, మైనింగ్ కు గల అవకాశాలపై అధ్యయనం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. ఈ నేపథ్యంలో క్రిటికల్ మినరల్స్ రంగంలో మేథో విజ్ఞానాన్ని పంచుకోవడానికి, అన్వేషణ విషయంలో సహకారం కోసం దేశంలోని ప్రతిష్టాత్మకమైన సంస్థలతో కీలకమైన అవగాహన ఒప్పందాన్ని చేసుకుంటున్నట్లు తెలిపారు. సింగరేణి రక్షణ మన చేతిలోనే ఉందని, నాణ్యత కూడా మన చేతుల్లోనే ఉంటుందని, స్వీయ రక్షణ పాటించగలిగితే 90 శాతం పైగా ప్రమాదాలను నివారించవచ్చుని అభిప్రాయాన్ని వ్యక్తం చేసారు. సింగరేణి ఉద్యోగుల సంక్షేమం, ఆర్థిక భద్రతను దృష్టిలో ఉంచుకొని బీమా రంగంలోనే విప్లవాత్మక చర్యగా ప్రతీ ఒక్క ఉద్యోగి కోసం ప్రభుత్వరంగ బ్యాంకైన స్టేట్ బ్యాంక్ ఆఫ్





ఇండియా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్ల ద్వారా రూ 1కోటి ఉచిత ప్రమాద బీమా సదుపాయాన్ని కల్పించడం మీ అందరికీ తెలిసిందే. ఇటీవలే ఇంకో అడుగు ముందుకేసి బ్యాంక్ ఆఫ్ బరోడా ద్వారా సింగరేణి ఉద్యోగుల కోసం రూ 1.25 కోట్ల ఉచిత ప్రమాద బీమా ఒప్పందాన్ని చేసుకున్నామని తెలిపారు. అలాగే సింగరేణిలో పనిచేస్తున్న ఒప్పంద కార్మికులకు ఇప్పటి వరకు రూ 30 లక్షల ప్రమాద బీమా సదుపాయం ఉండగా పంజాబ్ నేషనల్ బ్యాంక్ తో మాట్లాడి రూ 40 లక్షల ప్రమాద బీమా సదుపాయం తీసుకున్నామని తెలియజేసారు. ఈ ఆర్థిక సంవత్సరం నిర్దేశించుకున్న 72 మిలియన్ టన్నుల లక్ష్యాన్ని సాధించేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా పలు పాఠశాలలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. తొలుత సింగరేణి ఎస్ అండ్ పి సి, భారత్ స్కౌట్ అండ్ గైడ్స్, ఎన్ సిసి క్యాడెట్లు ఇచ్చిన వందన స్వీకారాన్ని సి ఎండీ బలరాం అందుకున్నారు. కాగా సంస్థలో ఉత్తమ అధికారులను, ఉద్యోగులను సి ఎండీ పట్టు శాలువాలతో సత్కరించారు. జీఎం(పర్సనల్) వెల్ఫేర్ ,ఆర్సి కే.శ్రీనివాస రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమములో డైరెక్టర్లు, జీఎంలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.




### కొత్తగూడెం ఏరియాలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ వారి కార్యాలయములో ఎం. షాలేం రాజు, జనరల్ మేనేజర్, కొత్తగూడెం ఏరియాలో జాతీయ పతాకావిస్కరణ గావించారు. ఈ కార్యక్రమములో ఎం. షాలేం రాజు, జనరల్ మేనేజర్, కొత్తగూడెం ఏరియా ప్రసంగించారు. అనంతరం కొత్తగూడెం ఏరియా ప్రధాన గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగముగా ప్రగతి వనం రుద్రంపూర్ లో ఉదయం 9.30 గంటలకు జాతీయ పతాకావిస్కరణ అనంతరం ఎస్, పిసి, ప్రైవేట్ సెక్యూరిటి గార్డ్స్ వివిధ పాట శాలల విద్యార్థుల కవాతును గౌరవ ముఖ్య అతిది ఎం. షాలేం రాజు, జనరల్ మేనేజర్, కొత్తగూడెం ఏరియా స్వీకరించారు. తదుపరి ముఖ్య అతిది ఎం. షాలేం రాజు ఉద్యోగులను అందరినీ ఉద్దేశించి తమ సందేశాన్ని ఇచ్చారు. అనంతరం కొత్తగూడెం ఏరియాలో వివిధ గనులలో నుండి ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక కాబడిన 06 మంది ఉద్యోగులను వారి కుటుంబ సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమములో ఎం. షాలేం రాజు, జనరల్ మేనేజర్, కొత్తగూడెం ఏరియా, ఎస్ ఈ డబ్ల్యు ఏ అధ్యక్షురాలు జి. మధురవాణి షాలేం రాజు, కొత్తగూడెం ఏరియా ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ వి.మల్లికార్జునరావు, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్ కొత్తగూడెం ఏరియా అధికారుల సంఘం జనరల్ సెక్రెటరీ ఏ.ఉపేంద్ర బాబు, ఎస్.ఓ. టు జి.ఎం. జివి. కోటి రెడ్డి, ఏరియా ఇంజినీర్ కె. సూర్యనారాయణ రాజు, ఎజిఎం(సివిల్) సిహెచ్ రామకృష్ణ, ఎజిఎం(ఫైనాన్స్) కే. హనా సుమలత, పద్మావతి ఖని ఏజెంట్ బి. రవీందర్, డిజిఎం (పర్సనల్), బి. శివ కేశవ రావు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ఎం. వేంకటేశ్వర రావు, జీకే ఓ సి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.శ్రీ రమేష్, పద్మావతి ఖని మేనేజర్ శ్యాం ప్రసాద్, జికేఓసి మేనేజర్ మురళి, ఏరియా సెక్యూరిటి ఆఫీసర్ వి. శ్రీనివాసరావు, ఏరియా వర్క్ షాప్ డివై ఎస్ఈ (ఈ,ఎం) లు టి.అనిల్, బి. శంకర్, సీనియర్ పి.ఓ. పర్సనల్ మజ్జి మురళి, జి సంఘమిత్ర, హరీష్ గోవర్ధన్, కే దేవదాస్, విజయ సందీప్, ఎస్టేట్స్ ఆఫీసర్ బి తౌరియా, క్వాలిటీ మేనేజర్ మదన్మోహన్, ఇన్చార్జి రెస్కూ అనంతరామయ్య, షకీల్, డి.కావ్య, ఇతర అధికారులు, ఉద్యోగులు, పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంధి పాల్గొన్నారు.

## నాలుగో వార్డ్‌లో పతకావిష్కరణ



**ఇల్లందు, సూర్య (మేజర్‌న్యూస్)–** స్థానిక నాలుగో వార్డులో మహమ్మద్ అక్తర్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిగళ్ల మాధవ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దొడ్డ డానియల్, ఎండీ.మున్నా, జాఫర్, అసల్, భారతి, రాజేష్, కలీం, సతీష్, నంద కిషోర్, ఎండీ.అరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

## ఝాన్సీ లక్ష్మీబాయి ఫ్యాన్సీ డ్రెస్‌లో సామల జాహ్నవికి బహుమతి



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** సింగరేణి కాలరీస్ ఇల్లందు ఏరియా 24 ఇంక్లైన్ గ్రౌండ్లో లో జరిగిన రిపబ్లికే డే వేడుకల సందర్భంగా ఝాన్సీ లక్ష్మీబాయి వేషధారణలో స్థానిక మార్గదర్శనీ స్కూల్ లో ఫోర్త్ క్లాస్ ఇంగ్లీష్ మీడియం చదువుతున్న సామల జాహ్నవికి ప్రథమ బహుమతి లభించింది. అనంతరం ఏరియా జనరల్ మేనేజర్ వి కృష్ణయ్య విద్యార్థినికి బహుమతి ప్రధానం చేశారు.ఏరియా జనరల్ మేనేజర్ వి కృష్ణయ్య విద్యార్థినికి బహుమతి ప్రధానం చేశారు.

## కలెక్టర్ చేతుల మీదుగా అవార్డులు అందుకున్న ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది



**ఇల్లందు సూర్య ( మేజర్ న్యూస్)–** ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు ఉత్తమ సేవలు అందించినందుకు గాను 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా హెడ్ నర్స్ ఫర్జానా బేగం, ఆరోగ్య మిత్ర బాధ్యురాలు లలిత లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ చేతుల మీదుగా అవార్డు ను అనుకున్నారు.అదేవిధంగా ఫార్మసి సూపర్వైజర్ రజని, డైట్ సూపర్వైజర్ సాయి, కుక్ మాధవి ఐటిడిఏ పిఓ చేతుల మీదుగా అవార్డులను తీసుకున్నట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హర్షవర్ధన్ తెలిపారు.

## క్యాంప్ ఆఫీసులో జెండా ఎగరవేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య తన అధికారిక కార్యాలయంలో ఆదివారం పతాకావిష్కరణ జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ప్రజల సామాజిక, ఆర్థిక, రాజకీయ, ప్రజాస్వామ్యాన్ని దృష్టిలో పెట్టుకొని అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని ఆవిష్కరించిన రోజును గుర్తు చేసుకుని వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ప్రజా పాలనలో రాష్ట్ర ప్రభుత్వం మరో ముందడుగు వేయడానికి నాలుగు సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టడం శుభపరిణామమన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు పేద బడుగు బలహీన వర్గాల ప్రజల లబ్ధి చేకూర్చుతాయని అన్నారు. అర్హత ఉన్న ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి తీరని అవమానం

మొదటి పేజీ తరువాయి

అధికారులు తమ బాధ్యతలు మరిచి చెత్త చెదారంతో నిండి ఉన్నప్పటికీ, ఎంతోమంది ఫిర్యాదు చేసి ఆ ప్రాంగణాన్ని గణతంత్ర దినోత్సవం ఉన్న సందర్భంగా శుభ్రపరచాలని మున్సిపల్ చైర్ పర్సన్‌కి మున్సిపల్ కమిషనర్‌కి ఎన్నో మార్లు మొరపెట్టినప్పటికీ వారు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌ని నిర్లక్ష్యం చేసి ఆ ప్రాంగణాన్ని శుభ్రపరచకుండా ఆయనకు అవమానం చేసారన్నారు. దళిత సంఘాల నాయకులు తమ సొంత డబ్బులు వెచ్చించి ఆ ప్రాంగణాన్ని శుభ్రం పరిచి గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకోవడం జరిగింది. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాల పట్ల నిర్లక్ష్యం గా వ్యవహరించినటువంటి కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్ పర్సన్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేసారు. ఈ విషయంపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్నటువంటి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాలన్నీ కూడా కలిసి రావాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంఘాల నాయకులు నవతన్ లాల్ సింగ్ శ్రీకాంత్ సంజు మహారాజ్ బడికల పుష్పలత కొచ్చర్ల కమల రాణి స్వర్ణలత,మాధవి లత,గంధం. కల్పన, భద్రం,గులాం, అఖిల్, మహేష్, గౌతమ్, భవాని, తదితర నాయకులు పాల్గొన్నారు.

## అర్హులైన పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందుతాయి..

### ప్రభుత్వ పథకాలను ప్రారంభించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ





**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** ప్రతి గ్రామంలో అర్హులను గుర్తించి ప్రక్షాళన అనంతరం పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డు పంపిణీ సంక్షేమ పథకాలు ఆదివారం ప్రారంభించారు. మండల పరిధిలోని ఊటుపల్లి పంచాయతీ గ్రామంలో ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలం చేసి సంక్షేమ పథకాలను ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు అర్హత పత్రాలను జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్‌తో కలిసి ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చే క్రమంలో ఆదివారం నాలుగు సంక్షేమ పథకాలను అమలు చేసిందన్నారు. పార్టీలకు అతీతంగా అర్హులైన పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో సంక్షేమ పథకాల అమలు సందర్భంగా పండగ వాతావరణం నెలకొన్నదాన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబం సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీస్ అధికారి అబ్దుల్ రహమాన్, తహశీల్దార్ దోమల జగదీశ్వర ప్రసాద్, ఎంపీడీవో కావూరి మహాలక్ష్మి, వ్యవసాయ శాఖ అధికారులు, ఉపాధి హామీ అధికారులు, పంచాయతీరాజ్ అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు కట్టా శివ పోట్రూ వెంకటేశ్వరరావు, గ్రామస్తులు, తదితరులు, పాల్గొన్నారు.

## రాజ్యాంగం కల్పించిన ఫలాలు అందరికి అందాలి

### దేశం అగ్రగామిగా నిలవాలి

### మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య



**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)–** భద్రాచలం రవాణా శాఖ యూనిట్ కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య జాతీయ జెండా ఎగుర వేశారు.అనంతరం ఆయన మాట్లాడారు.ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగా భారత దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం సిద్ధించింది. అనంతరం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ నేతృత్వంలో రూపొందిన ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగం 1950 జనవరి 26న అమల్లోకి వచ్చింది.మన రాజ్యాంగ స్ఫూర్తిని గౌరవించి, మౌలిక హక్కులను కాపాడుకుంటూ, ప్రాథమిక విధులను నిర్వర్తిస్తూ, దేశం అభివృద్ధి సాధించి అగ్రగామిగా నిలపాలని" ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ స్వతంత్ర సమరయోధుల త్యాగాలని స్మరించుకుంటూ దేశాభివృద్ధికి తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని ఆయన సూచించారు..ఈ కార్యక్రమంలో శ్రీ రామకృష్ణ సమితి భద్రాచలం అధ్యక్షురాలు ముప్పా దమయంతి, టీజీవో అసోసియేషన్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ డా. కామేశ్వరరావు, పాషా, మారుతి నర్సింగ్ కాలేజ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దమ్మపేట ప్రజాప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

### పాల్గొన్న అధికారులు ప్రజాప్రతినిధులు..





**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –** ప్రజా సమస్యలను ప్రభుత్వానికి తెలియచేసి సమస్యల పరిష్కారం కోసం ఆవిర్భావం చేసి ప్రజలకు అధికారులకు వారధిగా ఉండి నిత్యం ప్రజల పక్షాన ప్రజా సంక్షేమం కోసం తపించే పాత్రికేయుల గుండెచప్పుడు దమ్మపేట ప్రజా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రెస్ క్లబ్ కార్యాలయం వద్ద క్లబ్ చైర్మన్ షేక్ దస్తగీర్ త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణతంత్ర వేడుకలలో పాల్గొన్న ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, ముందుగా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. స్వతంత్ర దినోత్సవం అనంతరం రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని ఏర్పాటు చేసి భారతీయుల ఆధీనంలో పూర్తి హక్కులతో భారతీయులు జరుపుకునే మహా వేడుకే గణతంత్ర దినోత్సవం అని ఆయన అన్నారు. ఈ క్రమంలోనే స్వాతంత్రం తీసుకొచ్చిన మహానుభావులు అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడిచి భారతదేశ గౌరవాన్ని నెలపాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడిపై ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి సాయి కిషోర్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు చిన్నశెట్టి యుగంధర్, పగడాల రాంబాబు, మాజీ వైస్ ఎంపీపీ ధారా మల్లికార్జునరావు, జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు ధార యుగంధర్, మండల బూత్ కమిటీ నాయకులు కక్కిరాల రమేష్, సీనియర్ రాజకీయ నాయకులు యార్లగడ్డ బాబు, చక్రాల మల్లేశ్వరరావు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు పందూరి వీరబాబు, మరియు ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## భద్రాచలంలో ఎమ్మెల్యే కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు





**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)–** 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు చర్ల రోడ్డులో ఉన్న భద్రాచలం ఎమ్మెల్యే కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ఎమ్మెల్యే ఎగురవేశారు.. ముందుగా స్వతంత్ర సమరయోధులు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గణతంత్ర దినోత్సవం వేడుకల రోజునే జనవరి 26న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పుట్టినరోజు కావడంతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పార్టీ నాయకులు కార్యకర్తల మధ్య తన పుట్టినరోజు వేడుకలు ఘనముగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఒకరికి ఒకరు స్వీట్లు తినిపించుకుంటూ ఆనందముగా వేడుకలు జరుపుకున్నారు.. పలువురు స్నేహితులు పార్టీ నాయకులు ఎమ్మెల్యేను శాలవ కప్పి,బో కే లతో సన్మానించారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు మహిళలు కార్యకర్తలు భారీ ఎత్తున ఎమ్మెల్యే కార్యాలయంలో సందడి చేసారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, కాంగ్రెసు ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని, ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందని ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడి వద్దకు చేరుతాయని ప్రభుత్వము ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువజన నాయకులు రాంబోజి రాజీవ్, రమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు





## జాతీయ జెండా ఎగరవేసిన ఐటీడీఏ పీఓ బి రాహుల్

**భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)-** భారతదేశంలో 1950 నుండి ప్రతి ఏటా జనవరి 26న రిపబ్లిక్ డే వేడుకలు జరుపుకోవడం పరిపాటి అని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. ఆదివారం భద్రాచలం ఐటీడీఏ ప్రాంగణంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుక లు ఘనంగా నిర్వహించారు. భద్రాచలం ఐటిడి ప్రాజెక్ట్ అధికారి బి, రాహుల్ జాతీయ జెండాను ఎగరవేశారు.ముందుగా స్వతంత్ర సమరయోధులు రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించి, వివిధ పాఠశాల నుండి వచ్చిన బాల, బాలికల పరేడ్ తిలకించారు. అనంతరం మాట్లాడారు. భారతదేశ సమగ్రతకు సర్వతో ముఖాభివృద్ధికి అహర్నిశలు కృషిచేసి అసువులు బాసిన మన జాతిపిత మహాత్మా గాంధీ, దేశ ప్రథమ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ వంటి ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగా భారతదేశానికి స్వాతంత్రం వచ్చిందని, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించిన భారత దేశ రాజ్యాంగం ప్రపంచ దేశాలకే ఆదర్శ ప్రాయంగా నిలవడం మనమంతా గర్వించదగ్గ విషయం, స్వేచ్ఛ స్వతంత్రానికై తిరుగుబాటు చేసి ఉద్యమించిన అల్లూరి సీతారామరాజు కొమరం భీమ్ వంటి ఎందరో ప్రాణ త్యాగాలు చేసిన స్వతంత్ర పోరాట చరిత్ర మనదని, భారతదేశ ఔన్నత్యానికై పాటుపడి అమరులైన స్వతంత్ర పోరాట యోధులకు రిపబ్లిక్ డే సందర్భంగా జోహార్లు అర్పించారు. దట్టమైన అటవీ ప్రాంతం కొండకోనలే ఆవాసంగా అడవి తల్లి ఒడిలో తరతరాల సంస్కృతి సాంప్రదాయాలతో జీవిస్తున్న అడవి బిడ్డలే గిరిజనులు. నీతికి నిజాయితీకి నిలువుటద్దం గిరిజన ప్రజానీకం. గిరిజన సమగ్ర అభివృద్ధి ధ్యేయంగా నెలకొల్పబడిన భద్రాచలం సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ గిరిజన ప్రగతికి పెద్దపీట వేసిందని ఆయన పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన అనేక పథకాలు భద్రాచలం ఐటిడిఏ ద్వారా విజయవంతంగా అమలు చేయడం జరుగుతుంది. తత్ఫలితంగా గిరిజన వికాసం సాధ్యపడుతోంది. గిరిజనులకు విద్య, వైద్యం ,వ్యవసాయం, సాగునీరు, తాగునీరు, ఇంజనీరింగ్ మౌలిక వసతులు స్వయం ఉపాధి తదితర రంగాల్లో అనేక అవకాశాలు కల్పించి గిరిజన అభివృద్ధి ధ్యేయంగా చిత్తశుద్ధితో పనిచేస్తోంది. గిరిజన విద్యా సంక్షేమంపై భద్రాచలం ఐటీడీఏ పరిధి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 60 ఆశ్రమ పాఠశాలలు, 33 పోస్ట్మెట్రిక్ హాస్టల్స్, 22 ఫ్రీ మెట్రిక్ హాస్టల్స్, జిపిఎస్ పాఠశాలలు 233 మొత్తం 348 విద్యాసంస్థల్లో 30 వేల 854 మంది గిరి బిడ్డలు విద్యనభ్యసిస్తున్నారనితెలిపారు. గిరిజన ఆశ్రమ పాఠశాలల చదువుతున్న గిరి బిడ్డలు ఇంగ్లీషు భాష పై పట్టు సాధించి విద్యా ఉద్యోగ ఉపాధి రంగాల్లో పై చేయి సాధిస్తుండడం గమనార్హం, గిరిజన బాలబాలికలు ఎంసెట్ నీట్ జేఈఈ మొదలగు ప్రవేశ పరీక్షల్లో ప్రతిభ చాటి డాక్టర్స్ గా, ఇంజనీర్లుగా, గిరి బిడ్డలు స్థిరపడుతూ ఉండడం సంతోషం వేస్తోందన్నారు.రాష్ట్రస్థాయి గిరిజన క్రీడా పోటీలు 2024 -25 నందు ఐటిడిఏ భద్రాచలం జోన్ ఓవరాల్ ఛాంపియన్షిప్ సాధించడం జరిగిందని ఆయన తెలిపారు. గిరిజన విద్యా కళాశాల బీఈడీ ప్రత్యేక గిరిజన విద్యార్థుల కొరకు 1999-2000 సంవత్సరంలో గిరిజన బీఈడీ కళాశాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గిరిజన విద్యార్థిని విద్యార్థుల విద్యాభ్యాసం పునాది నుండే మెరుగుపరచడం కోసం 60 రోజుల ప్రణాళికతో కూడిన ఉద్దీపకం వర్క్ బుక్స్ ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ ప్రాథమికొన్నత పాఠశాల, జిపిఎస్ పాఠశాలలో విద్యార్థులకు బుక్స్ అందించడం జరిగిందన్నారు. ఐటీడీఏ పరిధిలో పదవ తరగతి విద్యార్థులు ఉన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని 55 ఆశ్రమం పాఠశాలలో ప్రతిరోజు స్లిప్ టెస్ట్ షెడ్యూల్ వారీగా నిర్వహించడం జరుగుతుందన్నారు. నాణ్యమైన విద్యను మెరుగుపరచడం పదవ తరగతి ఫలితాల కోసం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలలో నాణ్యమైన విద్యను మెరుగుపరచడం ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడానికి గత సంవత్సరం కంటే 40% మిస్ చార్జీలను పెంచడం జరిగిందని ఆయన తెలియజేశారు.ఆదివాసి గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు అంతరించిపోకుండా నేటి గిరిజన యువతి యువకులకు అవగాహన కల్పించుకునే గిరిజనుల సర్వతో అభివృద్ధిగా ఐటీడీఏ అహర్నిశలు కృషి చేస్తుందన్నారు.గిరిజన గ్రామాలలో అత్యుత్తమ సేవలు అందించిన ఐటీడీఏ అధికారులకు ఉపాధ్యాయులకు ఇతర సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ నేపథ్యంలో వివిధ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏపీ జనరల్ దేవిడ్ రాజ్ డిడి ట్రైబల్ అధికారిని మణెమ్మ, ఏవో సున్నం రాంబాబు, డిఎంజిసిసి సమ్మయ్య, ఎస్ ఎస్ భాస్కర్, ఎఫ్డిఓ ఉదయ్కుమార్, డిటిఆర్ఓ ఎఫ్ఆర్ లక్ష్మీనారాయణ, ఆర్సిఓ గురుకులం నాగార్జున రావు, ఏసీఎంవో రమణయ్య, ఏటిడిఓ అశోక్ కుమార్ , విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా పాలన ప్రభుత్వ ధ్యేయం

## ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

### ప్రజా పాలన పైలెట్ ప్రాజెక్టు కింద తుమ్మలచెరువు, లంక మల్లారం పంచాయతీలను ఎంపిక




**అశ్వాపురం, సూర్య మేజర్ న్యూస్)-** ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా పాలన ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.మండలపరిధిలోని తుమ్మల చెరువులో ప్రజా పాలన కార్యక్రమాన్ని ఎంపీడీవో వరప్రసాద్ అధ్యక్షతన ఆదివారం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు. ముందుగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ ప్రసంగించినటువంటి సందేశాన్ని లబ్ధిదారులకు ఎల్ఈడి స్క్రీన్ ద్వారా వినిపించారు. అశ్వాపురం మండలంలో 24 గ్రామపంచాయతీలలో ఏజెన్సీ గ్రామమైనటువంటి తుమ్మలచెరువును పైలెట్ ప్రాజెక్టుగా నాలుగు పథకాలలో నూటికి నూరు శాతం అందించే విధంగా ఎంపిక ఎంపికైన లబ్ధిదారులు రైతు భరోసా కింద, 930 రైతులకు ఎకరాకు రూ 12 వేలు చొప్పున రెండు దఫాలుగా ఖరీఫ్ రవి సీజన్లో అందిస్తారని, ఇందిరమ్మ భరోసా కింద వ్యవసాయం లేని నిరుపేద కుటుంబాలకు 34 మందిని, ఒక కుటుంబానికి రూ 12 వేలను ఉపాధి హామీ కూలీలకు, రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకున్న 101 కుటుంబాలకు గుర్తించారని, ఇందిరమ్మ ఇల్లు 368 మంది మంజూరు చేబితాలలో ఒక్కో ఇంటికి రూ 6 లక్షలను ఆయా పథకాల ద్వారా మంజూరు చేశారని తెలిపారు. ఇంటి నిర్మాణం మూడు దఫాలుగా బేస్ మట్టం, లెంటల్ , స్లాబ్ పూర్తి అయిన తర్వాత అధికారులు పర్యవేక్షణ చేస్తే అందిస్తారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అనంతరం ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలు రాష్ట్ర ముఖ్యమంత్రి ఒక్కొకటిగా అమలు చేస్తున్నారని అన్నారు. అట్టడుగు వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి సంక్షేమ పథకాలను అర్హులైన అట్టడుగు వర్గాల ప్రజలకు, ప్రతి ఒక్కరికి దశలవారీగా వారీగా అందుతాయని, ప్రజలు అధైర్య పడనవసరం లేదన్నారు, ఈ నియోజకవర్గంలో రాష్ట్ర పథకాల అమలులో ఎటువంటి అవకతవకలు జరిగిన నేరుగా తన దృష్టికి తీసుకురావాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను అందజేసేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి విద్యా చందన, భద్రాచలం ఆర్డీవో,ఎమ్మార్వో స్వర్ణ, ఏవో, సాయి సంతన్కుమార్, ఎంపీ ఓ, ముత్యాలరావు, సీఐ అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు ఏరియాలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-** ఇల్లందు ఏరియాలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏరియా లోని గనులు, విభాగాలలో జాతీయ జెండాను గనుల విభాగాల ఆధిపతులు ఆవిష్కరించారు. జియం కార్యాలయంలో జి.ఎం. విసం కృష్ణయ్య జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. 24 ఇంక్లైన్ ఏరియా లోని రన్స్, గోల్స్ స్టేడియం లో ఏర్పాటుచేసిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో జిఎం వీ. కృష్ణయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సెక్యురిటి విభాగం, భారత్ స్కౌట్ అండ్ గైడ్స్,ఎన్.సి.సి విద్యార్ధులు, ఇతర పాఠశాలల మరియు కళాశాల విద్యార్థుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు.ఈ సందర్భముగా జి.యం. మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన వార్షిక ఉత్పత్తిరవాణాలో ఏరియా ముందంజలో ఉన్నదని మిగిలిన లక్షాలను సాదించడంలో ప్రతిఒక్కరు భాగాసాములై కంపెని ఆర్థిక స్తితిని పెంపొందించాలని సూచించారు.ఈ సందర్భముగా ఏరియా లో ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన వారిని కుటుంబ సమేతంగా సన్మానించారు. తదుపరి వివిధ గనులు మరియు విభాగాలలో అత్యుత్తమ విధులు నిర్వహించిన ఉద్యోగులకు నగదు బహుమతి అందజేసి ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ హైస్కూల్ అధ్యాపకులు విద్యార్దులతో పాటు ఇల్లందు పట్టణం లోని అన్ని స్కూల్స్ అధ్యాపకులు విద్యార్దులు వారి వారి పాఠశాలల తరపున మార్చ్ ఫాస్ట్,పిరమిడ్స్,మరియు దేశభక్తి జానపద నృత్యాలు సాంస్కృతీక కార్యక్రమాలు మరియు దేశనాయకులస్వాతంత్ర సమరయోదుల వేషధారణలు,తెలంగాణా సంస్కృతీ ప్రతిబింబించే వేషధారణలు జనవాహినిని విశేషంగా ఆకట్టుకున్నాయి. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో యస్వోటు జియం బి.వెంకటేశ్వర్లు, సేవా అద్యక్షురాలు వి.రమ, ప్రాజెక్ట్ ఆఫీసర్స్ కృష్ణమోహన్ రావు, గోవింద రావు, డిజిఎం (పర్సనల్) జీవీ మోహన్ రావు, డిజిఎం (సివిల్) రవి కుమార్, అంజి రెడ్డి పర్సనల్ అధికారులు అజయ్, సాయి స్వరూప్ గుర్తింపు సంఘం గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ నజీర్ అహ్మద్, ప్రాతినిధ్య సంఘం ఉపాధ్యక్షుడు జె.వెంకటేశ్వర్లు,ఏరియా లోని గనులు మరియు అన్ని విభాగాల ఉన్నతాధికారులు కార్మికులు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

## ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేసిన అధికారులు



**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)-** మండలంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను మండల అధికారులు ఘనంగా నిర్వహించారు.మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ కరుణాకర్ రెడ్డి,తహశీల్దార్ కార్యాలయంలో స్వాతి బిందు,మండల వ్యవసాయం కార్యాలయంలో వ్యవసాయ అధికారి దీపక్ ఆనంద్, పోలీస్ స్టేషన్లో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి,ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ వెంకటేశ్వర్లు, విద్యుత్ కార్యాలయంలో ఏఈ సతీష్,ఫారెస్ట్ కార్యాలయంలో ఎఫ్ఆర్ఓ ప్రసాదరావు, సొసైటీ కార్యాలయంలో చైర్మన్ చీమలపాటి బిక్షం గణతంత్ర దినోత్సవ జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల ప్రజలకు 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# ఏరియా ఆసుపత్రిలో ఘనంగా గణతంత్ర్య దినోత్సవ వేడుకలు




**అశ్వారావుపేట సూర్య, మేజర్న్యూస్)-** మండల కేంద్రం అశ్వారావుపేట ఏరియా ఆసుపత్రి లో 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా మెడికల్ సూపరింట్డెంట్ రాధ రుక్మిణి అద్వర్యంలో జాతీయ జెండా ఎగరవేశారు.అనంతరం ఆమె మాట్లాడుతూ ఈరోజు ఎంతో మంది ప్రాణ త్యాగాల వల్ల మనం ఈ వేడుకలు జరుపుకుంటున్నామని అన్నారు. గణతంత్ర దినోత్సవం గురించి, దాని ప్రాముఖ్యత గురించి వివరం గా చెప్పారు. అనంతరం హాస్పిటల్ లోని రోగులకు పళ్ళు పంచిపెట్టారు. తరువాత హాస్పిటల్ సిబ్బంది అందరూ మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ నికేష్, ఫార్మసీస్ట్ సతీష్, నర్సింగ్ ఆఫీసర్ మంగ తాయారమ్మ, స్టాఫ్ నర్సులు, స్టూడెంట్స్, పేషేంట్ కేర్లు, ఎమ్ఎన్ఓలు, ఆరోగ్య శ్రీ సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com

సోమవారం 27, జనవరి 2025

# రెపరెపలాడిన మువ్వన్నెల జెండా







### పాల్గొన్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

**అశ్వారావుపేట, సూర్య (మేజర్‌న్యూస్)–** 76వ గణతంత్ర్య దినోత్సవ వేడుకల నేపధ్యంలో అశ్వారావుపేట మండల వ్యాప్తంగా జాతీయ జెండా రెపరెపలాడింది. ఆదివారం మండలంలోని పలు పంచాయతీ కార్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, వివిధ సంస్థల ఆధ్వర్యంలో జండా ఆవిష్కరణలు చేశారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, గాంధీబొమ్మ సెంటర్‌లోని మహాత్మగాంధీ విగ్రహం వద్ద, గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద, పోలీస్ స్టేషన్ వద్ద, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ రవీంద్ర, రెవెన్యూ కార్యాలయం వద్ద తహశీల్దార్ కృష్ణ ప్రసాద్, పోలీస్ స్టేషన్ వద్ద సిఐ కరుణాకర్, ప్రభుత్వ వైద్యశాలలో, ఐకెపి కార్యాలయం, పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద వాసవిక్లబ్, ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో, మండల విద్యా వనరుల కేంద్రంలో, తపాలా కార్యాలయం, ఇరిగేషన్, పంచాయతీ రాజ్, అటవీశాఖ, ఎక్సైజ్ కార్యాలయం వద, వ్యవసాయ కళాశాలలో జాతీయ జెండాలను ఎగురవేశారు. అనంతరం గణతంత్ర్య దినోత్సవం గురించి, జాతీయపతాక ఆవిష్యకత గురించి వక్తలు మాట్లాడారు. మహాత్మగాంధీతో పాటు పలువురు స్వాతంత్ర్యసమరయోధులకు పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. పాఠశాలల వద్ద గణతంత్ర్య వేడుకల నేపధ్యంలో నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. పలువురు చిన్నారులు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారనలో అలరించారు.

### ప్రెస్‌క్లబ్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో:

అశ్వారావుపేట ప్రెస్‌క్లబ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 76వ గణతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొనగా క్లబ్ అధ్యక్షులు సంకురాత్రి సతీష్ జెండా ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కృష్ణప్రసాద్, ఎస్ఐ యయాతి రాజు, టిడిపి నాయకులు కాట్రం స్వామిదొర, సిపిఐ నాయకులు సలీమ్, రామకృష్ణ, కాంగ్రెస్ మండల అధ్యక్షులు తుమ్మా రాంబాబు, సుంకవల్లి వీరభద్రం, కోఆప్షన్ సభ్యులు పాషాతో పాటు ప్రెస్‌క్లబ్ వెల్ఫేర్ అసోసియేషన్ పాత్రికేయులు పాల్గొన్నారు.

# పేదల ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం




### ఇచ్చిన హామీలను కచ్చితంగా నెరవేరుస్తాం

### పూబెల్లి గ్రామసభలో శాసనసభ్యులు కోరం కనకయ్య ఉద్ఘాటన

**ఇల్లందు టౌన్,సూర్య( మేజర్ న్యూస్)** గత 10 సంవత్సరాలలో టిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ప్రజలకు హామీలు ఇచ్చి నెరవేర్చలేదని పేదల అవసరాలను పట్టించుకోలేదని, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు. ఆదివారం ఇల్లందు మండలంలోని పుబెల్లి గ్రామంలో ప్రజా పాలన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల అర్హులైన నిరుపేదలకు శాసనసభ్యులు కోరం కనకయ్య చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు పథకాలలో ఇప్పటికే ఉచిత బస్సు, 500 రూపాయలకే గ్యాస్, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు, రైతు బంధు 10 లక్షల వరకు ఉచిత వైద్యం, పేద విద్యార్థులు విదేశాలలో చదివేందుకు ఆర్థిక సహాయం చేస్తుందని, నేడు ఏర్పాటు చేసిన గ్రామ సభలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు రాష్ట్ర మొత్తం మీద అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని ఆయన అన్నారు. ఇంతటితో ఈ కార్యక్రమం ముగిసిపోదని ఇంకా నాలుగు సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనలో అర్హులైన వారు నిరుపేదలు దరఖాస్తులు చేసుకోవచ్చని వాటిని పరిశీలించి లబ్ధిదారులకు న్యాయం చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల ప్రభుత్వమని బడుగు బలహీన వర్గాల ప్రభుత్వమని ఆయన అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలను పేదల ముంగిట్లో చేర్చాలని లక్ష్యంగా చేసుకున్నారని తెలిపారు. పేద మధ్యతరగతి వారు కాంగ్రెస్ ప్రభుత్వంలో సేద తీర్చేందుకు గరీబ్ హటావో అని చెప్పి ఆనాడు ఇందిరమ్మ పెద్ద నినాదాన్ని తీసుకున్నారని ఆ ప్రకారమే కాంగ్రెస్ ప్రభుత్వం లో పేదలకు నిరుపేదలకు భూమి ఇల్లు రేషన్ కార్డు పెన్షన్లు ఇచ్చి సంక్షేమ పథకాలు అందజేస్తుందన్నారు. తొలుత ఎమ్మెల్యే కోరం కనకన్నను డిజె సౌండ్ లో పూల వర్షం కురిపిస్తూ పూబెల్లి మహిళలు అపూర్వ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో కోట రవికుమార్, ఎంపీడీవో ధన్సింగ్,సీఐ బత్తుల సత్యనారాయణ, ఏడి అగ్రికల్చరల్ ఇల్లందు జి.లాల్చంద్, మండల ప్రజా పరిషత్ స్పెషల్ ఆఫీసర్ విజయ, డిప్యూటీ ఎమ్మార్వో డిటి కిషోర్, ఎం సి ఆర్‌డిఓ చిరంజీవి, పూబల్లి సెక్రటరీ బాలకృష్ణ, ఇల్లందు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పులి సైదులు మాజీ ఎంపీపీలు చీమల నాగరత్నమ్మ, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జాని,మోకాళ్ళ వెంకటమ్మ, సుదిమల్ల మాజీ సర్పంచ్ కల్తీ పద్మ, బాలాజీ నగర్ మాజీ సర్పంచ్ పాయం స్వాతి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు బానోత్ శారద, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎట్టి హరికృష్ణ, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ముక్తి కృష్ణ, న్యాయవాది సీనియర్ కాంగ్రెస్ నాయకులు సువర్ణపాక సత్యనారాయణ, ఏపీఎం దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

### పతాకావిష్కరణ జరిపిన కొత్వాల

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** 76 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ కార్యాలయం ఎదుట రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్, సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు పతాకావిష్కరణ జరిపారు.



ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ పాల్వంచ మండలంలోని రైతులకు సేవలందించడమే సొసైటీ పాలకవర్గం ధ్యేయం అని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, డైరెక్టర్లు బుడగం రామమోహనరావు, కనగాల నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంశాపత్రం అందుకున్న హెడ్‌కానిస్టేబుల్ వసంత లక్ష్మిపతి



**అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్) –** అశ్వారావుపేట పోలీస్ స్టేషన్‌లో పనిచేసే హెడ్‌కానిస్టేబుల్ వసంత లక్ష్మి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ చేతుల మీదుగా ఉత్తమ ప్రశంశాపత్రం అందుకున్నారు. గణతంత్ర్య వేడుకలను పురష్కరించుకొని ఆదివారం జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్‌గా లక్ష్మిపతి చేసిన సేవలకు గాను జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ఐపిఎస్ సమక్షంలో లక్ష్మిపతి ప్రశంశాపత్రం అందుకున్నారు.

## పిఓ రాహుల్ ఆధ్వర్యంలో ప్రశంసా పత్రం అందుకున్న హెచ్ఎం రవికుమార్...



**దమ్మపేట,సూర్య (మేజర్‌న్యూస్ ) –** 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా భద్రాచలం ప్రాజెక్టు అధికారి కార్యాలయంలో జరిగిన ఆదివారం జరిగిన గణతంత్ర వేడుకలలో మండల పరిధిలోని పార్కల గండి ప్రధాన ఉపాధ్యాయులుగా పని చేస్తున్న లావుడియా రవికుమార్‌కు భద్రాచలం ప్రాజెక్టు అధికారి రాహుల్ బెస్ట్ పీజీ హెచ్ఎం గా అభినందించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల చదువుల ఉత్తీర్ణ శాతాన్ని పెంచడం కోసం కృషి చేస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవికుమార్ ను ఘనంగా సన్మానించి అభినందించారు.

## గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ



**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్) –** మండల పరిధిలోని మొద్దులగూడెం గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహం సర్కిల్ లో ఆదివారం జరిగిన 76వ గణతంత్ర వేడుకలలో అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయుల స్వేచ్ఛ కోసం రాజ్యాంగాన్ని రచించిన రాజ్యాంగ రూపకర్త బి.ఆర్ అంబేద్కర్ భారతీయుల కోసం ఏర్పాటుచేసిన రాజ్యాంగాన్ని సొంతం చేసుకున్న దినాన్ని పురస్కరించుకొని రిపబ్లిక్ డే జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఈ క్రమంలోనే దేశం కోసం అసువులు బాసిన ఎందరో మహానుభావుల ప్రాణత్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకోవాలన్నారు. ఈ వేడుకలలో ఎమ్మెల్యే జారే తో పాటు పలువురు గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఏఐఎం లీడ్ స్కూల్ ఆధ్వర్యంలో 100 మీటర్ల జాతీయ పతాకంతో భారీ ర్యాలీ



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)–** 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా పాల్వంచ పట్టణంలో ఏఐఎం లీడ్ స్కూల్ ఆధ్వర్యంలో 100 మీటర్ల జాతీయ పతాకంతో పాఠశాల నుండి శాస్త్రి రోడ్ మార్కెట్ మీదుగా కిన్నెరసాని రోడ్డు నుండి అంబేద్కర్ సెంటర్ ఎమ్మార్వో ఆఫీస్ ప్రాంతాలలో ర్యాలీ నిర్వహించారు . ర్యాలీని పట్టణవాసులు అభినందించారు.ఈ సందర్భంగా పాల్వంచ పట్టణంలో గల అంబేద్కర్ విగ్రహంకు పాఠశాల ప్రిన్సిపల్ నాగభూషణం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు పట్టణంలో ర్యాలీ అనంతరం పాఠశాల ఆవరణలో జాతీయ పతాక ఆవిష్కరణ అనంతరం ప్రిన్సిపాల్ నాగభూషణం మాట్లాడారు. ఈ సందర్భంగా అంబేద్కర్ దేశ ప్రజలకు చేసిన సేవను రాజ్యాంగం ఔన్నత్యాన్ని వివరించారు. అనంతరం విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శనలు ప్రదర్శించారు. గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని రెండు రోజులపాటు నిర్వహించిన క్రీడల్లో విజేతలకు బహుమతులు అందించారు. విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణలో అలరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొని విజేతలను అభినందించి సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు.

# మధిర మున్సిపల్ పాలకవర్గ గడువు పూర్తి

- రెండేళ్ల పదవీకాలాన్ని మింగిన 'కరోనా...'
- నాలుగున్నరేళ్లు నిధుల కటకటే, - ప్రస్తుతం ఊపందుకున్న అభివృద్ధి పనులు...
-అపవాదులను మూటగట్టుకున్న మధిర మునిసిపాలిటీ పాలకవర్గం
- నేటి నుంచి ప్రత్యేక అధికారుల పాలన...

**మధిర, సూర్య మేజర్ న్యూస్:**

జిల్లాలోని మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్ పాలకవర్గాలకు ఈ నెల 26వ తేదీతో పదవీ కాలం పూర్తి అయ్యింది. జనవరి 27 నుంచి ప్రత్యేకాధికారుల పాలన రానున్నది. ఈ సారి పాలకవర్గాలకు పదవీ కాలంలో కరోనానే రెండేళ్ల కాలాన్ని మింగింది. అభివృద్ధి పనులు ముందుకు సాగలేదు. మున్సిపాలిటీ నిధుల కొరతను ఎదుర్కొన్నాది. ప్రభుత్వాల నుంచి ఆశించిన స్థాయిలో నిధులు రాకపోవడంతో అభివృద్ధిపై తీవ్ర ప్రభావం పడింది. కరోనా, నిధుల కొరత, ఎన్నికలు, పాలకవర్గాల పాలనపై ప్రభావం చూపింది.మధిర మునిసిపాలిటీ లో పాలకవర్గం 2020 జనవరి 27న కొలువు తీరింది. 2025 జనవరి 26 తో మధిర మున్సిపాలిటీ పాలకవర్గం గడవు ముగించడంతో మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత ఆధ్వర్యంలో 22 వార్డుల కౌన్సిలర్లు వీడ్కోల సమావేశాన్ని శనివారం సాయంత్రం ఏర్పాటు చేశారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బి ఆర్ఎస్ మాజీ ఎంపీ నామా నాగేశ్వరావు బి ఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాత మధు హాజరయ్యారు. ఈ సమావేశంలో స్థానిక





తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథ కాంగ్రెస్ పార్టీ నాయకులు సురంశెట్టి కిషోర్, మల్లాది వాసు సిపిఎం నాయకులు కట్ట గాంధీ తిరువూరు మాజీ ఎమ్మెల్యే స్వామి దాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గడిచిన ఐదు సంవత్సరాలలో మున్సిపాలిటీ అభివృద్ధి నిధుల కొరత వల్ల అభివృద్ధి ఒడిదుడుకుల మధ్య సాగింది అని అన్నారు. మున్సిపాలిటీ పాలకవర్గం ఐదు సంవత్సరాలను దిగ్విజయంగా ముగించుకున్నందుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వీడ్కోల సమావేశానికి పుర ప్రముఖులు మేధావులు, పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వైరాలో ఘనంగా76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**వైరాసూర్యమేజర్ న్యూస్ః-**





వైరా మండల కేంద్రంలో 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలన ఘనంగా నిర్వహించారు వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బ్రాహ్మణపల్లి శాసనసభ్యులు శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించారు ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ ప్రజలకు ప్రాథమిక హక్కులు కల్పిస్తూ భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 76 సంవత్సరాలు పూర్తయిందని మన దేశం ప్రజాస్వామ్యం సమానత్వం సౌభ్రతత్వం వంటి విలువలకు నిలయమని ఈ విలువలను కాపాడుకుందాం అని భారత రాజ్యాంగం మనకు అందించిన హక్కులను గౌరవిస్తూ మన దేశాన్ని అభివృద్ధి చేద్దామని అన్నారు వైరా మున్సిపల్ కార్యాలయంలో వైరా మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో తహసిల్దార్ కార్యాలయంలో ఆర్యవైశ్య వాసవి కళ్యాణ మండపంలో వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైరా గాంధీ చౌక్ లో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారావలు కౌన్సిలర్లు మాదినేని సునీత ఎదునూరి పద్మజ దారెల్లికోటయ్య దారెల్లి పవిత్ర కుమారి బానోతు లక్ష్మీబాయి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి మున్సిపల్ కమిషనర్ వేణు వాసవి కళ్యాణమండపం అధ్యక్షులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు ఎలక్ట్రానిక్ అండ్ ప్రింట్ మీడియా పత్రిక విలేకరులు గణతంత్ర వేడుకల్లో పాల్గొన్నారు ప్రజలందరికీ 76వ గణతంత్ర వేడుకలు శుభాకాంక్షలు తెలియజేశారు.

## భగవాన్ సత్యసాయి బాబా శతజయంతి వేడుకల్లో: ఎమ్మెల్యే రాందాస్ నాయక్

**వైరాసూర్యమేజర్ న్యూస్ః-**



వైరా శాస్త్రి నగర్ లోని శ్రీ సత్య సాయి వేద పాఠశాల ఆవరణలో సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో భగవాన్ సత్యసాయిబాబా వారి శత జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు . మూడవ రోజు శతజయంతి ఉత్సవాల సందర్భంగా దేవత మూర్తుల కళ్యాణ మహోత్సవాలు శివపార్వతుల కళ్యాణం మహోత్సవ కార్యక్రమాన్ని వేద పండితులు సత్యసాయి సేవా భక్తులు ఘనంగా జరిపించారు శివపార్వతుల కళ్యాణ మహోత్సవానికి ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ హాజరై పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలోతు రామ్ దాస్ నాయక్ మాట్లాడుతూ సత్యసాయి శతదేయంతి ఉత్సవాల సందర్భంగా దేవత మూర్తులకు కళ్యాణాలు జరిపించడం మంచి శుభప్రదమని దీని ఫలితంగా భక్తులకు మంచి శుభ ఫలితాలు అందుతాయని అన్నారు సత్యసాయి సేవకులు సేవా దృక్పథాన్ని అలవర్చుకొని పేదవారికి ఆర్థిక చేయూతనందించాలని కోరారు అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్యసాయి సేవాసమితి సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## కేజి.సిరిపురం,పాఠశాల విద్యార్థులకు బహుమతులు వితరణ

**వైరాసూర్యమేజర్ న్యూస్ః-**



వైరా మండలంలోని కేజీ సిరిపురం ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు ఇంటూరి సూర్య కుమారి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా సిరిపురం గ్రామస్తులు వాసిరెడ్డి కోటేశ్వరరావు, కుమారుడు వాసిరెడ్డి సురేంద్ర తమ కూతురు మనస్విని జ్ఞాపకార్థం పాఠశాల విద్యార్థులందరికీ స్టీల్ వాటర్ బాటిల్స్ అందించారు.అంతేకాక జనవరి 26 సందర్భంగా నిర్వహించబడిన ఆటల పోటీల విజేతలకు 15వేల రూపాయల విలువగల బహుమతులను అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇంటూరి సూర్యకుమారి దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఏ ఏ పి సి చైర్మన్ కృష్ణమ్మ, గ్రామ పెద్దలు మచ్చ నరసింహారావు, శెట్టిపల్లి శ్రీనివాసరావు, మ ట్టూరి కోటేశ్వరరావు ,వాసిరెడ్డి కోటేశ్వరరావు ,వారి కుటుంబ సభ్యులు పాఠశాల సిబ్బంది తదితర గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఘనంగా 50 డివిజన్లో గణతంత్ర వేడుకలు

**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**



ఖమ్మం నగరంలోని 50 వ డివిజన్లో ఘనంగా గణతంత్ర దినోత్సవం నిర్వహించడం జరిగింది. డివిజన్ కార్పొరేటర్ రాపర్తి శరత్ ఈ సందర్భంగా పలు ప్రాంతాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. వివిధ సామాజిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 50వ డివిజన్లోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దర్గా ఉరుసు ఉత్సవాల్లో కాంగ్రెస్ నేతలు

**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**



ఖమ్మం నగరంలోని 21 డివిజన్లోని అబ్దుల్ కలాం నగర్ రోడ్ నెంబర్ 1 లోగల హజరత్ జాన్ పహాడ్ షహీద్ దర్గా ఉర్స్ మహోత్సవం జరిగింది. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్,జిల్లా మహిళా అధ్యక్షురాలు సౌజన్య ,జిల్లా కాంగ్రెస్ నాయకులు మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు , ఓ బి సీ నేత పుచ్చకాయల వీరబద్రం తదితరులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉద్యోగి అవార్డు

### -అందుకున్న ప్రిన్సిపాల్ కె.వెంకటరామయ్య

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



గణతంత్ర దినోత్సవ వేడుకలో భాగంగా ఖమ్మం జిల్లా మైనారిటీ గురుకులాల రీజినల్ ఆఫీసర్, సత్తుపల్లి మైనారిటీ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ గా తానా విధులో ఉత్తమ సేవలు అందిస్తు నందుకు గాను కె.వెంకటరామయ్యకి ఉత్తమ ఉద్యోగి అవార్డు దక్కింది. ఆదివారం నాడు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ చేతుల మీదుగా ఈ అవార్డు ,ప్రశంసాపత్రం బహూకరించారు. ఈ సందర్భంగా సత్తుపల్లి మైనార్టీ గురుకుల కళాశాల టీచింగ్ స్టాఫ్, నాన్ టీచింగ్ స్టాఫ్ ప్రిన్సిపాల్ ను అభినందించారు.

## విశ్వశాంతిలో ఘనంగా గణతంత్ర వేడుకలు

### -అలరించిన శాస్త్రీయ నృత్య వేడుకలు

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**





76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం విశ్వశాంతి విద్యాలయంలో ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగంపట్ల విద్యార్థులకు అవగాహన కల్పి కల్పించారు. భారత స్వాతంత్రం కొరకు తమ ధన,మాన, ప్రాణాలను అర్పించిన సమరయోధులకు పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. వారి సేవలను గుర్తు చేసుకున్నారు. భారత రాజ్యాంగం యొక్క గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. గాంధీ, నెహ్రూ, అంబేద్కర్, సుభాష్ చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు , భగత్ సింగ్ , రాణి రుద్రమదేవి, ఝాన్సీ లక్ష్మీబాయి తదితర జాతీయ నాయకుల వేషధారణలు, సాంస్కృతిక నృత్యాలు అలరించాయి. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆదర్శ మండలంగా రఘునాథపాలెంను తీర్చిదిద్దుతాం.....

**-రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ ల మాత్యులు తుమ్మల నాగేశ్వర రావు**

**-పేదలకు త్వరలో రేషన్ క్రింద ఉచితంగా సన్న బియ్యం సరఫరా**

**రైతు సంక్షేమానికి 40 వేల కోట్లకు పైగా ఖర్చు, -ఉగాది నాటికి మంచుకొండ ఎత్తిపోతల పథకం అందుబాటులోకి**

**-రఘునాథపాలెం మండలం మల్లెపల్లి ప్రజాపాలనలో నాలుగు పథకాల -ప్రారంభోత్సవ గ్రామసభలో పాల్గొన్న మంత్రి తుమ్మల**









**ఖమ్మం (సూర్య బ్యూరో):** రఘునాథపాలెం మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. ఆదివారం రఘునాథపాలెం మండలం మల్లెపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన నాలుగు పథకాల ప్రారంభోత్సవ గ్రామ సభలో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ఆర్థికంగా బలంగా ఉన్న వారికి కాకుండా పేద ప్రజలకు చేరాలనేది ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అర్హత కలిగిన ఏ ఒక్క వ్యక్తికి పథకం రాకుండా ఉండవద్దని, అదే సమయంలో అనర్హులకు చేరవద్దని, గ్రామ సభల ద్వారా పారదర్శకంగా అర్హుల ఎంపిక జరగాలని అన్నారు. మన జిల్లాలో కష్టపడి పని చేసే అధికారులు ఉన్నారని, ప్రభుత్వ ఆదేశాలను అమలు చేసేందుకు అర్ధరాత్రి వరకు కలెక్టర్, పోలీస్ కమీషనర్ ఆధ్వర్యంలో అధికారులు ప్రభుత్వ సిబ్బంది, పోలీసులు చిత్త శుద్ధితో పనిచేస్తున్నారని అన్నారు. పంచాయతీ కార్యదర్శి నుంచి కలెక్టర్ వరకు సక్రమంగా పని చేస్తున్నారని ఖమ్మం జిల్లాకు మంచి పేరు ఉందని, ఆ పేరు నిలబెట్టుకోవాలని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడే నాటికి రాష్ట్రఖజానాలో నిధులు లేవని, ప్రభుత్వం అందించే నిధులను జాగ్రత్తగా వినియోగిస్తూ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. నెలకు 350 కోట్లు ఖర్చు చేస్తూ మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం కల్పించామని అన్నారు. గ్యాస్ సిలిండర్ ను 500 రూపాయల సరఫరా చేస్తున్నామని, పేదల గృహాలకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా జరుగుతుందని , పేదలకు అనారోగ్య సమస్య వస్తే ఆరోగ్యశ్రీ క్రింద 10 లక్షల వరకు కార్పొరేట్ సాయి వైద్యం అందుతుందని అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా పవిత్రమైన రోజు 4 పథకాలను ప్రారంభిస్తున్నామని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి మండలంలో ఒక గ్రామంలో ముందస్తుగా పథకాలు అమలు అవుతున్నాయని అన్నారు. ప్రజాప్రభుత్వం వచ్చిన తర్వాత పెండింగ్ లో ఉన్న రైతు భరోసా నిధులు 7600 కోట్లు విడుదల చేశామని మంత్రి తెలిపారు. రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ కింద ప్రభుత్వం 21 వేల కోట్లు చెల్లించిందని అన్నారు. రైతు భరోసా పథకం క్రింద ఎకరానికి 12 వేల చొప్పున వ్యవసాయ యోగ్యమైన ప్రతి భూమికి ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు. ఈ గ్రామంలో 193 మంది రైతులకు ఎకరానికి 6 వేల రూపాయలు బ్యాంకు ఖాతాలో జమ అవుతాయని అన్నారు. గ్రామ సభలలో వచ్చిన దరఖాస్తులను 4 రోజులలో స్క్రూటినీ చేసి అర్హులకు లబ్ది చేకూరేలా చర్యలు చేపడతామని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవ ర్గానికి 3 వేల 500 ఇండ్లు అందిస్తున్నామని, మొదటి దశలో గుడిసెలో ఉండే పేదలకు ఇస్తామని, ఇంటి నిర్మాణం కోసం 5 లక్షల అందిస్తున్నామని అన్నారు. భూమి లేని ఉపాధి హామీ కూలీలు 20 రోజులు పని చేస్తే సంవత్సరానికి 12 వేల ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు. రేషన్ కార్డులకు సన్న రకం బియ్యం సరఫరా చేస్తామని అన్నారు. సన్న రకం ధాన్యం పండించిన రైతులకు క్వింటాలుకు 500 బోనస్ ఇచ్చామని, మన జిల్లాలో 150 కోట్లు బోనస్ ఇచ్చామని అన్నారు. కలెక్టర్ ఏం తింటున్నారో పేదలు అదే బియ్యం తినాలని పేదలకు ప్రతి ఒక్కరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం అందిస్తామని అన్నారు. సంక్షేమ పథకాల కోసం ఎన్ని వేల కోట్ల ఖర్చు జరిగినా సీఎం రేవంత్ నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం భరిస్తుందని, మొదటి సంవత్సరంలో రైతుల సంక్షేమ నానికి 40 వేల కోట్ల పైగా ఖర్చు చేశామని అన్నారు. త్వరలో రైతుల పొలాలకు ప్రభుత్వం ప్రీమియం చెల్లించి పంట బీమా పథకం అమలు చేస్తామని అన్నారు. కొణిజెర్ల లో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ చివరి దశకు చేరుకుంటుందని, ఉగాది నాటికి పూర్తి చేసుకుంటే రైతులకు ఉపయో గపడు తుందని అన్నారు. ఆయిల్ పామ్ పంట టన్నుకు 20 వేల 500 ధర ఉందని, సంవత్సరానికి మనకు లక్షన్నర నుంచి 2 లక్షల ఆదాయం వస్తుందని అన్నారు. రైతుల ఆయిల్ పామ్ పంట సాగు చేయాలని అన్నారు. రఘునాథపాలెం మండలంలో మంచుకొండ ఎత్తిపోతల పథకం ఉగాది నాటికి పూర్తి చేయాలని, మండల రైతాంగం పైప్ లైన్ పనులకు ఎక్కడ ఆటంకం కల్గించవద్దని అన్నారు. గోదావరి జలాలు ఖమ్మం జిల్లాకు తీసుకుని వస్తామని అన్నారు. ఈ మండలం లో విద్యకు సంబంధించి మంచి విద్యా సంస్థలు ఏర్పాటు చేశామని, పిల్లలను బాగా చదివించుకోవాలని , ఆదర్శ మండలంగా రఘునాథపాలెంను తీర్చిదిద్దాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, మహిళా సంఘాల ద్వారా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు ఏర్పాటు చేసి ప్రభుత్వ పాఠశాలల్లో 38 కోట్లతో మౌళిక సదుపాయాల కల్పన పనులు చేపట్టామని అన్నారు. 34 ప్రభుత్వ పాఠశాలల్లో వుయ్ కెన్ లర్న్ ప్రోగ్రాం క్రింద స్పోకెన్ ఇంగ్లీష్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. జూన్ లోపు నూతన వైద్య కళాశాల పూర్తి చేసుకొని కొత్త బ్యాచ్ ప్రారంభిస్తామని అన్నారు. అభయ హస్తం గ్యారెంటీ పథకాలు ఉచిత విద్యుత్, బస్సు ప్రయాణం మన జిల్లాలో విజయవంతంగా అమలు చేశామని అన్నారు. నూతనంగా నాల ుగు పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. గ్రామ సభలలో చర్చించి పారదర్శకంగా పథకాలు అమలు అవుతున్నాయని అన్నారు. ప్రతి పథకం చివరి లబ్ధిదారుడి వరకు పథకాలు చేరే వరకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, జెడ్పి సిఇఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, డిసిఎస్ఓ చందన్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, అదనపు డిసిపి ప్రసాద రావు, డిప్యూటీ సిఇఓ నాగపద్మజ, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## టీయూడబ్ల్యూజే ఐజేయు ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర వేడుకలు

**- ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామ్ నారాయణ**






**ఖమ్మం (సూర్య బ్యూరో):** టి యు డబ్ల్యు జే (ఐజేయు) జర్నలిస్టు యూనియన్ ఖమ్మం ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఖమ్మం ప్రెస్ క్లబ్ వద్ద ఘనంగా గణతంత్ర వేడుకలు నిర్వహించారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు, యూనియన్ నగర కమిటీ అధ్యక్షుడు మైస పాపారావు కొబ్బరికాయలు కొట్టి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ వేడుకలలో ముఖ్యఅతిథిగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. రామ్ నారాయణ పాల్గొని జాతిపిత మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రామ్ నారాయణ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ప్రజా సమస్యలు పరిష్కారం కాకపోవడం విచారకరం అన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. ఖమ్మంలో రెండు దశాబ్దాలుగా నిరీక్షిస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల సమస్య పరిష్కరించాలని కోరారు. ఈ వేడుకలలో యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు మాటేటి వేణుగోపాల్, రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావు, సామినేని మురారి, యూనియన్ జిల్లా అధ్యక్షుడు వనం వెంకటేశ్వర్లు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి కనకం సైదులు, ఖమ్మం నగర కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస్, జిల్లా కోశాధికారి నాగండ్ల శివ, మహేందర్, భూపాల్ గౌరవ అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ప్రెస్ క్లబ్ కోశాధికారి నామ పురుషోత్తం, జిల్లా నాయకులు తాళ్లూరి మురళీకృష్ణ, మొయినుద్దీన్, జనార్ధన చారి, ఏలూరు వేణుగోపాల్ రావు, పసుపులేటి సత్యనారాయణ, మేడి రమేష్, కళ్యాణ్, సబ్ ఎడిటర్ కొమ్మినేని ప్రసాదరావు, అప్పారావు, సురేష్, నాగేశ్వరరావు, మధులత తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాల నందు మామిల్లగూడెంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు




**ఖమ్మం (సూర్య బ్యూరో):** ఖమ్మం శ్రీ చైతన్య పాఠశాల నందు మామిల్ల గూడెంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి ఆ వేడుకలలో పిల్లలు చక్కగా వివిధ రకాల స్కిట్లు, నృత్య ప్రదర్శ నలు, చక్కని పాటలతో మరియు సందేశా లను విద్యార్థులు ప్రదర్శించారు. కార్యక్రమంలో భాగంగా ప్రధానోపాధ్యాయు రాలు గణతంత్ర దినోత్సవం గురించి చక్కగా వివరించారు. చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ ,డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం చేతన్ అమూల్య మైన సందేశాలను విద్యార్థులకు అందిం చారు. డీన్ సైదంబాబు, ఇన్చార్జి రేణుక , పిపిటి ఇంచార్జి గీత ,ఉపాధ్యాయ బృందం గణతంత్ర దినోత్సవం గురించి అ మూల్యమైన మాటలు చెప్పారు. కార్యక్రమం అనంతరం పిల్లలకు సీట్లు ఇచ్చారు.




## రాజ్యాంగ పరిరక్షణ మనందరి భాధ్యత గుండాల కృష్ణ

**- యస్.బి.ఐ.టి.లో ఘనంగా 76 వ గణతంత్ర వేడుకలు**







**ఖమ్మం (సూర్య బ్యూరో):** పోరాడి స్వాతంత్ర్యాన్ని సాధించినప్పటికీ మనకంటూ ఒక రాజ్యాంగాన్ని నిర్మించుకొని అమలు పరుచుకోవడానికి కొంత సమయాన్ని తీసుకొని ప్రపంచం గర్వించదగ్గ రాజ్యాంగాన్ని రచించగలిగామని యస్.బి.ఐ. టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. రాజ్యాంగం మనకు హక్కులతో పాటు భాధ్యతలను గుర్తుచేస్తుందని తదనుగుణంగా ప్రతి పౌరుడు స్వాతంత్ర్యాన్ని అనుభవిస్తూ తన భాధ్యతను గుర్తెరగాలని వారు సూచించారు. ఆదివారం స్థానిక కళాశాల ఆవరణలో 76వ గణతంత్ర వేడుకలను విద్యార్థులు, అధ్యాపకుల మధ్య ఘనంగా నిర్వహించారు .తెలంగాణా రాష్ట్ర సాధనలో ప్రజలు పోరాటంతో పాటు రాజ్యాంగం కల్పించిన హక్కులలో భాగంగానే ఏర్పడిందని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. జి. ధాత్రి తెలిపారు. సాధించిన రాజ్యాంగాన్ని అమలు పరచడంలో ప్రతి పౌరుడు భాగస్వామ్యం కావాలని ఈ సందర్భంగా వారు తెలిపారు. భవిష్యత్తు తరాలు చదువులతో పాటు రాజ్యాంగం పై అవగాహన కలిగిఉండాలని కళాశాల ప్రిన్సిపల్ డా. జి. రాజ్ కుమార్ తెలిపారు. 140 కోట్ల జనాభా ఉన్నప్పటికి భారతదేశం ప్రపంచ దేశాలతో పోటీ పడటానికి రాజ్యాంగమే కీలకమని. ప్రతి పథకం గ్రామ స్థాయి వరకు అమలు పరచటానికి నిర్దిష్ట వ్యవస్తను రాజ్యాంగం కల్పించిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా. ఎ.వి.వి. శివ ప్రసాద్, డా. జె. రవీంద్రబాబు, డా. యన్. శ్రీనివాసరావు, హెచ్.ఒ.డిలు, అధ్యాపకులు తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
సోమవారం 27 జనవరి 2025

# ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా సేవలు....







**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-ప్రతి రోజూ సుమారు 69 వేల మహిళలకు అందుతున్న ఉచిత బస్సు ప్రయాణం,-21 కోట్ల 31 లక్షల సబ్సిడితో 7 లక్షల 53 వేల గ్యాస్ సిలిండర్ లు సరఫరా**
**-ప్రతి నెలా 10 కోట్ల ఖర్చుతో 2 లక్షల 57 వేల గృహాలకు ఉచిత విద్యుత్ సరఫరా,-ఉగాది నాటికి మంచుకొండ ఎత్తిపోతల పథకం పనులు పూర్తికి చర్యలు,-690 కోట్లతో మున్నేరు నదికి ఇరువైపులా రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు**
**-మహిళల ఆర్థిక ఎదుగుదలకు ప్రత్యేక చర్యలు**
**-గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించి సందేశాన్నిచ్చిన జిల్లా కలెక్టర్**











**ఖమ్మం (సూర్య బ్యూరో):**
జిల్లా ప్రజల సంక్షేమం, అన్ని రంగాల్లో అభివృద్ధి లక్ష్యంగా సేవలు అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఖమ్మం జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన వేడుకలలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ముఖ్య అతిథిగా పాల్గొని పోలీసు గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ తన సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా నూతన రేషన్ కార్డుల జారీ వంటి నాలుగు ప్రజా ఉపయోగకరమైన కార్యక్రమాలను గణతంత్ర దినోత్సవం సందర్భంగా నేడు ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని, అర్హులైన చివరి లబ్ధిదారుడి వరకు ప్రతి సంక్షేమ పథకం అమలవుతుందని, ఎవరూ ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని అన్నారు. గత సెప్టెంబర్ నెల మొదటి వారంలో చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అత్యంత భారీ వరదలు వచ్చాయని, ఆ క్లిష్టమైన పరిస్థితులలో వరద సహాయక చర్యలను సమర్ధవంతంగా, చిత్తశుద్ధితో నిర్వహించి, ఖమ్మం పట్టణాన్ని యధావిధిగా పున:రుద్ధరించడంలో కృషి చేసిన జిల్లా యంత్రాంగానికి, అధికారులకు, సిబ్బందికి, స్వచ్ఛంద సంస్థలకు, సహకరించిన జిల్లా ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఖమ్మంలాంటి మంచి జిల్లాలో కలెక్టర్ గా పని చేయడానికి అవకాశం లభించడం నా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. గత సంవత్సరం వచ్చిన భారీ వరదల వల్ల జరిగిన నష్టం పునరావృతం కాకుండా మున్నేరు నదికి ఇరువైపులా 8.5 కిలో మీటర్ల చొప్పున మొత్తం 17 కిలోమీటర్ల మేర రిటైనింగ్ వాల్ ను దాదాపు 690 కోట్లు ఖర్చు చేసి నిర్మించడం జరుగుతున్నదని, పనులు పురోగతిలో ఉన్నాయని అన్నారు.ఖమ్మం జిల్లాలో ఒక లక్షా 31 వేల 723 మంది రైతులకు 908 కోట్ల 76 లక్షల రూపాయల మేర 2 లక్షల రుణ మాఫీ చేసినట్లు, 42 వేల 461 మంది రైతుల నుంచి 24 లక్షల 41 వేల క్వింటాళ్లకు పైగా సన్న రకం ధాన్యం కొనుగోలు చేసి 122 కోట్ల 5 లక్షల రూపాయలు బోనస్ అందించడం జరిగిందని అన్నారు. మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం పథకం క్రింద జిల్లాలో ప్రతి రోజు సుమారు 69 వేలకు పైగా మహిళలు బస్సులలో ఉచితంగా ప్రయాణిస్తున్నారని తెలిపారు. 21 కోట్ల 31 లక్షల రూపాయల సబ్సిడీని ప్రభుత్వం భరించి లబ్ధిదారులకు 7 లక్షల 53 వేల 723 సిలిండర్లను 500 రూపాయ లకే సరఫరా చేసినట్లు తెలిపారు. గృహా జ్యోతి పథకం క్రింద ఖమ్మం జిల్లాలో ప్రతి నెలా దాదాపు 10 కోట్ల సబ్సిడినీ ప్రభుత్వం భరించి 2 లక్షల 57 వేల 995 గృహాలకు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తున్నామని, ఆరోగ్యశ్రీ క్రింద 22 వేల 856 మందికి 51 కోట్ల 25 లక్షల 24 వేల 645 రూపాయల మేరకు వైద్య సేవలు అందించామని అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకంలో భాగంగా పాలేరు లింక్ కాలువ ద్వారా పాలేరు రిజర్వాయర్ దిగువన ఉన్న నాగార్జున సాగర్ ఎడమ కాలువ, వైరా ప్రాజెక్టు, లంకాసాగర్ ప్రాజెక్ట్, చిన్న నీటి వనరులలో సాగునీరు అందించే ప్యాకేజీ 15 పనులు పూర్తి కాగా ప్యాకేజీ 14, 16 పనులు పురోగతిలో ఉన్నాయని , సత్తుపల్లికి సాగునీరు అందించే సత్తుపల్లి ట్రంక్ పనులు ( ప్యాకేజీ 9 %ం% 10) వేగంగా జరుగుతున్నా యని అన్నారు. రఘునాథపాలెం మండలంలో 66 కోట్లతో చేపట్టిన మంచు కొండ ఎత్తిపోతల పథకానికి సంబంధించిన పనులు ఉగాది నాటికి పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని అన్నారు.మహిళలు ఆర్థికంగా బలపడాలనే సంకల్పంతో ఇందిరా మహిళా శక్తిలో భాగంగా 20 స్త్రీ టీ స్టాల్స్, 4 మిల్క్ పార్లర్, 56 పాడి పశువుల యూనిట్ లు, 1260 బ్యాక్ యార్డ్ పౌల్ట్రీ, 9177 మైక్రో ఎంటర్ ప్రైజెస్, ఒక అమ్మ క్యాంటీన్ ఏర్పాటు చేశామని, మధిర లో ప్రత్యేకంగా ఇందిరా మహిళా డెయిరీ ప్రారంభించడం జరిగిందని అన్నారు. జిల్లాలోని 592 పాఠశాలల్లో అభివృద్ధి పనులు చేశామని, యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం ప్రారంభించామని, జిల్లాలోని 34 పాఠశాలల్లో వుయి కెన్ లెర్న్ అనే ప్రత్యేక కార్యక్రమం చేపట్టి పిల్లలకు స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ అందిస్తున్నామని, 51 పాఠశాలల్లో న్యూట్రీ గార్డెన్స్ ఏర్పాటు చేసామని, మరో 50 పాఠశాలల్లో ఏర్పాటుకు ప్రణాళికలు తయారు చేశామని, డీఎస్సీ విజయ వంతంగా నిర్వహించి జిల్లాలో 520 టీచర్లను నూతనంగా నియమించడం జరిగిందని, సిరిపురం గ్రామంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణానికి 5 కోట్లు మంజూరు కావడం జరిగిందని అన్నారు.ప్రభుత్వ వసతి గృహాల విద్యార్థులకు గతంలో ఎన్నడూ లేని విధంగా గణనీ యంగా 40 శాతం డైట్, 200 శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచడంతో పాటు కామన్ డైట్ మెనూ ప్రారంభించామని అన్నారు.ధరణి పోర్టల్ లో అన్ని మాడ్యుల్స్ లలో పెండింగ్ ఉన్న 70 వేల 60 దరఖాస్తులను పరిష్కరించామని అన్నారు. సహజ సిద్ద అందాలతో ఉన్న ఖమ్మం జిల్లా పర్యాటకంగా అభివృద్ధి చెందితే టూరిస్టులను ఆకర్షించడంతో పాటు స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయనే లక్ష్యంతో ఖమ్మం ఖిల్లాకు 29 కోట్లతో రోప్ వే, 16 కోట్ల 75 లక్షలతో పాలేరు లేక్ పార్క్ వద్ద సుందరీకరణ, 2 స్పీడ్ బోటింగ్, ఎకో రీసార్ట్ కాటేజీలు, రెస్టారెంట్, తదితర అభివృద్ధి పనులను, 5 కోట్ల 82 లక్షలతో నేలకొండపల్లి బౌద్ధ స్తూపం అభివృద్ధి, 10 కోట్లతో మధిర పెద్ద చెరువు, 10 కోట్లతో జమలాపురం ట్యాంక్, 9 కోట్ల రూపాయలతో మామునూరు పేట చెరువును మినీ ట్యాంక్ బండ్ గా అభివృద్ధి చేస్తూ లైటింగ్, బోటింగ్, పిల్లల ప్లే ఏరియా వంటి వసతులు కల్పిస్తూ పర్యాటక అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేశామని అన్నారు. యువత పరిశ్రమలు పెట్టేందుకు అన్ని విధాల సహకరిస్తూ, అభివృద్ధికి తోడ్పాటు అందించి, పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి రుణాలు, వసతులు కల్పిస్తున్నామన్నారు.గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లాలో అన్ని రంగాల్లో అభివృద్ధికి నిర్మాణాత్మకమైన రీతిలో సహకారాలు అందిస్తున్న ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు:**

గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను అలరించాయి. రైతు, డాక్టర్, పోలీసు, సైనిక సేవలను చక్కగా ఆవిష్కరిస్తూ కృష్ణప్రసాద్ మెమోరియల్ స్కూల్ బాల, బాలికలు చేసిన సాంస్కృతిక ప్రదర్శన విశిష్టంగా ఆకట్టుకున్నది. స్వాతంత్ర్య సమరయోధులను గణతంత్ర దినోత్సవ వేడుక సందర్భంగా జిల్లా కలెక్టర్, సీపీతో కలిసి ఘనంగా సన్మానించారు.

అనంతరం జిల్లా కలెక్టర్ ప్రభుత్వ శాఖల్లో విశిష్ట సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు, ఫారెస్ట్ బీట్ అధికారులకు ప్రశంసా పత్రాలు, క్యాష్ అవార్డులను అందజేశారు. అనంతరం జిల్లా పౌర సరఫరాలు, జిల్లా గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు, దివ్యాంగుల, వయోజనుల సంక్షేమం, విద్య, గృహ నిర్మాణం, వైద్య ఆరోగ్య, వ్యవసాయ, టి.జి. ఎన్.పి.డి.సి.ఎల్., అటవీ శాఖ, నగరపాలక సంస్థ- మెప్మా, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థల స్టాల్ లను సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీపీ సునీల్ దత్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, డి.ఎఫ్.ఓ. సిద్దార్థ విక్రమ్ సింగ్, అదనపు డిసిపిపు నరేష్ కుమార్, ప్రసాద్ రావు, ట్రైనీ ఎస్పీ , డి.ఆర్.ఓ. ఎం. రాజేశ్వరి, ఏసిపిలు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పోలీస్, వివిధ శాఖల సిబ్బంది, పాల్గొన్నారు.

























# సంపదను సృష్టించి ప్రతి పైసా పేదలకు పంచుతాం....

**-రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు**

**-4 పథకాల ద్వారా ప్రజల సంక్షేమానికి 45 వేల కోట్లు ఖర్చు**

**-ఇండ్ల లేని చివరి పేద కుటుంబానికి ఇండ్లు ఇచ్చేవరకు ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం కొనసాగుతుంది**

**-కొణిజర్ల మండలం చిన్న గోపతి గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన నాలుగు పథకాల ప్రారంభోత్సవ గ్రామసభలో పాల్గొన్న డిప్యూటీ సి.ఎం**









**ఖమ్మం (సూర్య బ్యూరో):**

రాష్ట్రంలో సంపదను సృష్టించి నిరుపేదలకు పంచడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు.ఆదివారం కొణిజెర్ల మండలం చిన్న గోపతి గ్రామంలో నిర్వహిం చిన ప్రజా పాలన నాలుగు పథకాల ప్రారంభోత్సవ గ్రామసభలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత రాజ్యాంగాన్ని తయారు చేసుకుని నేడు అమలు చేసుకున్న పవిత్రమైన రోజు అని, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా ఉంటూ ప్రపంచంతో పోటీ పడేలా ఎదిగేందుకు మన రాజ్యాంగం బలమైన పునాదులు వేసిందని అన్నారు. మన విధులు, జీవన విధానం, మనకు ఉన్న హక్కులు, సమాన అవకాశాలు కల్పిస్తూ బావ స్వేచ్ఛకు సంపూర్ణ హక్కు కలిగిస్తూ భారత రాజ్యాంగం అమలు చేసుకున్నా మని, ఇది మన జీవన విధానమని అన్నారు. పరమ పవిత్రమైన ఈ రోజు 4 నూతన పథకాలను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ నాలుగు పథకాల క్రింద సంవత్సరానికి ప్రజలకు 45 వేల కోట్లు అందించడం జరుగుతుందని అన్నారు. సాచురేషన్ పద్ధతిలో ప్రభుత్వ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. గతంలో పాలకులు రైతు కూలీలు, పేదలకు ఇండ్ల గురించి ఆలోచన చేయలేదని అన్నారు. నేడు భూమి లేని రైతు కూలీలకు సంవత్సరానికి 12 వేల ఆర్థిక సహాయం, ఇండ్లు లేని చివరి పేద కుటుంబానికి ఇండ్లు ఇచ్చేవరకు ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం కొనసాగుతుందని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం క్రింద సంపద సృష్టించి పేదలకు పంచడమే లక్ష్యమని అన్నారు. నాలుగు గోడల మధ్య లబ్ధిదారుల వివరాలు తయారు చేసే పద్ధతికి స్వస్తి చెప్పి గ్రామ సభలు నిర్వహించి పారదర్శకంగా ప్రజల మధ్యలో లబ్ధిదారులను ఎంపిక చేసామని అన్నారు. గ్రామసభలలో ప్రాథమిక జాబితాలో పేర్లు రాని వారి దగ్గర దరఖాస్తులు తీసుకుని, వాటిని కూడా విచారించి అర్హత ఉంటే పథకాలు అమలు చేస్తామని అన్నారు. పథకాల అమలు పట్ల కొంతమ ంది చేస్తున్న అసత్య ప్రచారాలు తిప్పి కొట్టాలని, చివరి లబ్ధిదా రుడు వరకు పథకాలు చేరతా యని అన్నారు. జనవరి 26న ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి సాచురేషన్ పద్దతిలో పథకాలను అమలు చేస్తున్నా మని అన్నారు. నేడు మంజూరు పత్రం ఇచ్చిన ప్రతి రైతుకు, రైతు కూలీ బ్యాంకు ఖాతాలో సోమవారం నిధులు జమ అవుతాయని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ ల ఉచిత విద్యుత్, 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మెటిక్ చార్జీలు పెంపు వంటి అనేక కార్యక్రమా లు అమలు చేసామని అన్నారు.మహిళలు ఆర్థికంగా స్థిరపడేందుకు పూర్తి సహకారం అందిస్తున్నామని, మహిళా సంఘాల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 1000 మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు కు ప్రణాళికలు తయారు చేశామని, ప్రభుత్వంలో అవకాశమున్న ప్రతిచోట మహిళలకు ఆదాయం లభించేలా చర్యలు చేపట్టామని అన్నారు. త్వరలోనే రేషన్ కార్డుదారులకు ఉచితంగా సన్నరకం బియ్యం సరఫరా చేస్తామని అన్నారు. గతంలో ఉన్న రైతుబంధు బకాయిలు కూడా ప్రజా ప్రభుత్వమే చెల్లించిందని, రైతులకు ఉచిత విద్యుత్ క్రింద విద్యుత్ సంస్థలకు 12 వేల కోట్ల రూపాయలు చెల్లిస్తున్నామని అన్నారు. ప్రజా సంపదకు కస్టోడియన్ గా ఉంటూ ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం మాత్రమే దానినీ వినియోగిస్తామని ఉపముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో ధాన్యం కొనుగోలు చివరి దశకు చేరిందని, 586 కోట్లతో సన్న రకం ధాన్యం కొనుగోలు చేశామని, 138 కోట్ల రూపాయలు రైతులకు బోనస్ చెల్లించామని అన్నారు. భూసార పరీక్షల దగ్గర నుంచి ప్రతి అంశాన్ని పరిగణలోకి తీసుకుంటూ రైతు ఆదాయం పెంచేందుకు కృషి చేస్తున్నామని, కూర గాయల, ఆయిల్ పామ్ సాగు పెంపుకు కృషి చేస్తున్నామని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతులు కల్పించా మని అన్నారు. అభయ హస్తం గ్యారెంటీ పథకాలు, ఉచిత విద్యుత్, బస్సు ప్రయాణం మన జిల్లాలో విజయవంతంగా అమలు చేశామని అన్నారు. ప్రజలలో ఉన్న డిమాండ్ మేరకు నూతనంగా నాలుగు పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రతి పథకం చివరి లబ్ధిదారుడు వరకు పథకాలు చేరే వరకు చర్యలు తీసుకుంటామని అన్నారు. గ్రామసభలలో చర్చించి పారదర్శకంగా పథకాలు అమలు అవుతున్నాయని అన్నారు. లివైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ , గత ప్రభుత్వాలు రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను అతలాకు తులం చేసినప్పటికీ ఆర్థిక పరిస్థితులను బాగు చేసుకుంటూ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ ల ఉచిత విద్యుత్, చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 2 లక్షల రుణ మాఫీ పూర్తి చేశామని అన్నారు. ప్రభుత్వం అమలు చేసే పథకాలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతాయని, ఇప్పుడు పథకాలు రాని వారు ఎవరు ఆందోళన చెందాల్సిన పని లేదని, దరఖాస్తు చేసుకుంటే విచారించి అర్హత ఉంటే తప్పనిసరిగా అమలు చేస్తామని అన్నారు. వ్యవసాయ సాగు యోగ్యమైన భూమి గుర్తించి గ్రామంలో గ్రామసభ ద్వారా ఆమోదించుకొని రైతులకు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు అర్హులను ప్రాథమికంగా ఎంపిక చేయడం జరిగిందని, అర్హులకు పథకాల వర్తింపు నిరంత రాయంగా కొనసాగుతుందని ఎటువంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని అన్నారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు.ఈ సమావేశంలో ఖమ్మం సీపీ సునీల్ దత్, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, డి.ఎల్.పి.ఓ. రాంబాబు, ఎంపీడీఓ, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలను ఇస్తాం

**-ఖమ్మం జిల్లాను రాష్ట్రానికి రోల్ మోడల్ గా నిలుపుతాం**

**-డిప్యూటి సి ఎం మల్లు భట్టి హామి**

**-ఖమ్మం జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇప్పించడం నాబాధ్యత:**

**-మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**







**ఖమ్మం సూర్య బ్యూరో**

ఖమ్మం జిల్లాలో జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలను ఇప్పించి రాష్ట్రానికి ఖమ్మం జిల్లాను రోల్ మోడల్ గా నిలిపేందుకు కృషి చేస్తానని రాష్ట్ర డిప్యూటి ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హామి ఇచ్చారు.ఖమ్మం నియోజకవ ర్గంలోని జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు పొందిన మూడు జర్నలిస్టుల ప్రతినిధులు, స్థంభాద్రి జర్నలిస్ట హౌజింగ్ సోసైటి ఆధ్వర్యంలో ఆదివారం ఖమ్మం నగరంలోప్రజాభ వనంలో భట్టిని కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. గత ప్రభుత్వం ఖమ్మం నియోజకవర్గజర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను కేటాయిస్తూ జివో జారీ చేయడంతో పాటు స్థలాన్ని కూడా కేటాయించిందని, సోసైటికి స్థలాన్ని అప్పగించేందుకు ప్రభుత్వ యంత్రాంగం నుంచి అంతా సిద్ధం అయిన తరుణంలో రాష్ట్రాన్ని సాకుగా చూపించి ఖమ్మంలో నిలిపివేశారని జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు భట్టికి వివరించారు. తాము ప్రభుత్వ మార్కెట్ విలువకే భూమిని కొనుగోళ్ళు చేస్తున్నందున ఖమ్మం సోసైటికి సుప్రింకోర్టు తీర్పు వర్తించదని స్పష్టం చేశారు. దీనికి స్పందించిన భట్టి నిబంధనల ప్రకారం జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలను అప్పగించి ఖమ్మం జిల్లాను రాష్ట్రానికి అదర్శంగా నిలుపుతామన్నారు.

**ఖమ్మం జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలను ఇప్పించడం నాబాధ్యత:మంత్రి తుమ్మల.**

ఖమ్మం నియోజకవర్గం పరిధిలో పనిచేసే జర్నలిస్టులకు స్దానిక ఎమ్మెల్యేగా,మంత్రిగా ఇళ్ళ స్థలాలను ఇప్పించడం తన భాధ్యత అని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు స్పష్టం చేశారు. రఘునాధపాలెం మండలం మల్లెపల్లి గ్రామంలో ఆదివారం జరిగిన ప్రజాపాలన సభ అనంతరం మూడు జర్నలిస్టుల సంఘాల ప్రతినిధులు, స్థంభాద్రి హౌజింగ్ సోసైటి ప్రతినిధులు మంత్రి తుమ్మలను కలిసి జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల సమస్యపై వినతి పత్రాన్ని అందించగా పై విధంగా స్పందించారు తాను అధికారులతో మాట్లాడి సమస్య ఏంటో తెలుసుకోని మీ సమస్య పరిష్కరించేందుకు క్రషి చేస్తానని హామి ఇచ్చారు.ఎవ్వరు కూడా ఆందోళన చెందవద్దని దీర్ఘకాలింగా పెండింగ్ లో ఉన్న ఈ సమస్యను పరిష్కరించే బాధ్యతను తాను తీసుకుంటానని ఆయన హామి ఇచ్చారు.ఇద్దరు మంత్రులను కలిసిన వారిలో టియు డబ్ల్యుజె (ఐజెయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రాంనారాయణ, జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు,టియుడబ్ల్యుజె టిజెఎఫ్ జిల్లా కార్యదర్శి చిర్రారవి,స్థంభాద్రి హౌజింగ్ సోసైటి అధ్యక్షులు కనకం సైదులు, కార్యదర్శి బొల్లం శ్రీనివాస్,ఉపాధ్యక్షులు మైసాపాపారావు, కోశాధికారి వై సాంబశివరావు ,సీనియర్ పాత్రికేయులు నల్లజాల వెంకట్రావ్ ,మాటేటి వేణుగోపాల్ , ఈనాడు లింగయ్య ,మైనోద్దిన్, మామిడాల భూపాల్ రావు, తాళ్ళూరి మురళీ క్రష్ణ, సాక్షిమహేందర్, జనతా శివ, జనార్ధన చారి,నామ పురుషోత్తం,కళ్యాణ్, సూర్య బ్యూరో పసుపులేటి సత్యనా రాయణ,ఉషోదయం శ్రీనివాస్,వేణుగోపాల్ ,మేడి రమేశ్ పి. పుల్లారావ్, ప్రశాంత్ రెడ్డి రజినీకాంత్,రమేశ్ బాబు, రాంబాబు,జగదీశ్,గోసుల నాగేశ్వర్ రావు,ఫెడరేషన్ రవి, పాల్గొన్నారు.

# ఆర్జేసిలో ఘనంగా రిపబ్లిక్ డే

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఖమ్మం ఆర్జేసి కళాశాల లో వేడుక ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి అతిథిగా కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ హాజరై జెండా ఆవిష్కరణ గావించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాతల ఆశయాలు నెరవేర్చేందుకు ప్రతీ ఒక్కరూమరింత కృషి చేయాలన్నారు. స్వతంత్ర భారతదేశంలో ప్రజాస్వామిక స్వయంపాలనను అమలులోకి తెచ్చి, భారతదేశాన్ని సార్వభౌమాధికార, సర్వసత్తాక, గణతంత్ర దేశంగా నిలుపుతూ రాజ్యాంగం అమలులోకి వచ్చి 76 ఏండ్లయిందని అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి ఆదర్శవంతమైన రాజ్యాంగాన్ని అందించిన రాజ్యాంగ నిర్మాతలకు ఈ సందర్భంగా ఆయనమరోసారి ధన్యవాదాలు తెలిపారు. రాజ్యాంగం అందించిన స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం లౌకిక వాద మౌలిక విలువలను అనుసరిస్తూ, స్ఫూర్తి ని కొనసాగించేందుకు ప్రతీ ఒక్కరం ప్రతినబూనుదామన్నారు. పరాయి పాలనలో మగ్గిన భారత దేశానికి వెలకట్టలేని త్యాగాలతో సాధించుకున్న స్వేచ్ఛా స్వాతంత్ర్య ఫలాలు, దేశం లోని ప్రతి గడపకూ చేరిన నాడే రాజ్యాంగ నిర్మాతల ఆశయాలను నెరవేర్చినవారమౌతమని అన్నారు. సామాజిక రాజకీయ ఆర్థిక సాంస్కృతిక రంగాల్లో ఎస్సీ,ఎస్టీ బీసీ, మైనార్టీ, మహిళలకు సమాన భాగస్వామ్యం దక్కేలా రాజ్యాంగ నిర్మాత డా బి ఆర్ అంబేద్కర్ కలలుగన్న సమ సమాజ సాధనకు యువత మరింత కృషి చేయాల్సివుందని అన్నారు. కులం మతం ప్రాంతం జెండర్ సహా ఎటువంటి వివక్ష లేకుండ మనుషులందరూ ఆత్మగౌరవంతో జీవిస్తూ సమాన హక్కులను పొందే దిశగా పౌరులుగా మన కర్తవ్యాన్ని బాధ్యతలను నిర్వర్తిస్తూ రాజ్యాంగం పటిష్ట అమలుకోసం ప్రతీ పౌరుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## మంచుకొండ ఎత్తిపోతల పథకం పైప్ లైన్ పనులను పరిశీలించిన

# రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు

**ఖమ్మం (సూర్య బ్యూరో):**





రూ. 66.33 కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్న మంచుకొండ ఎత్తిపోతల పథకం పైప్ లైన్ నిర్మాణ పనులను రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళీ శాఖల మంత్రివర్యులు, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి రఘునాథపాలెం మండలం గడ్డికుంట తండా గ్రామం వద్ద ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి, స్థానిక రైతులతో మాట్లాడుతూ, తక్కువ ఖర్చుతో అధికంగా ఆయకట్టు సాగు పనులకు ప్రాధాన్యత కల్పిస్తూ మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. కొత్త పనులను చేపట్టి ప్రతి ఎకరానికి సాగునీరు సరఫరా చేసే లక్ష్యంతో పని చేస్తున్నామని అన్నారు. రైతులు సహకారం ఇచ్చి పైప్ లైన్ వేయడానికి ఎంత త్వరగా ముందుకు వస్తే రాబోయే వానా కాలం పంట సీజన్ నుంచి మంచుకొండ ఎత్తిపోతల పథకం క్రింద సాగు నీరు సరఫరా చేస్తామని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

# టీఎన్జీవోస్ యూనియన్ ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు







**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్**

76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ అధ్వర్యంలోటిఎన్జీవోస్ ఆఫీస్నందు జాతీయ జెండా ధ్వజారోహణం నిర్వహించి గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు గుంటుపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రపంచ దేశాల్లోనే అత్యున్నతమైనదని అది ప్రపంచ దేశాల్లో భారతదేశానికి గొప్ప ప్రజాస్వామ్య దేశంగా పేరు తీసుకు వచ్చినదని, ఎందరో స్వాతంత్ర పోరాట యోధుల త్యాగ ఫలితమే మనం ఈరోజు అనుభవిస్తున్న స్వేచ్ఛ జీవితం అని దాన్ని కాపాడవలసిన బాధ్యత మనందరిపై ఉన్నదని అన్నారు. సంఘ కార్యదర్శి బుల్లెట్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఉద్యోగులు హక్కులతో పాటు విధులు బాధ్యత తో నిర్వహించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందడంలో ఉద్యోగుల పాత్ర ముఖ్యమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా టిఎన్జీవోస్ యూనియన్ అధ్యక్షుడు గుంటుపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్, సహాధ్యక్షులు కొమరగిరి దుర్గాప్రసాద్ ,జడ్.ఎస్. జైపాల్ విజయ్ కుమార్, ఆయుష్ ప్రకాష్ ,వైస్ ప్రెసిడెంట్ యర్రా రమేష్, శ్రీధర్ సింగ్,కరణ్ సింగ్, జాయింట్ సెక్రటరీలు తాళ్లూరి శ్రీకాంత్, బూస చంద్ర శేఖర్, ఏలూరి హరికృష్ణ కోనార్, జాయింట్ సెక్రటరీ విమెన్ శీలం రాధిక రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ పెద్దినేని రాధా కృష్ణ, పబ్లిసిటీ సెక్రటరీ యర్రమల శ్రీనివాస్ , అశ్లాం ,రవిచంద్ర ,సయ్యద్ రహీం ,ఖమ్మం నగర శాఖ కమిటీ అధ్యక్షులు రమణా యాదవ్, శంకర్,వీరేష్, ముఖిత్ ,మన్మధరావు, డైటీషియన్ మేరీ, ఈశ్వర్, రాజకుమార్ విజయకుమార్ ఖమ్మం రూరల్ యూనిట్ కార్యదర్శి లింగమూర్తి, కార్యవర్గ సభ్యులుఈవూరి రవిచంద్ర, నెల్లూరు విజయ, రుక్మారావు మన్మధరావు, రాజ్ కుమార్, భరత్ రెడ్డి వెంకట్రావు, రామారావు , రమేష్ ,సునీల్ నాయక్,అరుణ, సరిత,,సందీప్, రామకృష్ణ రమేష్ శ్రీనివాస్, నాగేశ్వరరావు నరేష్ రమేష్ ,రాజలింగం, నరసయ్య ధారవత్ శ్రీను రామకృష్ణ, గోపయ్య,మౌనిక, రంగారావు బీబు సాహెబ్,నరసింహ రావు అనిత,రమణి, సరిత, కవిత అలీ తదితరులు పాల్గొన్నారు.

# అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు

**- పథకాల కొనసాగింపు నిరంతర ప్రక్రియ**

**- మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జి తంబూరు దయాకర్ రెడ్డి**





**ఖమ్మం (సూర్య బ్యూరో):** పాలేరు నియోజకవర్గ ఎంఎల్ఏ , తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేకంగా చొరవ తీసుకుని నేలకొ ండపల్లి మండలంలో కొంగర గ్రామాన్ని , ఖమ్మం రూరల్ లో ఆరెంపుల గ్రామాన్ని, తిరుమలాయపాలెంలో ఏలువారి గూడెం గ్రామాన్ని, కూసుమంచిలో ధర్మ తండా గ్రామాన్ని పైలెట్ ప్రాజె క్టు గా ఎంపిక చేశారని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తంబూరు దయాకర్ రెడ్డి తెలిపారు. నేలకొండపల్లి , ఖమ్మం రూరల్ మండలాల్లో నాలుగు పథకాల ప్రారంభ కార్యక్ర మంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి దయాకర్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే రైతులకు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు, పేదలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాలను ప్రభుత్వం అమలు చేసిందని ఆయన చెప్పారు. కొత్తగా ఇందిరమ్మ ఇళ్ళు, రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ భరోసా పథకాలను గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రారంభించుకుంటున్నామని పేర్కొన్నారు. లిస్టులో పేరు రాలేదని అభద్రతకు గురి కావద్దని మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని సూచిం చారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని దయాకర్ రెడ్డి స్పష్టం చేశారు.

# టీఎన్జీవోస్ యూనియన్ నూతన కమిటీ డిప్యూటీ సీఎం భట్టి అభినందనలు

**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**





టిఎన్జీవోస్ యూనియన్ జిల్లా కమిటీ నూతనంగా ఏర్పాటయిన సందర్భంగా వారు ఆదివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు, ఆర్థిక ,విద్యుత్ శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్కని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మొదటి తారీకు జీతాలు రాక ఉద్యోగులు చాలా ఇబ్బందులు పడ్డారని మా ప్రభుత్వం వచ్చాక మొదటి తారీకు ఉద్యోగులకు జీతాలు అందజేస్తున్నామని, 317 జీవో ద్వారా తీవ్రంగా నష్టపోయిన ఉద్యోగులకు న్యాయం జరిగేలా మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేసి 317 జీవో ద్వారా నష్టపోయిన ఉద్యోగులకు న్యాయం చేస్తున్నామని, ఉద్యోగుల సమస్యలపై మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేశామని త్వరలోనే ఉద్యోగుల సమస్యలన్నీ పరిష్కరిస్తామని ఆర్థికపరమైనవి మార్చి నెల తర్వాత పరిష్కరిస్తామని, ఈ ప్రభుత్వం మీదేనని ప్రజలకు మంచిగా సేవలు అందించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా ఉద్యోగులను కోరారు. తన వంతు సహకారం ఖమ్మం జిల్లా టిఎన్జీవోస్ యూనియన్ కి ఎల్లప్పుడూ ఉంటుందనిభట్టి అన్నారు. అదే సమయంలో నూతనంగా ఏర్పడిన ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ కార్యవర్గానికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిఎన్జీవోస్ యూనియన్ అధ్యక్షుడు గుంటుపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్, ట్రెజరర్ వల్లపు వెంకన్న , సహాధ్యక్షులు కొమరగిరి దుర్గాప్రసాద్, జడ్.ఎస్. జైపాల్ విజయ్ కుమార్, గంగవరపు బాలకృష్ణ, వైస్ ప్రెసిడెంట్ యర్రా రమేష్, శ్రీధర్ సింగ్, కరణ్ సింగ్, వైస్ ప్రెసిడెంట్ విమెన్ లలితకుమారి, జాయింట్ సెక్రటరీలు తాళ్లూరి శ్రీకాంత్, బూస చంద్రశేఖర్, ఏలూరి హరికృష్ణ కోనార్, జాయింట్ సెక్రటరీ విమెన్ శీలం రాధికా రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ పెద్దినేని రాధాకృష్ణ, పబ్లిసిటీ సెక్రటరీ యర్రమల శ్రీనివాస్, అశ్లాం, ఖమ్మం నగర శాఖ కమిటీ అధ్యక్షులు రమణ యాదవ్, శంకర్, నెల్లూరి రవి, పవన్, ప్రవీణ్, శ్రావణి, ముఖిత్, మన్మధరావు ఖమ్మం రూరల్ యూనిట్ అధ్యక్షులు సైదులు, కార్యదర్శి లింగమూర్తి, రఘునాధపాలెం యూనిట్ అధ్యక్షులు వీరయ్య , కార్యవర్గ సభ్యులు నెల్లూరు విజయ, రుక్మారావు, రాజ్ కుమార్, భరత్ రెడ్డి పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల కోసం ఇక యుద్ధమే

-ఇంటి స్థలాల కోసం ఖమ్మంలో జర్నలిస్టుల అక్రందన, -గణతంత్ర దినోత్సవం రోజు అంబేద్కర్ కు మొర
-ఇంటి స్థలాలను సాధించేంత వరకు దశల వారిగా ఆందోళన, -రాష్ట్ర టియుడబ్ల్యుజె (ఐజెయు)రాష్ట్ర కార్యదర్శి కె. రాంనారాయణ
-భారీగా కదలివచ్చి అంబేద్కర్ కు మొర పెట్టుకున్నఖమ్మం సెగ్మెంట్ జర్నలిస్టులు
-ఏకత్రాటిపైకి వచ్చిన ఖమ్మం జర్నలిస్టు సమాజం







**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఖమ్మం నియోజకవర్గంలోని జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల కోసం గణతంత్ర దినోత్సవం రోజు జర్నలిస్టుల లోకం కదలివచ్చింది.దశాబ్దాల కలను సాకారం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జివో ను అమలు చేయాలని కోరుతూ ఖమ్మం నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో కదిలివచ్చిన జర్నలిస్టులు ముక్తకంఠంతో రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మొరపెట్టుకున్నారు.ఖమ్మం నగరంలో జెడ్పి సెంటర్ లోని సంఘ సంస్కర్త,దేశ ప్రజలకు స్వేచ్ఛ వాక్ స్వతంత్రాన్ని ఇచ్చిన స్పూర్తి దాత మహనీయుడు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు ఇళ్ళ స్థలాలు రాకుండా అడ్డుపడుతున్న అద్రశ్యశక్తిపై జర్నలిస్టులంతా అక్రందన వ్యక్తం చేశారు. దేశానికి రాజ్యంగం అధించి 75 సంవత్సరాలు పూర్తి చేసుకోని 76 వ సంవత్సరంలోకి అడుగిడిన సందర్బంగా ఆదివారం జర్నలిస్టులంతా తమ న్యాయమైన హక్కు ను కల్పించాలని అంబేద్కరుడిని వేడుకున్నారు .గడిచిన దశబ్ధకాలంలో జర్నలిస్టుల నోటికాడికి వచ్చిన ముద్దను లాక్కుంటున్నారని,మళ్ళీ ఈసారికూడా అదే పరిస్థితి ఏర్పడిందన్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేనివిధంగా ఒక ఖమ్మం జిల్లాలోనే జర్నలిస్టుల హౌజింగ్ సోసైటికి ప్రభుత్వం 23.3 ఎకరాల స్థలాన్ని కేటాయించిందని,మార్కెట్ విలువ ప్రకారం ప్రభుత్వానికి డబ్బులు చెల్లించి స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలనే అనుమతి పత్రాన్ని కూడా జారీ చేసిన తరువాత ఈ పక్రియను అర్ధాంతరంగా నిలిపివేయడం జర్నలిస్టుల ఇరవై ఏళ్ళ ఆశలపై నీళ్ళు చల్లినట్ల య్యిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు పొందిన మూడు ప్రధాన జర్నలిస్టు సంఘాలు ఒక త్రాటిపైకి వచ్చి, ఇళ్ళ స్థలాల సోసైటీని ప్రక్షాళన చేసుకొని ఐక్యంగా ముందుకు సాగుతున్న తరుణంలో ఇంటి పట్టాలు చేతికి వచ్చే సమయంలో రాష్టాన్ని సాకుగా చూపి మా కడుపుకోట్టడం తగదన్నారు.ఖమ్మం జిల్లా నుంచి ముగ్గురు మంత్రులు రాష్ట్ర క్యాబినేట్ లో ప్రాతినిధ్యం వహిస్తున్నారని మా ఆవేదనను ,అక్రందనను అర్ధం చేసుకొని ఖమ్మం జిల్లా నుంచే జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాల పంపిణీ కార్యక్రమాన్నికి శ్రీకారం చుట్టాలని వారు విన్నవించుకున్నారు. జర్నలిస్టులకు,తెలంగాణ ఉద్యమ కారులకు ఇళ్ళ స్థలాను అందిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు తమ మ్యానిఫెస్టోలో చేర్చారని ఈ సందర్బంగా వారు గుర్తు చేశారు.

**ఇళ్ల స్థలాల కోసం ఇక ఉద్యమమే: రాంనారాయణ**

ఖమ్మం లో ఇళ్ళ స్థలాల కోసం దశలవారిగా ఆందోళనకు జర్నలిస్టులంతా సిద్దంగా ఉండాలని టియుడబ్ల్యుజె(ఐజెయు)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రాంనారాయణ పిలుపునిచ్చారు. జెడ్పి సెంటర్ వద్ద జరిగిన జర్నలిస్టుల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగిస్తూ ఈరోజు నుంచే ఉద్యమకార్యచరణ ప్రారంభం అయ్యిందని ఇది ఆరంభమేనని అవసరం అయితే జిల్లా వ్యాప్తంగా ఎక్కడికి అక్కడే దిగ్బంధనం చేస్తామన్నారు.గత ప్రభుత్వాలు కూడా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామని ఆశ చూపాయని ,గత ప్రభుత్వంలో ఏకంగా జీవో జారీ చేసి స్థలాన్ని కూడా కేటాయించిందని దానిని అమలు చేయడంలో మాత్రం ఎందకు జాప్యం జరుగుతుందని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో అనేక జిల్లాలో జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలను కేటాయించార ని,ఇటివలనే మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ లోని జర్నలిస్టులకు కూడా ఇళ్ధ స్థలాలను ఇప్పించారని ,హుజూర్ నగర్ లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జర్నలిస్టులకుఇళ్ళ స్థలాలను ఇప్పించారని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రంలో ఎక్కడ లేనివిధంగా ఖమ్మం జర్నలిస్టుల హౌజింగ్ సోసైటికి ప్రభుత్వం స్థలాన్ని కేటాయించిందని ఇతర జిల్లాలో ఎక్కడ స్థలాన్ని కేటాయించిన దాఖలాలు లేవన్నారు. స్థల కేటాయింపు తోపాటు ప్రభుత్వ అమోదం ఉన్నందున తక్షణమే ఇళ్ధ స్థలాలను పంపిణి చేసేవిధంగా జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు చోరవ తీసుకొని అర్హులైన జర్నలిస్టులందరికి ఇళ్ళ స్థలాలు దక్కేవిధంగా క్రషి చేయాలని కోరారు. జర్నలిస్టులంతా ఒకే త్రాటిపైకి వచ్చారని ఇందులో ఏమాత్రం అనుమానం లేదన్నారు. జర్నలిస్టులో ఎవ్వరైనా ఈ పక్రియను అడ్డుకోవడానికి ప్రయత్నిస్తే మాత్రం వారికి భడిత పూజ తప్పదన్నారు .టియుడబ్ల్యు జె (టిజెఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆధినారాయణ మాట్లాడ్తూ ఖమ్మం జర్నలిస్టులకు గత ప్రభుత్వం 23 ఎకరాల భూమిని కేటాయిస్తూ జీవో జారీ చేసిందని, అటువంటి జీవో అమలు చేయవలసిన పాలకులు నేడు విస్మరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చేతికి అందినట్లే అంది అడుగడుగునా ఆటంకాలు సృష్టిస్తున్నారని ఇది మంచి పరిణామం కాదని, గత 30 సంవత్సరాలుగా జర్నలిస్టులు ఇళ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్నారని కానీ, సమస్య మాత్రం పరిష్కారం కావడం లేదని ఆవేదన వెళ్లి బుచ్చారు. అంతా రేడి అయిందనుకున్న తరుణంలో అద్రశ్య శక్తి అడ్డుకుందని సమాచారం ఉందని సమాజసేవ కోసం పనిచేస్తున్న జర్నలిస్టుల పట్ల సానకులంగా వ్యవహరించాలని కోరారు నేడు అంబేద్కర్ కు ఇచ్చే వినతి పత్రం తో మొదలయ్యే జర్నలిస్టుల ఆందోళన మరింత ఉధృతం చేస్తామని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు వచ్చేవరకు ఈ పోరాటం కొనసాగిస్తామ న్నారు. స్థంభాద్రి జర్నలిస్టు హౌజింగ్ సోసైటి అధ్యక్షులు కనకం సైదులు మాట్లాడ్తూ ఖమ్మం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు గత ప్రభుత్వం క్యాబినెట్ తీర్మాణం చేసిందని, ఈ ప్రభుత్వం కూడా జర్నలిస్టుల పక్షాన ఇళ్లస్థలాలు ఇస్తామని చెప్పి నేటి వరకు ఇవ్వకుండా తాత్సారం చేస్తున్న తీరు బాధాకరమైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హామీ అమలు చేయాలని,ముగ్గురు మంత్రులు ఉన్నా ఖమ్మంలో మాత్రం జర్నలిస్టులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఇళ్ల స్థలాలు సొసైటీకి భూమి కేటాయిస్తామని కలెక్టర్ మెమో తయారు చేసి సోసైటికి ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నతరుణంలో అర్ధాంతరంగా ఆపివేసి రాష్ట్రాన్ని సాకుగా చూపించి ఖమ్మం జర్నలిస్టులకు నష్టం నష్టం చేసేలా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. అందుకే తమ గోడును రిపబ్లిక్ డే రోజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి వినితపత్రవిచ్చి తమకు ఇళ్ల స్థలాలు ఇచ్చేలా ప్రజాప్రతినిధులకు అధికారులకు కనువిప్పు కలిగించేలా చూడాలని వేడుకున్నామన్నారు. తమ సమస్య పరిష్కారం కాకపోతే దశల వారిగా పోరాటం కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. టియుడబ్ల్యుజె ఐజెయు జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు నల్లజాల వెంకట్రావ్ మాట్లాడ్తూ ప్రజాస్వామ్యానికి నాలుగు స్థంభాల్లో మూడు స్థంభాల ప్రతినిధులు ప్రభుత్వ వేతనాలు చెల్లిస్తుండగా,నాలుగో స్థంభమైన ఫోర్త్ ఎస్టేట్ సమాజసేవ కోసం గౌరవ వేతనాలతో చాలి చాలనీ జీవితాలను గడుపుతున్నారని,మాకు ఉన్న హక్కు కోసం గణతంత్ర దినోత్సవం నాడు అంబేదర్క్ కు మొర పెట్టుకున్నామని నేటి పాలకులు తమ మొరను అలకించి తమ ఇళ్ళ సమస్యను పరిష్కరిం చాలని కోరారు.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యుజె ఐజెయు నాయకులు మాటేటి వేణుగోపాల్,మైస పాపారావు ,మైనోద్దిన్, మామిడాల భూపాల్ రావు, తాళ్ళూరి మురళీ క్రష్ణ, సాక్షిమహేందర్, టివి9నారాయణ,జనతా శివ, జనార్ధన చారి,నామ పురుషోత్తం, కళ్యాణ్, పసుపులేటి సత్యనారా యణ,పేరబోయిన పుల్లారావు,ఉషోదయం శ్రీనివాస్,ఇనిగండ్ల.శ్రీనివాస్ వేణుగోపాల్ ,మేడి రమేష్టియుడబ్ల్యుజె (టిజెఎఫ్)జిల్లా కార్యదర్శి చిర్రారవి,జిల్లా నాయకులు ప్రశాంత్ రెడ్డి రజీనికాంత్,రమేశ్ బాబు,రాంబాబు,జ గదీశ్,జానీ,రాఘవ,చక్రి స్థంభాద్రి హౌజింగ్ సోసైటి కార్యదర్శి బొల్లం శ్రీనివాస్,కోశాధికారి వై సాంబశివ రావు టిడబ్ల్యుజెఎఫ్ నుంచి రవి,టౌన్ రిపోర్టర్లు రాంబాబు హరీశ్, మోహన్,నాగేశ్వర్ రావు,తిరుపతి,సాయి డెస్క్ జర్నలిస్టుల నుంచి ప్రసాద్ రావు,నారా యణరావు, పి.కిరణ్ కుమార్ ,మహిళా జర్నలిస్టులు మధులత,ఈశ్వరీ రోజా,వీడియో జర్నలిస్టుల సంఘం అధ్యక్షులు అలస్యం అప్పారావు, నాగరాజు తో పాటు ,సుధాకర్,విజయ్, వినయ్, రాజు,రఘునాధపాలేం ,ఖమ్మం అర్బన్ మండలాల పాత్రికేయులు కూడాభారీ సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం డాక్టర్ బాబా సాహేబ్ అంబేద్కర్ విగ్రహంతోపాటు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావులకు తమ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.

# పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైన ఖానాపురం గ్రామంలో అర్హులకు పత్రాలు అందజేత





**ముదిగొండ సూర్య మేజర్ న్యూస్‌లి:-**
రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా ఆదివారం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డులు ,ఇందిరమ్మ ఇండ్లు, పథకాల ప్రారంభోత్సవం లో భాగంగా ముదిగొండ మండలం ఖానాపురం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమానికి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ఒక్క పేదవాడు కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరం కాకూడదనే ఉద్దేశం తో పలుమార్లు లబ్ధిదారుల నుంచి అధికారులు దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. మీ కోసం, మీ సంక్షేమం కోసమే ఈ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని, పారదర్శకంగా ఎవ్వరి మధ్యవర్తిత్వం లేకుండా అర్హులైన ప్రతి నిరుపేదకు సంక్షేమ పథకాలను అందిస్తామన్నారు. అనంతరం నూతనంగా ప్రారంభించిన సంక్షేమ పథకాలకు సంబంధించిన ఎంపిక పత్రాలను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ, జిల్లా పంచాయతీ రాజ్ అధికారి ఆశలత, మండల స్పెషల్ ఆఫీసర్ విజయలక్ష్మి, తహసిల్దార్ సునీత ఎలిజిబిట్, ఎంపీఓ వాల్మీకి కిషోర్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఆర్ఐ వహీద,ఆర్ఐ ప్రసన్నకుమార్, మాజీ జెడ్పిటిసి పసుపులేటి దుర్గ మాజీ సర్పంచి మాలోజి ఉష గోవిందు, పంచాయతీ కార్యదర్శి, పంచాయతీ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

# చీపురుగూడెం ఆశ్రమ పాఠశాలలో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు..

## -జండా ఆవిష్కరణ చేసిన హెచ్ఎం సునీత..





**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) -** మండల పరిధిలోని చీపురుగూడెం బాలుర ఆశ్రమ పాఠశాలలో 76వ గణతంత్ర వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీత ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ గ్రామంలోని జెండా ఆవిష్కరణ అనంతరం పాఠశాల బాలురు ఆలపించిన జనగణమన, వందేమాతరం, గీతాలతో పాఠశాల ప్రాంగణం మారు మ్రోగింది. అనంతరం గణతంత్ర దినోత్సవం జరుపుకునే సందర్భాన్ని పాఠశాల హెచ్ ఎం సునీత విద్యార్థులకు వివరించారు. పిల్లలందరూ పట్టుదలతో చదివి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. పిల్లల చదువుల పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని విద్యార్థులను ఉన్నత శిఖరాల పై ఉండే విధంగా కృషి చేస్తుందని భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రాహుల్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్క బాలుడు చదువులతోపాటు ఆటపాటలలో కూడా రాణించి పాఠశాలలకు, విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు కన్న తల్లి దండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు







**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)-** పట్టణపరిధిలోని స్థానిక భజనమందిర్ రోడ్డు లో గల శ్రీ చైతన్య పాఠశాల లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాతీయ పతాకాన్ని ఎంతో సగర్వంగా ఎగురవేశారు. జాతీయ నాయకుల, స్వతంత్ర సమరయోధుల త్యాగాలను గుర్తుచేసుకొని వారి ఆశయ సాధనలు గూర్చి తెలియజేసారు.
అనంతరం రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కు ఘననివాళి అర్పించారు.

విద్యార్థులు దేశ భక్తి గీతాలకు నృత్యములు చేసి, పాటలు పాడి ఆనందించారు.ఈ కార్యక్రమంలో పాఠ శాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది, పాల్గొన్నారు.

# ప్రజాపాలనకు తెలంగాణ ప్రజలు ఫిదా...!

**- రాష్ట్ర చరిత్రలో గుర్తుండిపోయే రోజు ఇది**

**- మద్దినేని బేబి స్వర్ణకుమారి, తుంబూరు దయాకర్ రెడ్డి**

**- మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు**



**ఖమ్మం (సూర్య బ్యూరో):** ప్రజాపాలనకు తెలంగాణ ప్రజలు ఫిదా అయ్యారని.... 2025 జనవరి 26 రాష్ట్ర చరిత్రలో గుర్తుండిపోయే రోజు అని... ఈ రోజునే తెలంగాణ యావత్తు మెచ్చేలా ప్రతిష్టాత్మకమైన నాలుగు పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అట్టహాసంగా ప్రారంభిస్తోందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మంలోని పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను స్వర్ణకుమారి, దయాకర్ రెడ్డి ఎగుర వేశారు. జాతీయ గీతాలపన అనంతరం జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ.... ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీల అమలులో భాగంగా గణతంత్ర దినోత్సవం రోజున రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండలాల్లో రేషన్ కార్డు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా అనే నాలుగు పథకాలను ప్రారంభించుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ ఫలాలు దక్కేలా పక్కా ప్రణాళికతో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని వివరించారు. పథకాల అమలులో ఎలాంటి అవకతవకలు జరగకుండా ప్రత్యేకాధికారులను కూడా నియమించడం జరిగిందన్నారు. జాబితాలో పేర్లు రాని వారిని ప్రతిపక్షాలు రెచ్చగొట్టి ఉసిగొల్పె ప్రయత్నం చేస్తున్నాయని వారి మాటలు నమ్మి ఆందోళనలకు గురికావద్దని ప్రజలకు సూచించారు.
మహనీ యులను స్ఫూర్తిగా తీసుకుని కాంగ్రెస్ పార్టీ పరిపాలన కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దొడ్డా నగేష్, మహ్మద్ రఫీదా బేగం, శాఖమూరి రమేష్, మాజీ ఎంపీపీ బోడా మంగీలాల్, గుమ్మా రోశయ్య, లింగాల రవికుమార్, రాష్ట్ర ఓబీసీ మహిళా వైస్ చైర్మన్ హారిక నాయుడు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ముస్తఫా, భూక్యా సురేష్ నాయక్, కొప్పెర ఉపేందర్, అజ్మీర అశోక్ నాయక్, మద్ది కిశోర్ రెడ్డి, టెలికాం అడ్వైజరీ కమిటీ మెంబర్లు ఉమ్మినేని కృష్ణ, షేక్ ఇమామ్, మందడపు తిరమలరావు, బోడా శ్రావణ్ కుమార్, కీసర పద్మజా రెడ్డి, గురుమూర్తి, చల్లా కృష్ణారెడ్డి, తాళ్లూరి రాము, తోట ప్రసాద్, కాంపాటి రమేష్, మొగిలిచర్ల సైదులు, ఒంటికొమ్ము శ్రీనివాస రెడ్డి, బొజెడ్ల రవి కుమార్, విప్లవ్ కుమార్, సాయికుమార్ యాదవ్, రమాదేవి, యడవల్లి సంతోష్, పాల నాగేశ్వరరావు, అశోక్, శేఖర్ రెడ్డి, ఎయిర్ టెల్ నరసింహారావు, రామిరెడ్డి, కరాటే వేణు, ఏనుగు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

## -రెపరెపలాడిన మువ్వన్నెల జెండా





**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ ) -** మండలంలో ఆదివారం 67వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలలో సంబంధిత అధికారులు పాఠశాలలలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మువ్వన్నెల జెండా ఆవిష్కరణలు నిర్వహించారు. ఈ క్రమం లోనే స్థానిక మార్కెట్ యార్డ్ కార్యాలయంలో చైర్మన్ వాసం రాణి శ్రీనివాస్, గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ ప్రత్యేక అధికారి, ఎంపీడీవో రవీందర్ రెడ్డి, స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి,ప్రభుత్వ ఆసుపత్రిలోవైద్యాధికారి మణిదీప్, పోలీస్ స్టేషన్ లో సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి సాయి కిషోర్ రెడ్డి, తహసిల్దార్ కార్యాలయంలో ఉప తహసీల్దార్ వాణి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రవీందర్ రెడ్డి, వైయస్సార్ విగ్రహం వద్ద చిన్న శెట్టి యుగంధర్ లు పతాక ఆవిష్కరణలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యురాలికి ప్రశంసా పత్రం..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** గణతంత్ర దినోత్సవం సందర్భంగా విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించిన ప్రభుత్వ వైద్యులు ప్రశంసా పత్రాలకు ఎంపికయ్యారు .మండల పరిధిలోని ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యురాలిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ కె ప్రియాంక సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ పరిధిలో 2024 సంవత్సరంన బాధ్యతగా విధులు నిర్వహించినందుకు ఆదివారం భద్రాచలంలో ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి రాహుల్ (ఐఏఎస్) చేతులు మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమెను మండలంలోని పలు పార్టీల నాయకులు, వైద్యశాల సిబ్బంది, అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# 'పద్మ' పురస్కార గ్రహీతలకు మాజీ ఎంపీ నామ శుభాకాంక్షలు





**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** రెండు తెలుగు రాష్ట్రాల్లో వివిధ రంగాల్లో సేవలు అందించి దేశంలో పద్మ పురస్కారాలకు ఎంపికైన వారికి బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు చలన చిత్ర రంగంలో తనదైన ముద్ర వేసిన సినీ నటుడు, బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ ద్వారా లక్షలాది మంది పేద వారికి అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కి పద్మభూషణ్ , వైద్య రంగంలో విశేష సేవలు అందిస్తున్న ఏ . ఐ.జీ.హాస్పిటల్స్ వ్యవస్థాపకులు, డా. నాగేశ్వర్ రెడ్డి కు పద్మ విభూషణ్ తో పాటుగా దళితాభ్యుదయం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న నేత, ప్రజా సేవలో నిత్యం ఉండే నాయకుడు, ఎంఆర్పీఎస్ వ్యవస్థాపకుడు, మందకృష్ణ మాదిగ కు పద్మశ్రీ పురస్కారం అలానే తెలుగు రాష్ట్రాల్లో పలువురుకి పద్మ అవార్డ్స్ గ్రహీతలకు ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేస్తూ అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షులు తెలిపారు.

## కేటిపిఎస్ -5, 6 దశలలో భారత 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)–** కేటిపిఎస్– 5, 6 దశల పరిపాలనా భవనం ముందు భారత 76 వ గణతంత్ర దినోత్సవాలు ఘనంగా నిర్వహించటం జరిగినది. కేటిపిఎస్– 5,6 దశల చీఫ్ ఇంజనీర్ ఎం .ప్రభాకర్‌రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో చీఫ్ ఇంజనీర్ ప్రభాకర్ రావు, ఎస్ఈ లు టి .సత్యనారయణ , జి .వి. ధర్మారావు, పి.కృష్ణ, డివై .సిసిఏ పి రామా రావు, బి. మొక్షవీర్, ఎస్ పి ఎఫ్ ఏ సి చంద్రశేఖర్, ఆర్ ఐ కిరణ్, ఎఫ్.ఓ యెడ్ల. శ్రీనివాస్ పాల్గొన్నారు. చీఫ్ ఇంజనీర్ ప్రభాకర్ రావు జాతీయ పతాక ఆవిష్కరణ చేసి వందన సమర్పణ చేయటం జరిగినది. ఈ సంధర్భంగా ప్రభాకర్ రావు మాట్లాడుతూ స్వతంత్ర్య సంగ్రామం జరిరిగిన ఆనాటి పరిస్థితులను, భారత రాజ్యాంగ ఆవస్యకతను వివరిస్తూ అమరవీరులను స్మరించుకొని వారికి నివాళులు అర్పించటం జరిగినది. ఎందరో ప్రాణాల త్యాగాలతో జరిగిన సంగ్రామంతో సాధించిన స్వతంత్ర్య భారతాన్ని రాజ్యాంగ స్పూర్తితొ మనమందరం కలసి ఇంకా ఎంతో కష్టపడి అభివృధి చేయవలసిన భాధ్యత మనపై వున్నదని గుర్తు చేసారు. అలాగే స్వతంత్ర్య భారత ఆవిర్భావం తరువాత భారత దేశం గణనీయమైన అభివృధిని సాధించి ప్రపంచంలో ఎంతో పేరు ఘడించటం జరిగినదని కొనియాడారు. అలాగే మన ఇంజనీర్లు, కార్మికులు ఆర్టిసన్ లు కష్టపడి సంస్థ అభివృధికి పాటుపడాలని ఆకంక్షించారు.అలాగే నేటితరం వారు ఎన్నో అంశాలలో శ్రమించి భారత దేశ అభ్యున్నతిలో పాలుపంచుకొనటమే అమరవీరులకు ఇచ్చే ఘన నివాళి అని ఆకాంక్షిచారు.ఈ కార్యక్రంలో కేటిపిఎస్ 5, 6 దశల ఇంజనీర్లు, కార్మికులు, ఆర్టిసన్ లు, మహిళా ఉద్యోగులు, అకౌంట్స్ స్టాఫ్, ఎస్ పిఎఫ్ స్టాఫ్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## లౌకిక వ్యవస్థను కాలరాస్తున్న పాలకులు..

### సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం.

### సిపిఐ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా 76వ గణతంత్ర వేడుకలు.



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** దేశంలో లౌకిక వ్యవస్థను నేటి పాలకులు కాలరాస్తున్నారని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం అన్నారు. సిపిఐ, ఏఐటియుసి కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరిగాయి. పాల్వంచ పట్టణం పరిధిలోని భవన నిర్మాణ కార్మికులు, పెయింటర్ సంఘం, కార్పెంటర్స్ సంఘం చంద్ర రాజేశ్వరరావు భవన్ వద్ద ఏర్పాటు చేసిన జాతీయ జెండాలను విశ్వనాథం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ మేధావి బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచిస్తే ఈ రాజ్యాంగాన్ని నేటి పాలకులు తుంగలో తొక్కి కులాల మధ్య చిచ్చు రేపుతూ రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని విమర్శించారు. దేశంలో ఎవరు అధికారంలోకి వచ్చిన రాజ్యాంగానికి కట్టుబడి పరిపాలన సాగించాలన్నారు. స్వపరిపాలన లక్ష్యంతో సాధించుకున్న స్వాతంత్యాన్ని అర్ధవంతం చేస్పుక్తునేందుకు, భిన్నంత్వంలో ఏకత్వం అనే లక్ష్యాన్ని సాధించేందుకు ప్రత్యేక రాజ్యాంగాన్ని రూపొందించుకున్నామన్నారు. డాక్టర్ బిఆర్. అంబేద్కర్ కృషి వల్లే ప్రపంచ దేశాల్లో భారత దేశ సార్వభౌమత్వానికి ఎంతో ప్రాముఖ్యత ఏర్పడిందని, దేశం ఏటేటా అన్ని రంగాల్లో అభివద్ధి చెందేలా పాలకులు పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, డీ సుధాకర్, వీ పద్మజ, ప్రజాసంఘాలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అధికారిగా అవార్డు అందుకున్న ఎంపీడీవో అశోక్



**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)–** ఉత్తమ సేవలు కనబరిచిన అధికారులకు అందించే ఉత్తమ సేవా పురస్కారలో భాగంగా చంద్రుగొండ మండల ప్రజా పరిషత్ అధికారి ఎంపీడీవో బయ్యారం అశోక్, ఉత్తమ ఎంప్లాయ్ అవార్డు దక్కింది. ఈ అవార్డును ఆదివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ చేతులమీదుగా అందుకున్నారు. ఎంపీడీవో తో పాటు చంద్రగొండ ఫారెస్ట్ రేంజ్ అధికారి సిహెచ్ ఎల్లయ్య, ఉత్తమ సూపర్డెంట్ గా ఎన్.సి.హెచ్ నరసింహారావు, ఉత్తమ సూపర్వైజర్ గా రఘు, ఉత్తమ బిఎల్వోలుగా చంద్రుగొండ పోలింగ్ బూత్ నెంబర్ 53 మీనాక్షి, పోకల గూడెం పోలింగ్ బూత్ నెంబర్ 45 ఉమారాణి, ఉత్తమ ఎంప్లాయిస్ గా అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డు అందుకున్న అధికారులు మాట్లాడుతూ.. మండలంలో ఉన్న వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, సహకారంతో పాటు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రోత్భలంతో మండల ప్రజలకు ఉత్తమ సేవలను అందించడం జరిగిందన్నారు. ఆ సేవలకు గాను మాకు ఉత్తమ అవార్డులు రావటం జరిగిందన్నారు ఇదే స్పూర్తితో తమ విధులను నిర్వహిస్తామని తెలిపారు.

## టికెట్ ఎవరు ఇచ్చినా గెలుస్తా – కౌన్సిలర్ తార లాలు



**ఇల్లందు టౌన్ సూర్య (మేజర్ న్యూస్)–** టికెట్ ఎవరు ఇచ్చిన తానే గెలుస్తానని ఇల్లందు మున్సిపల్ పట్టణ పరిధిలోని చివరి వార్డు అయిన 24 వ వార్డు కౌన్సిలర్ వాంకుడు తారా లాలు ధీమాను వ్యక్తం చేశారు. ఆదివారం సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ 24 వ వార్డులో తాను చేసిన పనులే తనను గెలిపిస్తాయని ఆమె తెలిపారు. ఇటీవల ఇల్లందుకు వచ్చిన రాష్ట్ర రెవెన్యూ శాఖ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన 24వ వార్డులో కోటి 43 లక్షలతో ప్రైమరీ హెల్త్ కేర్ ఆస్పత్రి ని శంకుస్థాపన చేశారని తెలిపారు. మండలంలోని రొంపేడు, కొమరారం, పోలారం, మాణిక్యారం, మర్రిగూడెం గ్రామ పంచాయతీల ప్రజలే కాక 24 , 21, రైటర్ బస్తి వినోబా కాలనీ, గోవింద సెంటర్ సత్యనారాయణ పురం, ఇల్లందులపాడు ప్రజలకు అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. ఇదే కాక తన వార్డులో రూ 1కోటి 70 లక్షలతో స్కిల్ డెవలప్మెంట్ భవనము, రూ 1కోటి 70 లక్షలతొ లేక్వార్క్ నిర్మాణం, సుమారు కోటి రూపాయలతో పార్కులో స్విమ్మింగ్ పూల్ నిర్మాణం, సెంట్రల్ లైటింగ్, తన వార్డులో 36 నూతన కరెంటు పోళ్లు ఏర్పాటు చేయడం, 40 మందికి కళ్యాణ లక్ష్మి ఇప్పించడం, సుమారు 60 మందికి పెన్షన్లు ఇప్పించడం నూతన సైడ్ కాలువల నిర్మాణాలతో పాటు వార్డు మొత్తానికి మిషన్ భగీరథ పైపులు వేయించి నీళ్ల సౌకర్యం కల్పించామన్నారు. బంజారా భవన్ ఏర్పాటు, సింగరేణి గెస్ట్ హౌస్ వెనుక భాగంలో వాటర్ సౌకర్యం గాని వీధిలైట్లు గాని లేకుండా చిమ్మటి చీకట్లు ఆవరించి 40 సంవత్సరాలుగా చీకట్లో మగ్గిన ప్రాంతాన్ని నూతన పోల్స్ విద్యుత్ లైట్లు ఏర్పాటు చేశామని, మిషన్ భగీరథ వాటర్ తో నీటి సౌకర్యం అందించామని తెలిపారు. తదితర అభివృద్ధి పనులను ఎమ్మెల్యే కోరం కనకయ్య,మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే హరిప్రియ సహాయ సహకారాలతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.



## ప్రజాఫ్రంట్ ఉమ్మడి ఖమ్మం జిల్లా 4వ మహాసభలను జయప్రదం చేయండి

### రాష్ట్ర కో కన్వీనర్ మెంతన సంజీవరావు



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) –** తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఉమ్మడి ఖమ్మం జిల్లా నాలుగవ మహాసభను జయప్రదం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కో కన్వీనర్ మెంతన సంజీవరావు విజ్ఞప్తి చేశారు.ఇల్లందు బస్టాండ్ సెంటర్లోనీ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం సంజీవరావు ఆధ్వర్యంలో జిల్లా మహాసభకు సంబంధించి కరపత్రాల ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కో కన్వీనర్ మెంతన సంజీవరావు మాట్లాడుతూ ప్రజాస్వామ్య తెలంగాణ రాష్ట్రాన్ని లక్ష్యంగా చేసుకొని ప్రభుత్వంతో, పాలకవర్గాలతో, ప్రాతినిధ్యం వహించే అధికార రాజకీయ వ్యవస్థతో దానికి వెన్నుదన్నుగా నిలుస్తున్న సామ్రాజ్యవాదం– ఫాసిజాలతో మునుపటి కంటే మరింత చైతన్యంతో త్యాగాలకు సిద్ధమై ఐక్యంగా పోరాటం చేయాలన్నారు. ఈ లక్ష్యంతో, విధానాలతో ఏకీభవించే అన్ని ప్రజాస్వామిక శక్తులతో కలిసి పోరాటాన్ని తెలంగాణ ప్రజాఫ్రంట్ (టి.పి.ఎఫ్.) ముందుకు తీసుకువెళ్ళేలా కృషి చేస్తుందన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా 4వ మహాసభలు దోహదపడతాయని భావిస్తున్నామన్నారు. ప్రజాస్వామిక తెలంగాణ సాధించడం ప్రజల తక్షణావసరంగా భావించి ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు, బుద్ధిజీవులు ముందుకు రావాలన్నారు. తెలంగాణను ప్రజాస్వామిక తెలంగాణగా నిర్మించుకోవడానికి మరోధపా ఉద్యమించక తప్పదన్నారు. ఈ క్రమంలో ఫిబ్రవరి 2న ఖమ్మం జిల్లా కేంద్రంలో జరిగే తెలంగాణ ప్రజాఫ్రంట్ ఉమ్మడి ఖమ్మం జిల్లా 4వ మహాసభలకు వక్తలుగా కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ప్రొ? ఖాసీం, ప్రిన్సిపాల్, ఆర్ట్స్ కాలేజ్ ఉస్మానియా యూనివర్శిటీ,ప్రొ? గడ్డం లక్ష్మణ్, రాష్ట్ర అధ్యక్షులు పౌరహక్కుల సంఘం,రాచమోని నాగభూషణ్, టీపీఎఫ్ రాష్ట్ర కన్వీనర్,మెంతెన సంజీవరావు, టీపీఎఫ్ రాష్ట్ర కో–కన్వీనర్,మచ్చా విద్యాసాగర్ రావు, టీపీఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు దండెం జాన్, ప్రజాకళా మండలి ( పికేయం) రాష్ట్ర అధ్యక్షులు.గుంపిడి వెంకటేశ్వర్లు, తుడుందెబ్బ, రాష్ట్ర ఉపాధ్యక్షులు,చంద్రమౌళి, కన్వినర్ దేశభక్త ప్రజాతంత్ర ఉద్యమం (పిడిఎం ) కాకి భాస్కర్, స్పర్శ అధ్యయన వేదిక కన్వినర్. మేకల సుగుణారావు, ప్రముఖ న్యాయవాది బెజ్జంకి ప్రభాకరాచారి, టీపీఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి. తేల్లూరి వెంకట్, రాజకీయ ఖైదీల విడుదల కమిటి తదితరులు ,వక్తలు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ పూలే యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎట్టి ప్రశాంత్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకులు రామటెంకి అశోక్, లక్ష్మినారాయణ, పుష్పరాజు, చంద్రయ్య, ముత్యం, తదితరులు పాల్గొన్నారు.

## నవభారత్ కాలనీలో భారీ దొంగతనం





### నిరంతరం సెక్యూరిటీ నిఘా ఉండే కాలనీ

### చోరీ జరగటం చర్చనీయాంశమైన తీరు.

**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)–** పాల్వంచ పట్టణ పరిధిలోని నవభారత్ కర్మాగారానికి సంబంధించిన ఉద్యోగులుండే నవ నగర్ కాలనీలో భారీ దొంగతనం జరిగింది. మనుషులు లేకుండా తాళాలు వేసి ఉన్న ఇళ్ళనే లక్ష్యంగా దొంగలు కట్టుదిట్టమైన భద్రత ఉన్నా గాని చోరీ జరగటం పెద్ద చర్చనీయాంశంగా మారింది. శనివారం అర్ధరాత్రి కాలనీలోకి చొరబడి శాఖ తాళాలు వేసి ఉన్న ఎనిమిది ఇళ్ళలో చోరీకి పాల్పడిన తీరు సంచలనం సృష్టించింది. 8 ఇళ్లలో సుమారుగా 50 తులాల బంగారు ఆభరణాలు, రూ 5 లక్షల విలువైన నగదు దొంగిలించడం జరిగింది. ఇళ్ల ప్రక్కన ఉన్న పొరుగువారు కట్టర్ తో తాళాలు కట్ చేసిన విషయాన్ని గమనించి ఇంటి యజమానులకు, సెక్యూరిటీ సిబ్బందికి సమాచారం అందించారు. వెంటనే యాజమాన్యం పోలీసులకు సమాచారం ఇవ్వటంతో పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు రంగంలోకి దిగారు. దర్యాప్తు సాగిస్తున్నారు.. మరిన్ని ఆధారాల కోసం సేకరించే పనిలో నిమగ్నమయ్యారు. దర్యాప్తు పూర్తయితే మరికొన్ని విషయాలు తెలిసే అవకాశం ఉంది. ఒకేసారి ఎనిమిది ఇళ్ళలో దొంగతనంతో జరగడంతో నవభారత్ కాలనీ ఉలిక్కిపడింది. పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో క్లూస్ టీం,డాగ్ స్క్వాడ్ సహకారంతో పోలీసులు దర్యాప్తు సాగిస్తున్నారు.

# మండల వ్యాప్తంగా ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)–** మండల వ్యాప్తంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో, వివిధ రాజకీయ పార్టీల దిమ్మెల వద్ద, ఆటో యూనియన్ కార్మికులు, జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. రెవిన్యూ కార్యాలయంలో తహశీల్దార్ బి సంధ్యారాణి, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బయ్యారం అశోక్, పోలీస్ స్టేషన్ లో ఎస్సై శివరామకృష్ణ, మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో జి వినయ్, విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏఈ ఎంఎల్ నరసింహారావు, పశు వైద్యశాలలో సంతోష్ కుమార్, మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ వెంకట ప్రకాష్, ఐసిడిఓ కార్యాలయంలో సిడిపిఓ సలోమి, చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎండి వాజిద్, బిఆర్ఎస్ దిమ్మె వద్ద ధారా వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ దిమ్మె వద్ద దారం గోవిందరెడ్డి, బిజెపి దిమ్మె వద్ద నల్లమోతు రఘుపతిరావు, టిడిపి దిమ్మె వద్ద వారాధి సత్యనారాయణ, బీఎస్పీ పార్టీ దిమ్మె వద్ద ఇనుముల పిచ్చయ్య, జూలూరుపాడు, కొత్తగూడెం, వియ్యంబంజర ఆటో అడ్డాల వద్ద అడ్డ ప్రెసిడెంట్లు, జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ఆటో డ్రైవర్ కం ఓనర్స్, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్నికల్లో చెప్పిన ప్రతి హామీని అమలు చేస్తున్నాం

**అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందించడమే నా లక్ష్యం**

**ప్రతిపక్షంలో ఉన్న బిఆర్ఎస్ పది సంవత్సరాల్లో ప్రజలకు ఏం చేసింది**

**ఎమ్మెల్యే జారే ఆదినారాయణ**

**జాబితాల పేర్లు రాని వాళ్ళు ఆందోళన చెందకండి మళ్లీ దరఖాస్తు చేసుకోండి**

**అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందించడమే లక్ష్యం**

**జిల్లా అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్**




**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)–** ఎన్నికల్లో చెప్పిన విధంగానే ప్రతి హామీని అమలు చేసుకుంటూ వస్తున్నామని. అందులో భాగంగానే గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని. ప్రతిష్టాత్మకంగా నాలుగు పథకాలను ఒకే రోజు ప్రారంభించుకోవడం జరిగిందని అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ అన్నారు. ఆదివారం చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామంలో ప్రజాపాలన పథకాల ప్రారంభోత్సవం, పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసనసభ్యులు జారే ఆదినారాయణ పాల్గొని అర్హులైన లబ్ధిదారులందరికీ మంజూరు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మెనూ పేస్టోలో పొందుపరిచిన విధంగా అన్ని పథకాలను అమలు చేసుకుంటూ వస్తున్నామన్నారు. అందులో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఇనుముల రేవంత్ రెడ్డి సూచనల మేరకు పైలెట్ ప్రాజెక్టు కింద ఐదు మండలాల్లో మండలానికి ఒక గ్రామ పంచాయతీ చొప్పున ఐదు గ్రామపంచాయతీలను పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి ఆ గ్రామంలో ఉన్న అర్హులందరికీ మంజూరు పత్రాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే ప్రతి గ్రామపంచాయతీలో అర్హుల అందరిని ఒకేసారి గుర్తించి సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 105 గ్రామపంచాయతీలు ఉండగా ఐదు గ్రామపంచాయతీలను ఎంపిక చేయటం జరిగిందన్నారు. ఇదే రీతిలో అన్ని గ్రామ పంచాయతీల్లో కూడా అధికారులు పర్యటించి అర్హులను గుర్తించి వారికి కూడా మంజూరు పత్రాలు ఇవ్వటం జరుగుతుందన్నారు. ఒకవేళ ఎవరికైనా లిస్టులో పేరు రాకుంటే వెంటనే తన దృష్టికి తీసుకువస్తే మరుక్షణం కూడా ఆలోచించకుండా అర్హులు అయితే వెంటనే అతనికి కూడా మంజూరు పత్రం ఇవ్వడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈరోజు బెండలపాడు గ్రామంలో 672 మందికి రైతు భరోసా, 246 మందికి ఇందిరమ్మ ఇళ్ళు, 144 మందికి కొత్త రేషన్ కార్డులు, 56 మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కు చెందిన మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేయడం జరిగింది అన్నారు. ప్రభుత్వ పథకాల పంపిణీ కార్యక్రమం నియోజకవర్గ వ్యాప్తంగా పండుగ వాతావరణం జరుగుతుంటే అది జీర్ణించుకోలేని ప్రతిపక్ష బిఆర్ఎస్, పార్టీ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. గత పది సంవత్సరాల మీరు ప్రజలకు ఏం చేశారని ప్రశ్నించారు. ఇకపై ప్రభుత్వంపై పథకాలపై తప్పుడు ప్రచారాలు చేస్తే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. మేము కూడా ఏ విధంగా సమాధానం చెప్తామో త్వరలో తెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, మండల స్పెషల్ ఆఫీసర్ సంజీవరావు, హౌసింగ్ పీడీ, తహశీల్దార్ బి సంధ్యారాణి, ఎంపీడీవో బయ్యారపు అశోక్, జిల్లా దిశా కమిటీ సభ్యులు బొర్రా సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దారం గోవిందరెడ్డి, అంకిరెడ్డి కృష్ణారెడ్డి మాలోత్ బోజ్యానాయక్ ఫజల్ బక్షి, తుమ్మలపల్లి సురేష్, నల్లమోతు రమణ, సారేపల్లి శేఖర్, ఎస్డి రసూల్, సంకా శంకర్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# 11వ వార్డులో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)–** మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు వనందాసు గడ్డ కేంద్రంలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవాన్ని గిరిజన జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ కౌన్సిలర్ గోబ్రియ నాయక్ పాల్గొని జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం యూత్ కాంగ్రెస్ నాయకుడు రాజ్ కుమార్ మాట్లాడారు. రెండు శతాబ్దాల ఆంగ్లేయుల కబంధ హస్తాల నుండి దేశానికి 1947 ఆగస్టు 15న స్వతంత్రం సిద్ధించిందన్నారు. అనంతరం దేశానికి ప్రత్యేక రాజ్యాంగం కావాలని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నేతృత్వంలో రాజ్యాంగ రచన కమిటీ రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులపాటు శ్రమించి గొప్ప రాజ్యాంగాన్ని నిర్మించిందన్నారు. ఈ రాజ్యాంగాన్ని 1949 నవంబర్ 26న ఆమోదించారని గుర్తు చేశారు. ఆ తర్వాత 1950 జనవరి 26న రాజ్యాంగాన్ని అమలు చేశారని పేర్కొన్నారు. రాజ్యాంగ స్ఫూర్తితో నేటి యువత హక్కుల కోసం పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు పెద్దలు బానోత్ హర్జ నాయక్, బానోత్ సామ నాయక్, బానోత్ బాలు నాయక్ , గూగులోత్ శంకర్ నాయక్, మంగ్యా, ఇస్లావత్ తులిసియా, భూక్యా కృష్ణ సేవాలాల్ సేన జిల్లా ఉపాధ్యక్షుడు బానోత్ శ్రీనివాస్ నాయక్, బానోత్ పూర్ణచందర్, గుగులోత్ భాస్కర్ నాయక్, గుగులోత్ సీతయ్య నాయక్ , అజ్మీర పూర్ణ నాయక్ , గుగులోత్ బిక్కులాల్ నాయక్ , బానోత్ మోహన్, భూక్య హరి,బానోత్ వంశీ, అంగోత్ హరి,బానోత్ కమల,బానోత్ విజయ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–** మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఇమ్మానియేల్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సత్యనారాయణ,గుండాల పోలీస్ స్టేషన్లో ఎస్సై రాజమౌళి,గుండాల ప్రాథమిక వైద్యశాలలో వైద్యులు మనీష్ రెడ్డి, ప్రాథమిక సహకార పరపతి సంఘం (పిఏసిఎస్) కార్యాలయంలో చైర్మన్ గొగ్గల రామయ్య, గురుకుల కళాశాల, పాఠశాలలో ప్రిన్సిపల్ సత్యనారాయణ, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ కృష్ణయ్య, ప్రగతి విద్యాలయంలో కరస్పాండెంట్ తాటిపల్లి సత్యం మువ్వన్నెల జెండాను ఎగరవేశారు. వీరితోపాటు వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా శాఖ అధికారులు జెండా ఆవిష్కరణ చేశారు.

# జడ్పియస్ఎస్ పాఠశాలలో ఘనంగా గణతంత్ర వేడుకలు



**పినపాక సూర్య (మేజర్ న్యూస్)** మండలపరిధిలోని జానంపేటజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలో మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జాతీయ పతాకాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు విచ్చేసిన గ్రామ పెద్దలకు, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.



విద్యార్థులు క్రమశిక్షణతో ఉండాలని విద్యార్థి వ్యవస్థ చెడు దోవ పట్టకుండా ఉపాధ్యాయులతో పాటు యువత కూడా సహకరించాలన్నారు. గత సంవత్సరం పదవ తరగతి 100% విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి జానంపేట పాఠశాలకు మండలంలో రెండవ స్థానం సాధించిందన్నారు.గత పదవ తరగతి పరీక్షల్లో ఇంగ్లీషులో వంద మార్కులు సాధించిన భూపతిరావుపేట గ్రామానికి చెందిన బొల్లి శ్రావణికి ఇంగ్లీష్ మాస్టర్ కేశవరావు రూ 1 వెయ్యి నగదు బహుమతి అందించారు. ఈ సంవత్సరం 10వ తరగతి పరీక్షల్లో విద్యార్థులకు 100% ఉత్తీర్ణత సాధించి మన జానంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మండలంలో మొదటి స్థానం సాధించాలని విద్యార్థులకు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి గ్రామస్తులు సహాయ సహకారాలు అందించాలని అన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో పొందిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సి. ఆర్. పి ముకేష్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, వివో, గ్రామస్తులు, యువత, విద్యార్థిని తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుక

**వేడుకలో భరతమాత వేషధారణతో ఆకట్టుకున్న కార్తిక**



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండల కేంద్రంలోని పెండ్యాల భాగ్యమ్మ మెమోరియల్ ప్రాథమిక పాఠశాలలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.పాఠశాల ప్రధానోపాధ్యాయులు నేతాజీ మువ్వన్నెల జెండాను ఎగురవేశారు.గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా పాఠశాల విద్యార్థులను నాటి స్వాతంత్రం కొరకు పోరాడిన యోధుల రూపాలలో అలంకరణలతో ముస్తాబై పాఠశాలకు వచ్చారు.భరతమాత వేషధారణలో మోదుగు కార్తిక ఆకట్టుకుంది.విద్యార్థులు వివిధ వేషధారణలో గణతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొని స్వాతంత్ర గీతలకు నృత్యాలు చేశారు.ఈ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉత్తమ మండల అభివృద్ధి అధికారిగా కరుణాకర్ రెడ్డి

## కలెక్టర్ జితేష్ వి పాటిల్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం



**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)–** జూలూరుపాడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవోగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న దగ్గుల కరుణాకర్ రెడ్డి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. జూలూరుపాడు మండలన్ని అభివృద్ధి పరచడంలో కరుణాకర్ రెడ్డి కీలకంగా పని చేశారు.కరుణాకర్ రెడ్డి మండల పరిధిలోని 24 గ్రామపంచాయతీలో జరుగుతున్న అభివృద్ధి,పారిశుద్ధ్య పనులను నిత్యం క్షేత్రస్థాయిలో వెళ్లి పరిశీలిస్తూ అధికారులకు పలు సూచనలు చేస్తుంటారు.వర్షాకాలంలో అధిక వర్షాలకు వరదలు రావడంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయిన సమయంలో ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తూ,వాగులు వంతెనల వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగ కుండా ముందస్తుగా రాకపోకలు నిలిపివేయడం, తమ సిబ్బందిని అప్రమత్తం చేసి ఎలాం టి ప్రాణనష్టం జరగకుండా చేయడంలో కరుణాకర్ రెడ్డి సఫలీకృతులయ్యారు. మండల పరిధిలోని గ్రామాల్లో ప్రజలకు సమస్యలను పరిగణంలోకి తీసుకొని వాటిని సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకున్నారు.మండలాన్ని అభివృద్ధి పరచడం,పలు అంశాల లో గుర్తించిన జిల్లా కలెక్టర్ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఉత్తమ మండల అభివృద్ధి అధికారి ప్రశంసా పత్రాన్ని అందచేశారు.కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రంఅందుకున్న కరుణాకర్ రెడ్డిని పలువురు అభినందనలు తెలిపారు.

# ప్రభుత్వ 4 పథకాలను లాంఛనంగా ప్రారంభించిన అధికారులు

## పాల్గొన్న మండల ప్రత్యేక అధికారి రుక్మిణీదేవి



**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)–** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,కొత్త రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ప్రారంభోత్సవ కార్యక్రమం మండలంలోని అనంతారం గ్రామంలో అధికారులు లాంఛనంగా ప్రారంభించారు.మండలంలోని అనంతరం గ్రామాన్ని కలెక్టర్ పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశారు.ఆదివారం జరిగిన ప్రభుత్వ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి, జూలూరుపాడు మండల ప్రత్యేక అధికారి రుక్మిణి దేవి హాజరయ్యారు.నాలుగు ప్రజా సంక్షేమ పథకాలను ఉద్దేశించి రుక్మిణి దేవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా,కొత్త రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మంజూరు ప్రక్రియ నిరంతరమైనదని తెలిపారు. జాబితాలో పేర్లు నమోదు కాని వారు నిరాశ చెందవద్దని,ప్రజా పాలన గ్రామసభల్లో అధికారులు స్వీకరించిన దరఖాస్తులను అప్లోడ్ చేసి అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా చూస్తామన్నారు.ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నాలుగు పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరినీ భాగస్వాములు చేయాలని ప్రభుత్వం సంకల్పించిందన్నారు. తహశీల్దార్ స్వాతి బిందు మాట్లాడుతూ గ్రామంలో 43 మంది లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందన్నారు.రేషన్ కార్డుల్లో కుటుంబ సభ్యులకు పేర్లను చేర్చడం జరుగుతుందని గ్రామ ప్రజలకు తెలిపారు. వ్యవసాయ అధికారి దీపక్ ఆనంద్ మాట్లాడుతూ అనంతారం గ్రామం రైతుల భూములు కాకర్ల రెవెన్యూ పరిధిలోకి వస్తాయని,పట్టాదారు పాసుపుస్తకం కలిగిన రైతులు భూములు 4213 ఎకరాలకు 2 కోట్ల 52 లక్షల 28 వేల రూపాయలు వారి ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని, ఆర్ఓఎఫ్ ఆర్ పట్టాలు కలిగిన 123 మందికి 22 లక్షల 32 వేల రూపాయలు రైతు భరోసా పథకంలో రైతుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందన్నారు.అనంతరం అధికారులు లబ్ధిదారులకు 4 పథకాలకు సంబంధించిన మంజూరు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ తులసిరామ్,ఏపిఓ రవి కుమార్,ఏపిఎం సత్యనారాయణ రాజు,జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంగీలాల్ నాయక్,వెంగన్నపాలెం ఎంపీటీసీ మధుసూదన్ రావు,వేల్పుల నరసింహారావు,లచ్చు నాయక్, హత్తిరామ్,మాజీ ఎంపీపీ లాలు నాయక్,కొర్స రమేష్,ఉసికల వెంకటేశ్వర్లు,మిరియాల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)–** మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కోనేరు సత్యనారాయణ (చిన్ని), టీపీసీసీ సభ్యులు నాగ సీతారాములు, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, ఆళ్ల మురళి, తూము చౌదరి, పెదబాబు, తదితరులు మాట్లాడుతు నియోజకవర్గ ప్రజలందరికీ 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం మనం ఇప్పటికీ అమలు చేస్తున్నాము అంటే ఆయన ఎంతో శ్రమించి పటిష్టంగా ప్రణాళికా బద్ధంగా రూపొందించారని కొనియాడారు. ఎన్నో పోరాటాలు, ఎంతో మంది త్యాగమూర్తుల వీరోచిత పోరాట పటిమతో బ్రిటిష్ పాలన నుండి భారతదేశానికి విముక్తి లభించిందని ఆ స్వతంత్ర పోరాటంలో పోరాడిన మహానుభావులను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. రాజ్యాంగంపై అందరికీ అవగాహన కల్పించి, మన కర్తవ్యాన్ని నిర్వహించినప్పుడే మన దేశాన్ని ప్రపంచంలో మేటి దేశంగా తీర్చిదిద్దగలమని, ఇందిరమ్మ రాజ్యంలో పేదరికం, నిరుద్యోగ సమస్యల పరిష్కారానికి ఇందిరమ్మ రాజ్యం అవిశ్రాంతంగా కృషి చేస్తుందన్నారు. నేటి నుండి అమలు కానున్న 4 సంక్షేమ పథకాలు పేదలకు అందేలా చూడన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్, కౌన్సిలర్ రైల్వే బోర్డు సభ్యులు వై శ్రీనివాసరెడ్డి, తలుగు అనిల్, జయంతి మసూద్, మైనారిటీ జిల్లా కార్యదర్శి గౌస్ పాషా, నాయకులు బాలిశెట్టి సుందర్ రాజ్, మసూద్, రావి రాంబాబు, పూనెం శ్రీనివాస్, బాల పాసి, యూత్ కాంగ్రెస్ కొత్తగూడెం నియోజకవర్గం ప్రెసిడెంట్ పాల సత్యనారాయణ రెడ్డి, జిల్లా జనరల్ సక్రెటరీలు గులాం మతిన్, కుంచం వెంకటేష్, పల్లి ప్రణయ్, తాటి పవన్, కసనబోయిన రామూర్తి, (రాము) కొత్తగూడెం టౌన్ ప్రెసిడెంట్ మద్దెల జయ సూర్య, టౌన్ వైస్ ప్రెసిడెంట్ అల్లెపు రాజు, సాయి ప్రకాష్, నర్సింగ్ పాసి, సుజాతనగర్ మండల అధ్యక్షులు శ్రీకాంత్, పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





**లక్ష్మీదేవపల్లి, సూర్య (మేజర్లో న్యూస్)–** మండలపరిధిలో బీజేపీ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.దీనిలో భాగంగా బీజేపీ మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ వృద్ధురాలు రావుల శివమ్మ చేతుల మీదుగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి జీవీకే మనోహర్ , భాజపా నేతలు హాజరైయ్యారు. అనంతరం గాంధీ నాయక్ మాట్లాడుతూ అభివృద్ధి ఫలాలు ప్రతి ఒక్కరికీ అందాలనే దిశగా ప్రధాని మోదీ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. 'సబ్? కా సాత్?.. సబ్? కా వికాస్?.. సబ్? కా విశ్వాస్' అనే నినాదంతో కేంద్ర సర్కారు ముందుకెళ్తోందని తెలిపారు. తెలంగాణలో రాజ్యాంగాన్ని అపహాస్యం చేసే విధంగా ప్రభుత్వ పాలన ఉందని గాంధీ విమర్శించారు. రాష్ట్రంలో అబద్ధపు పాలన నడుస్తోందని ఆరోపించారు. జిల్లా ఎన్నికల అధికారి జీవీకే మనోహర్ మాట్లాడుతూ అంబేడ్కర్? ఆశయాలను ఇప్పటికీ సాధించలేకపోయామని మోదీ నాయకత్వంలో వారి ఆశయాలు, లక్ష్యాల సాధన కోసం పని చేస్తున్నామని అన్నారు.ఈ దేశంలో అవినీతి రాజకీయాలు విలయతాండవం చేస్తున్నాయని తెలిపారు. అన్ని వర్గాలకు న్యాయం చేయాలనేదే మోదీ నాయకత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రతిపక్షాలు చేస్తున్న అసత్యాలను, అబద్ధాలను తిప్పికొట్టాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో. జల్లారపు శ్రీనివాసరావు, నరేంద్రబాబు, ఉపేందర్ రెడ్డి, రావుల రాము, నవీన్, రమేష్, అరుణ, శ్రీలత, గోవింద చారి, రమేష్, శ్రీకాంత్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# పథకాల అమలులో పైలట్ ప్రాజెక్టుగా సోంపల్లి గ్రామం..

## ఇచ్చిన మాట తప్పకుండా అన్ని సంక్షేమ పథకాలు అమలు

## ప్రజాపాలన పథకాలను ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్)–** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి సంక్షేమ పథకాలు అమలులో మండలంలో సోంపల్లి గ్రామం పైలట్ ప్రాజెక్టుగా తీసుకుని అభివృద్ధి చేస్తామని,ఇచ్చిన మాట తప్పకుండా అన్ని సంక్షేమ పథకాలు అమలు ప్రజలకు అందిస్తున్నామని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని సోంపల్లి గ్రామ పంచాయితీలో నిర్వహించిన ప్రజాపాలన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డ్స్, ఇందిరమ్మ ఇల్లు లబ్దిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్యారెంటీల అమలులో భాగంగా నేడు సోంపల్లిలో ప్రారంభించుకోవడం చాలా సంతోషకరమని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కొక్కటిగా అమలు చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్రెడ్డి ఇచ్చిన ప్రతి మాటను సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు అందిస్తున్నారని తెలిపారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లును అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. సుమారు 150 మందికి ఇందిరమ్మ ఇల్లు, 44 మందికి కొత్త రేషన్ కార్డులు, సోంపల్లి గ్రామపంచాయతీలో అమలు ఇంకా అరవత కలిగిన వారు ఉంటే వెంటనే మంజూరు బంజర నుండి సోంపల్లి గ్రామానికి ఉన్నటువంటి బీటీ రోడ్డు మళ్లీ వేయిస్తానన్నామన్నారు. పథకాలు అమలు విషయంలో దళారులుగా ఎవరైనా లబ్ధిదారుల నుండి ఒక్క రూపాయి వసూలు చేసిన అట్టి వారిపై చర్యలు గత ప్రభుత్వం లాగా లబ్ధిదారుల నుండి దళాల వ్యవస్థ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉండదని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వర్ రెడ్డి, మండల అభివృద్ధి అధికారి జమలారెడ్డి, తాసిల్దార్ ముజాహిద్, వ్యవసాయ శాఖ అధికారి శంకర్, ఏపీఓ విజయలక్ష్మి, ఎంపీ ఓ సునీల్ కుమార్. సోంపల్లి పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు దుగ్గంపూడి కృష్ణారెడ్డి, పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, భజన సతీష్, భజన ప్రసాద్, సోంపల్లి మాజీ సర్పంచ్ తాటి వీరాంజనేయులు, ఉపసర్పంచ్ సంతోష్ కుమార్, బోరెం సంపత్ కుమార్, పండగ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వం అంటేనే కాంగ్రెస్ ప్రభుత్వం : ఎమ్మెల్యే పాయం

**పినపాక,సూర్య (మేజర్ న్యూస్) –** కాంగ్రెస్ ప్రభుత్వం అందించనున్న 4 ప్రభుత్వ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం మండలంలోని భూపాలపట్నం గ్రామపంచాయతీలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పథకాల మంజూరు కాపీలను ఎమ్మెల్యే పాయం చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, భూమి లేని నిరుపేదలకు ఆత్మీయ భరోసా, రైతులకు పెట్టుబడి సాయం గా రైతు భరోసా అందిస్తోందని.. తద్వారా ప్రతి పథకం సామాన్యులకు చేరువవుతుందని అన్నారు. గత బీ ఆర్ ఎస్ ప్రభుత్వం సామాన్యుడి సంక్షేమ పథకాలు అందించలేకపోయిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుంటే చూసి ఓర్వలేక రాద్ధాంతం చేస్తుందన్నారు. ప్రజలకు మేలు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యమని, పదేళ్లు చేయడం చేతకాక ఇప్పుడు ఒరగబెడతామని బీ ఆర్ ఎస్ నాయకులు మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజల్లో విశ్వాసం



కోల్పోయి, అసహనం తో వ్యవహరిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా భూపాలపట్నం పంచాయతీ లో నూతనంగా 40 రేషన్ కార్డులు, 64 మంది పేదలకు ఇందిరమ్మ ఇల్లు, 19 మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, 41 మంది రైతులకు రైతు భరోసా మంజూరు పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో భద్రాచలం ఆర్డీఓ దామోదర్ రావు, మండల ప్రత్యేక అధికారి ఏడీఏబీ తాతారావు, తహశీల్దార్ నరేష్ ఎంపిడిఓ రామకృష్ణ, ఎంపిఓ వెంకటేశ్వర రావు ,డీటీ సమ్మయ్య, కే బాలకృష్ణ, ఏ ఓ వెంకటేశ్వర్లు, ఏపీఓ వీరభద్రస్వామి కార్యదర్శులు, తదితరుల పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన రేగా కాంతారావు

**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్) –** కొత్తగూడెం రైటర్ బస్తీ ఎల్ఐసి ఆఫీస్ పక్కన ఉన్న బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో 76వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పినపాక మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. పార్టీ కార్యాలయ ఆవరణలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలవేసి జై తెలంగాణ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం ఫలితంగానే నేడు వెనుకబడిన వర్గాల



వారు చట్టసభలలో, రాజకీయాలలో, ఉద్యోగాలలో ఉన్నత స్థాయికి చేరగలుగుతున్నారన్నారు. భారత గణతంత్ర దినోత్సవ సందర్భంగా స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి ప్రజాస్వామ్య భారతదేశం ఒకే తాటిపై నిలిచిందంటే అది రాజ్యాంగం వల్లే సాధ్యమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, జిల్లా పార్టీ నాయకులు సంకుబాపన అనుదీప్, మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్, లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, లక్కినేని సురేందర్, తొగరు రాజశేఖర్, టీబీజీకేఎస్ నాయకులు కాపు కృష్ణ, కాంపల్లి కనకేష్, చుంచుపల్లి మాజీ ఎంపీపీ బాదావత్ శాంతి, ముత్యాల రాజేష్, సింధు తపస్వి , తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ నాయకులు దాడి





**బిఆర్ఎస్ కార్యకర్తకు పగిలిన తల**

**బిఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకులు మేడ మోహన్ రావు పై కూడా దాడి**

**గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు**

**దాడిని ఖండించిన జిల్లా అధ్యక్షుడు రేగా, మాజీ ఎమ్మెల్యే మెచ్చా**

**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)–** బిఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ నాయకులు చేసిన దాడిలో పలువురికి తీవ్ర గాయాలైన ఘటన చంద్రుగొండ మండలంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు బాధితులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామంలో ఆదివారం ఎమ్మెల్యే పర్యటించి ప్రజా పాలనలో మంజూరైన నాలుగు పథకాలకు సంబంధించిన మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేసి వెళ్లారు. సాయంత్రం నాలుగు గంటల సమయంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు గుంపెన సొసైటీ మాజీ చైర్మన్ మేడా మోహన్ ఎంపీడీవో కు ఫోన్ చేసి ఎక్కడ ఉన్నారని అడిగారు. ఎంపీడీవో బెండలపాడు గ్రామపంచాయతీలో ఉన్నానని తెలపడంతో మేడ మోహన్రావు గ్రామపంచాయతీకి చేరుకొని ఎంపీడీవోతో మాట్లాడుతుండగా.. కాంగ్రెస్ పార్టీకి చెందిన కొంతమంది నాయకులు విచక్షణ రహితంగా మోహన్ రావు పై దాడి చేసి కొట్టారు. దీనిని చూసి అడ్డుకోబోయిన బిఆర్ఎస్ కార్యకర్త పోడియం రవి ని విచక్షణారహితంగా తలపై కొట్టడంతో తల పగిలింది. ఇరువురు ఒక్కసారిగా కేకలు వేయడంతో అక్కడే ఉన్న గ్రామస్తులు అందరూ వచ్చేసరికి దాడి చేసిన కాంగ్రెస్ నాయకులు అక్కడి నుంచి పారిపోయారు. జిల్లా నాయకుడు పై దాడి జరిగిన విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకులు భారీగా బెండలపాడు చేరుకోవడంతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.. బిఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు, అందరూ కలిసి దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని పంచాయతీ కార్యాలయం ముందు నిరసనకు దిగారు. గ్రామంలో జరిగిన ఘర్షణ విషయం తెలుసుకున్న ఎస్సై శివరామకృష్ణ ఘటనా స్థలానికి చేరుకొని గాయపడ్డ వ్యక్తిని ఆస్పత్రికి తరలించారు. అనంతరం బిఆర్ఎస్ నాయకులు సముదాయించి నిరసన విరమింపజేశారు. అనంతరం బిఆర్ఎస్ నాయకులు పోలీస్ స్టేషన్ కు చేరుకొని దాడి చేసిన వ్యక్తులపై ఫిర్యాదు చేశారు. దోషులను వెంటనే పట్టుకుని కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దాడి జరిగిన విషయం తెలుసుకున్న జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, అశ్వారావుపేట మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. దోషులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.



# కొదుమూరి దయాకర్ రావుకు డాక్టరేట్ ప్రధానం



**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)–** గత 30 సంవత్సరాలుగా సామాజిక రంగంలో విశిష్టమైన సేవలు అందించినందుకు గాను భద్రాద్రి కొత్తగూడెంజిల్లా చంద్రుగొండ మండలం, దామరచర్ల గ్రామానికి చెందిన కోదుమూరి దయాకర్ రావు కు ఫ్రెండ్షిప్ మినిస్ట్రీస్, ఇందిరా ఆర్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో త్యాగరాజ గాన సభలో నిర్వహించిన సభలో డాక్టర్ మాణిక్ ప్రభు, లయన్ శ్రీరామ్ దత్త, ప్రతాప్ భీమవరపు, చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్ ను ప్రధానం చేశారు. కొదుమూరు దయాకర్ రావు రాజకీయ రంగంలో ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సేవ చేస్తూనే, కళా రంగానికి సంబంధించిన కళాకారులను ప్రోత్సహించడానికి తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ నందు ఈసీ మెంబర్ గా ఉండి కళాకారులను ప్రోత్సహిస్తున్నారు. అదేవిధంగా వైశ్యులలోని పేదలకు, పేద విద్యార్థులకు సహాయం చేస్తున్నారు. ఫ్రెండ్షిప్ మినిస్ట్రీస్, ఇందిరా ఆర్ట్ ఫౌండేషన్ నిర్వాహకులు డాక్టర్ ఆలూరు విల్సన్, డాక్టర్ ఎన్ ఇందిర మాట్లాడుతూ సమాజంలో వివిధ రంగాల్లో ఉత్తమ సేవలు అందించే వారిని గుర్తించి వారికి సముచిత ప్రోత్సాహాన్ని అందించడంలో భాగంగా గౌరవ డాక్టరేట్ లను, సేవా అవార్డులను ఇవ్వడం జరుగుతుందన్నారు. గౌరవ డాక్టరేట్, సేవ అవార్డులు పొందిన వారు వారి సేవలను విస్తరించి పేద వారికి సహాయం పడడంలో మరింత కృషి చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో బెస్ట్ సేవా సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు బుక్కా ఈశ్వరయ్య, వెంశెట్టి వెంకటేశ్వర్ రావు, ప్రముఖ సామాజిక కార్యకర్త కోటయ్య, సమాచార హక్కు వికాస సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ యర్రమాద కృష్ణారెడ్డి. వై. హేమలత, తదితరులు పాల్గొన్నారు.

## పేదల కుటుంబాల్లో వెలుగు నింపిన ఇందిరమ్మ గరీబి హటావో పథకాలు

### పూబెల్లిలో ఎమ్మెల్యే కోరం



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వచ్చిన తర్వాత పేదల కష్టాలను తీర్చగలుగుతున్నామని ఇల్లందు శాసనసభ్యులు అన్నారు. ఇల్లందు మండలం పూబల్లి గ్రామంలో ఆదివారం నాడు జరిగిన వివిధ పథకాల ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడారు. ఆనాడు ఇందిరమ్మ హయాంలో రూపొందించిన గరీబి హటావో పథకాన్ని ఆదర్శంగా తీసుకుని రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తున్నదని అన్నారు. రేవంత్ రెడ్డి హయాంలో పేద బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతున్నదని, గత ప్రభుత్వంలో అభివృద్ధి పథకాలకు తిలోదకాలు ఇచ్చి, భజన పరుల స్వార్థ ప్రయోజనాలకు పెద్దపీట వేశారని విమర్శించారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు నిరంతరం కొనసాగుతూనే ఉంటాయని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు రానివారు నిరాశ చెందవద్దని, త్వరలోనే వారు పెట్టుకున్న దరఖాస్తులను పరిశీలించి తగు న్యాయం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బానోతు రాంబాబు, తాసిల్దార్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 4ఇంక్లైన్ లో ఘనంగా 76వ గణతంత్రం దినోత్సవ వేడుకలు



**చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని 4ఇంక్లైన్ ఘనంగా 76వ గణతంత్రం దినోత్సవ వేడుకలు నిర్వహించారు. దీనిలో భాగంగా సెంటర్ లో జాతీయ కొత్తగూడెం మాజీ జడ్పీటీసీ గిడ్ల పరంజ్యోతిరావు జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పరంజ్యోతిరావు మాట్లాడుతూ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఒక్కరు రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా, ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా ముందుకు సాగాలన్నారు,ఈ కార్యక్రమంలో జిల్లా మండల ప్రముఖులు రామంచి శ్రీనివాస్, బొంతు బాబురావు, బానోత్ బిచ్చ,మైల రాజేశ్వరరావు,పెరుమాళ్ళ శ్రీరాములు బోడకల రాజు,ఇల్ల ఆదినారాయణ, గుజ్జా సాయి చందు, మారేపల్లి రాకేష్,వై నాగేందర్,మాద శ్రీకాంత్,బొమ్మిదేని రమేష్,బి బాలాజీ, కె బిక్కి,గుత్తుల వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
సోమవారం 27, జనవరి 2025

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయి



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)-** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందజేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతాయని మండల ప్రత్యేక అధికారి, (డి సి ఓ) కుర్సీద్, తహసిల్దార్ ఇమ్మానియేల్, ఎంపీడీవో సత్యనారాయణ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని లింగగూడెం గ్రామంలో ప్రజా పాలన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు రైతు భరోసా, ఇందిరమ్మఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శ్యాంసుందర్ రెడ్డి, ఏవో వెంకటరమణ, ఏఈఓ లెనిన్, ఇల్లందు మార్కెట్ డైరెక్టర్ ఊకే బుచ్చయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖదీర్, దారా అశోక్, వాజిద్, లింగగూడెం గ్రామపంచాయతీ కార్యదర్శి డేగల రమేష్, వివిధ శాఖల అధికారులు, వివిధ గ్రామ పంచాయతీల కార్యదర్శులు, వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)-** మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఇమ్మానియేల్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సత్యనారాయణ, గుండాల పోలీస్ స్టేషన్లో ఎస్సై రాజమౌళి, గుండాల ప్రాథమిక వైద్యశాలలో వైద్యులు మనీష్ రెడ్డి, ప్రాథమిక సహకార పరపతి సంఘం (పిఏసిఎస్) కార్యాలయంలో చైర్మన్ గొగ్గల రామయ్య, గురుకుల కళాశాల, పాఠశాలలో ప్రిన్సిపల్ సత్యనారాయణ, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ కృష్ణయ్య, ప్రగతి విద్యాలయంలో కరస్పాండెంట్ తాటిపల్లి సత్యం మువ్వన్నెల జెండాను ఎగరవేశారు. వీరితోపాటు వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా శాఖ అధికారులు జెండా ఆవిష్కరణ చేశారు.

## టేకులపల్లిలో 100 మీటర్ల జాతీయ పతాక ర్యాలీ



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** టేకులపల్లి మండల కేంద్రంలో గ్రావిటీ ప్రీమియర్ పాఠశాలలో రిపబ్లిక్ డే సందర్భంగా జాతీయ పతాక ఆవిష్కరణ నిర్వహించి , అనంతరము టేకులపల్లిలో 100 అడుగుల జాతీయ పతాకంతో పాఠశాల విద్యార్థులు ర్యాలీ ఆదివారం పాఠశాల కరస్పాండెంట్ బోడ.పూన్య నాయక్,. ప్రిన్సిపల్. బ్రహ్మచారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ర్యాలీ గ్రావిటీ పాఠశాల నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు కొనసాగింది. అనంతరం మండలంలో పీ హెచ్ డి చేసిన వారిని గుర్తించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర సమరయోధుల త్యాగాలు మరువలేనివి

### ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్

### వడ్డెర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-** దేశ ప్రజలు అనుభవిస్తున్న స్వేచ్ఛ స్వాతంత్రాలు, ఎంతోమంది స్వాతంత్ర సమరయోధుల త్యాగాల ఫలితమేనని కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ అన్నారు. రామవరం లో వడ్డెర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన గణతంత్ర వేడుకలలో ఆయన పాల్గొని జాతీయ జెండాను ఎగరవేశారు. స్వాతంత్ర సమరయోధుల త్యాగాలు మరువలేనివని ఆయన కొనియాడారు. ప్రజలంతా కులమతాలకు అతీతంగా ఐక్యంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. గణతంత్ర వేడుకలలో వడ్డెర సంఘం సభ్యులు సంపత్, మల్లేష్, శంకర్, రాజేష్, సారయ్య, సాగర్, సమ్మయ్య, సురేష్, రాములు, కనకరాజు, సారయ్య, నాయకులు భీముడు ,రుక్మిణి, వాలి, రుక్మిణి నాగేశ్వరావు, కృష్ణారావు, చిలుక రాజయ్య ,పోశం శ్రీనివాస్, కొమరయ్య ,సకినాల సమ్మయ్య ,దబిడి, గురుమూర్తి,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** టేకులపల్లి మండలంలోని వివిధ కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు.మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, బోడు ఎక్స్ రోడ్లో జాతీయ జెండాను ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ఆవిష్కరించారు. ఆవిష్కరించి ప్రజలు అందరికీ గణతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. మండల తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ నాగ భవాని, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో .రవీందర్, టేకులపల్లి పోలీస్ స్టేషన్లో సిఐ. తాటిపాముల సురేష్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్, పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, బేతంపూడి సొసైటీ కార్యాలయంలో సొసైటీ అధ్యక్షుడు లక్కినేని . సురేందర్ రావు , కోయగూడెం ఓపెన్ కాస్ట్ లో ప్రాజెక్టు అధికారి మోహన్ రావు, సిపిఐ పార్టీ రామచందర్, టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు వరప్రసాద్ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం బోడు ఎక్స్ రోడ్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాతీయ జెండాను, ఆటో యూనియన్లు ఏర్పాటుచేసిన జాతీయ జెండాను ఎగురవేశారు. తెగులపల్లి లోనే గ్రావిటీ స్కూల్ యాజమాన్యం ఏర్పాటుచేసిన 100 అడుగుల జాతీయ జెండా తో పాఠశాల నుండి బోడు ఎక్స్ రోడ్ వరకు విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.

## 6వ బెటాలియన్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)-** మండలపరిధిలో ఛాతకొండలోని 6వ బెటాలియన్‌లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను కమాండెంట్ డి.శివ ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమాండెంట్ విధులలో అత్యుత్తమ ప్రతిభ చూపిన వారికి , కఠిన సేవ సేవ పతకాలు , అతి ఉత్కృష్ట సేవ పతకాల మెడల్స్ , ప్రశాంశ పత్రాలు అందజేశారు. అనంతరం కమాండెంట్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం చాలా గొప్పది, రాజ్యంగాన్నీ రచించడానికి బాబా సాహెబ్ అంబేద్కర్ లాంటి మేధావులు ముసాయిదా కమిటీనీ ఏర్పాటు చేసి, రాజ్యాంగాన్ని రచించి , రాజ్యాంగాన్ని రాజ్యంగా పరిషత్ 1950 జనవరి 26 న అమలులోకి తీసుకొచ్చిందని తెలియచేశారు. అనంతరం అందరికి కమాండంట్ మిఠాయిలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి అదనపు కమాండంట్ ఏ అంజయ్యా , అసిస్టెంట్ కమాండెంట్ డి.శ్రీనివాసరావు , ఏ.ఓ అశోక్ కుమార్ , ఆర్ఐలు, ఆర్.ఎస్.ఐలు , మినిస్టీరియల్ స్టాఫ్, బెటాలియన్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## గణతంత్ర రాజ్యాన్ని కాపాడుకుందాం

### భిన్నత్వంలో ఏకత్వం సాధించుకునేందుకే రాజ్యాంగాన్ని రూపొందించుకున్నాం.

### లౌకిక వ్యవస్థను కాలరీస్తున్న మోడీ సర్కారుపై ఉద్యమిద్దాం.

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా.

### సిపిఐ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం



**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)-** స్వపరిపాలన లక్ష్యంతో సాధించుకున్న స్వాతంత్ర్యాన్ని అర్ధవంతం చేసుకొని భిన్నత్వంలో ఏకత్వం అనే లక్ష్యాన్ని సాధించుకునేందుకు ప్రత్యేక రాజ్యాంగాన్ని రూపొందించుకున్నామని, ఈ రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరు తమవంతు కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి, కొత్తగూడెం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఎస్ కె. సాబీర్ పాషా పిలుపునిచ్చారు. 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం ఆటో, భవన నిర్మాణ కార్మికులు, హమాలీ, పార్టీ కార్యాలయంతోపాటు వివిధ బస్తీల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభల్లో సాబీర్ మాట్లాడుతూ సర్వసత్తాక సామ్యవాద, లౌకిక ప్రజా స్వామిక గణతంత్ర దేశంగా అవతరించిన భారత దేశాన్ని పరిరక్షించుకోవడంతోపాటు మన గనతంత్ర రాజ్యాన్ని కాపాడుకునే భాద్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రపంచ మేధావి బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచిస్తే ఈ రాజ్యాంగాన్ని నేటి పాలకులు తుంగలో తొక్కుతున్నారని విమర్శించారు. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగ విలువలను రోజురోజుకు దిగజారుస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. డాక్టర్ బిఆర్. అంబేద్కర్ కృషి వల్లే ప్రపంచ దేశాల్లో భారత దేశ సార్వభౌమత్వానికి ఎంతో ప్రాముఖ్యత ఏర్పడిందని, దేశం ఏటేటా అన్ని రంగాల్లో అభివద్ధి చెందేలా కృషి చేయాల్సిన పాలకులు అందుకు భిన్నంగా పాలన సాగిస్తున్నారని విమర్శించారు. దేశంలో ఆర్ధిక అసమానతలు పెరిగిపోతున్నాయని, స్వాతంత్ర్య భారతంలో ఉన్నవాడు మరింత ఉన్నవాడుగా మారుతుండగా పేదలు మరింత పేదలుగా, కనీసం రెండు పూటలా తిండి తినలేని దౌర్భాగ్య పరిస్థితులు ఏర్పడటానికి పాలకుల ప్రజావ్యతిరేక విధానాలే కారణమన్నారు. ఈ పరిస్థితులను అదిగమించేందుకు ప్రజలు చైత్యవంతులై రాజ్యాంగాన్ని, దేశాన్ని పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గరాసి వెంకటేశ్వర్లు, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, గెద్దాడు నగేష్, కె రత్నకుమారి, ఎస్ కె ఫహీమ్, పొలమూరి శ్రీనివాస్, కౌన్సిలర్లు ధర్మరాజు, బోయిన విజయ్ కుమార్, నాయకులు మాచర్ల శ్రీనివాస్, యూసుఫ్, పిడుగు శ్రీనివాస్, పోగుల కోటేశ్వరరావు, గుత్తుల శ్రీనివాస్, ఖయూమ్, యాంద్ర మహేష్, నేరెళ్ల రమేష్, కృష్ణ, ధనలక్ష్మి, షాహీన్, విజయలక్ష్మి, రామకృష్ణ, ఇర్ఫాన్, జహీర్, అస్మత్, జోసెఫ్, రాకేష్, షమీమ్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పలువురిని పరామర్శించిన టిడిపి ఇన్చార్జ్ కట్రం స్వామి దొర..

**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ ) –** అనారోగ్య కారణంగా ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న పలువురిని అశ్వరావుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కట్రం స్వామి దొర ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని నాగుపల్లి గ్రామంలో బైపాస్ సర్జరీ చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న మాధవాచారిని పరామర్శించి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు ఈ క్రమంలోనే కోపరేటివ్ వైస్ చైర్మన్ కట్టం ఎర్రప్ప తండ్రి ఇటీవల అనారోగ్యం కారణం చేత మృతి చెందడంతో ఆయన నివాసానికి వెళ్లి కట్టం ఎర్రప్ప ను ఓ దా ర్చా ం ు . పరామర్శించిన వారిలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఎండి వలీ పాషా,వంశీ తదితరులు ఉన్నారు.





## లిస్టులో పేరు లేనివారు ఆధైర్య పడొద్దు... అర్హులకు అందుతాయి...







### అర్హత గల వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చు ఇది నిరంతర ప్రక్రియ

### పథకాలు నిరంతర ప్రక్రియ అర్హులందరూ దరఖాస్తు చేసుకోండి

### ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య , భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** లిస్టులో పేరు లేనివారు ఆధైర్య పడొద్దని అర్హులందరికి పథకాలు అందుతాయని,పథకాలు నిరంతర ప్రక్రియని ,అర్హులందరూ దరఖాస్తు చేసుకోండి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు,రేషన్ కార్డులు, రైతు భరోసా పథకాలను ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య ,భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్ పైలెట్ ప్రాజెక్టు కింద కోయగూడెం పంచాయతీ కార్యాలయం వద్ద ఎంపికైన కుటుంబాలకు ఆదివారం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కొయగూడెం గ్రామంలో పైలెట్ ప్రాజెక్టు కింద ఇందిరమ్మ ఇండ్లు 395 అర్హులకు అందించామని, ఇంకా అర్హులు ఉంటే వెంటనే దరఖాస్తు చేసుకోవాలని, వెంటనే వాళ్ళని అర్హులుగా గుర్తించి పథకాలు అందజేస్తామని తెలిపారు. జిల్లాలోనే టేకులపల్లి మండలం ప్రత్యేకమని వ్యవసాయం చేయడంలో అన్నిట్లో కొత్తదనం మొదలయ్యేది టేకులపల్లి లోనే అని కలెక్టర్ అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పథకాలు అందించడం జరుగుతుందని గత పాలకులు చెప్పింది కొండంత చేసిందని,గోరంత అని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ చేసే అభివృద్ధి కార్యక్రమాలు చూసి ఓర్వలేక గ్రామ సభల్లో అల్లర్లు సృష్టిస్తున్నారని, రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. కాబట్టి ఎవరు నిరాశ చెందాల్సిన పనిలేదని అర్హత గల వ్యక్తులు మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని ఇది నిరంతర ప్రక్రియ అని ప్రజలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ నాయకులు కోరం సురేందర్ , డిఎస్పి చంద్ర బాను ,తహసీల్దార్ నాగ భవాని , ఎంపీడీవో రవీందర్రావు , పాల్గొన్నారు.

## అసిస్టెంట్ లైన్మెన్ అబ్దుల్ ముజాబీర్‌కి అవార్డు



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–** టేకులపల్లి మండలం తొమ్మిదో మైల్ తండా అసిస్టెంట్ లైన్మెన్ గా పనిచేస్తున్న అబ్దుల్ ముజాబీర్ కి విద్యుత్ శాఖ నుంచి వరంగల్ లోని విద్యుత్ సౌదలో ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా సిఎండి చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగి అవార్డు అబ్దుల్ ముజాబీర్ కి లభించింది. టేకులపల్లి సెక్షన్ ఆఫీసర్, మండల విద్యుత్ శాఖ అధికారి హట్కర్ దేవ, సబ్ ఇంజనీర్ ప్రసాద్, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

## కొత్తగూడెం క్లబ్లో జెండా ఆవిష్కరణ చేసిన రెవెన్యూ డివిజనల్ అధికారి



**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)–** 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం క్లబ్ లో కొత్తగూడెం క్లబ్ అధ్యక్షులు రెవెన్యూ డివిజనల్ అధికారి డి.మధు పతాకావిష్కరణ చేసారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం క్లబ్ కార్యదర్శి లయన్ కోనేరు పూర్ణచందర్రావు(పెద్దబాబు) ప్రముఖ వైద్యులు,కొత్తగూడెం క్లబ్ మాజీ కార్యదర్శి వాసిరెడ్డి రమేష్ బాబు,కమిటీ సభ్యులు పలివెల సాంబశివరావు,మేక సురేష్ బాబు,తాటిపల్లి శంకర్ బాబు,ప్రముఖ నాయకులు కోనేరు సత్యనారాయణ(చిన్ని) తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీలను అమలు చేయాలి

### చలో హైదరాబాద్ ను జయప్రదం చేయండి



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీ లతోపాటు ప్రజాస్వామ్య పరిరక్షణ గ్యారెంటీగా ఏడో గ్యారెంటీని ఇచ్చిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్యారెంటీ ల అమలులో విఫలం అయిందని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఇల్లందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు అన్నారు .ఫిబ్రవరి 20న చలో హైదరాబాద్ ను జయప్రదం చేయాలని కోరారు. ఆదివారం రాష్ట్ర కమిటీ ముద్రించిన కరపత్రాలను టేకులపల్లి లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారంటీల అమలు చేయడంలోవిఫలం అయిందని అంతేకాకుండా ప్రజాస్వామ్యం ఏడవ గ్యారెంటీగా ఇచ్చి నేడు నిర్బంధాన్ని తెలంగాణలో పెంచుతుందని అన్నారు . నాటి కెసిఆర్ పాలనను నేటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. రైతు భరోసా. రుణమాఫీ. మహిళలకు రూ 2500 లు జమ. వికలాంగులకు. వితంతువులకు రూ 4000 ల పింఛను ఇంకా తదితర గ్యారెంటీ ల అమలులో అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని అన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయని ప్రభుత్వంపై ప్రజలు ఉద్యమించాలని ఆయన కోరారు . ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల కమిటీ కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు సహాయ కార్యదర్శి భూక్య హర్జా ఐఎఫ్టియు నాయకులు డి ప్రసాద్ కోటిలింగం. ఏఐకేఎంఎస్ నాయకులు ఎట్టి నరసింహారావు, గుగులోతు రామచందర్, భూక్య నర్సింగ్ సమ్మయ్య,పొట్టయ్య,చింతా లాలమ్మ,బానోతు వెంకట్రాం,బాలు,బిక్యా పాల్గొన్నారు.

## సఫాయి బస్తీలో గణతంత్ర వేడుకలు



**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్ ) –** మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డు సఫాయి బస్తీ కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో కోట మధు ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాత కొత్తగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ రాజశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకంఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ1947 ఆగస్టు 29న ఒక డ్రాఫ్ట్ కమిటీ అధ్యక్షుడుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి 2 సం 11 నెల 18 రోజులు భారత రాజ్యాంగానికి వ్రాయటానికి సమయం పట్టింది. భారతదేశ గణతంత్ర దినోత్సవం భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజు జనవరి 26వ తేదీన గణతంత్ర దినోత్సవం గా జరుపుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో 22వ వార్డు కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ అబ్దుల్ సలాం,బి ఏసు పాదం, కల్యాణి కాంతారావు ,అరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవం

### ఐడిఓసి కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాట్లు

### అలరించిన చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు




**కొత్తగూడెం కలెక్టరేట్ సూర్య మేజర్ న్యూస్ :** 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని ఆదివారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. సాంస్కృతక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులను కలెక్టర్ జితేష్ వి పాటిల్ అభినందించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, జిల్లా అధికారులు, విద్యార్థిని, విద్యార్థులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ పార్వతి పరమేశ్వరుల కళ్యాణం

## –పోటెత్తిన భక్తజన సందోహం



**వైరాసూర్యమేజర్ న్యూస్:‌ు**

వైరాలోని  శ్రీ సత్య సాయి వేద పాఠశాల నందు శ్రీ సనాతన భాగవత భక్త సమాజం సత్యసాయి సేవా సంస్థలు నిర్వహించిన దేవత కళ్యాణ మహోత్సవములు ఆదివారంతో ముగిశాయి కళ్యాణ మహోత్సవంలో మూడవరోజు శ్రీ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు మూడు రోజులు కార్యక్రమాల్లో వేద పారాయణాలు త్యాగరాజు కీర్తనలు గో పూజలు సంగీత కచేరి హరికథలు నిర్వహించారు మూడు రోజుల దేవత కళ్యాణ మహోత్సవాల్లో దాదాపు 1,000 మంది దంపతులుచే కళ్యాణం నిర్వహించారు వేద పండితులు కళ్యాణ మహోత్సవాలను నిర్వహించారు శివ కళ్యాణం లో పండితులు తెలుపుతూ పవిత్రమైన పార్వతి కల్యాణాన్ని భక్తితో చేసిన వాళ్ళకి అనేక శుభాలు కలుగుతాయని పుత్రులు లేని వాళ్ళకి సుగుణవంతులైన పుత్రులు జన్మిస్తారని పెళ్లి కాని స్త్రీపురుషులకు అన్యోన్యమైన అనుకూలమైన సహచరు లు లభిస్తారని  లోకకల్యాణం కోసమే శివ కళ్యాణం నిర్వహిస్తారని తెలిపారు శివ కళ్యాణం చేసినవారికి ఉత్తమ సంతానంతో వాళ్ల వంశం అభివృద్ధి జరుగుతుందని ఇందులో సందేహం లేదని అన్నారు. శివ కళ్యాణం చివరి రోజున స్థానిక శాసనసభ్యులు శ్రీ మాలోతు రామదాసు నాయక్ పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండితుల వేద వచనాలతో భక్తులు పులకించిపోయారని అన్నారు లోక కళ్యాణం కోసం దేవతామూర్తుల కళ్యాణాలు నిర్వహించటం శుభప్రదం అని అన్నారు అనంతరం వేద పండితులు ఎమ్మెల్యేను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సంస్థ జిల్లా అధ్యక్షులు దమ్మాలపాటి సుధాకర్ ప్రోగ్రాం కన్వీనర్ జంధ్యాల గౌరీనాథ్ శాస్త్రి సిహెచ్ శేష సత్య కుమార్ ఆర్ జె రత్నాకర్ కరెడ్ల సూర్యనారాయణ భూక్య వెంకన్న శ్రీరామ అచ్యుత్ సింధు ప్రసిద్ధ కన్నె దారి హనుమాయమ్మ కుటుంబ కేంద్రం అని జిల్లా సేవాదళ్ మహిళా సమన్వయకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరులో యదేచ్ఛగా మాంసం విక్రయాలు జరుపుతున్న దృశ్యం

## – జాతిపిత మహాత్మా గాంధీ సిద్ధాంతానికి తూట్లు

## – పట్టించుకోని అధికార యంత్రాంగం



**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ జనవరి 26 :**

పట్టణంలో ఎన్ హెచ్ ఏ ఐ రహదారి ప్రక్కన గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం స్థానికంగా మాంసం మార్కెట్లు తెరసి యదేచ్ఛగా  వ్యాపారాలు సాగిస్తున్న కూడా ప్రభుత్వ అధికార యంత్రాంగం తమకు ఏమి పట్టనట్లుగా నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరించడం విశేషం జాతిపిత మహాత్మా గాంధీ సిద్ధాంతానికి విరుద్ధంగా పట్టణంలో అధికార యంత్రాంగం తూట్లు పొడిచినట్లు అయింది స్థానిక ప్రధాన సెంటర్లో బహిరంగంగా మాంసం విక్రయాలు చేస్తున్న కూడా అధికారులు రా కపోవడం వారి పనితీరుకు నిదర్శనమని పలువురు గుసగుసలాడు తున్నారు గణతంత్ర దినోత్సవం ప్రాముఖ్యతను గుర్తించకుండా ఎలా జాతిపిత మహాత్మా గాంధీ అహింసా సిద్ధాంతానికి నిదర్శనంగా జీవపి ాంస చేయరాదని పిలుపునిచ్చారు కానీ అది ఆచరణలో రిపబ్లిక్ డే ఒక్క రోజు అమలు చేయడంలో అధికార యంత్రాంగం ఎంత నిర్లక్ష్యం చూపుతుందో పూర్తిస్థాయిలో అర్థమవుతుంది ఇకనైనా భవిష్యత్తులో ఇటువంటివి జాతీయ పండుగలకు ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# వైరా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

## –జాతీయ జండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్



**వైరాసూర్యమేజర్ న్యూస్:‌ు–**

భారత దేశ గణతంత్ర 76 దినోత్సవ సందర్భంగా వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం మరియు వైరా మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు అదేవిధంగా బ్రాహ్మణపల్లి అగ్రహారం నందు జాతీయ జెండాను ఆవిష్కరించారు శాసనసభ్యులు  మాలోత్ రాందాస్ నాయక్  మాట్లాడుతూ భారతదేశంలో గణతంత్ర దినోత్సవాన్ని భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజుగా జరుపుకుంటాము. ప్రతి సంవత్సరం జనవరి 26 ను భారత గణతంత్ర దినోత్సవంగా జరుపుతాము. 1950 జనవరి 26 న భారత ప్రభుత్వ చట్టానికి (1935) బదులు భారత రాజ్యాంగం దేశపరిపాలనకు మార్చడాన్ని భారత గణతంత్ర దినోత్సవం అంటారు. భారత రాజ్యాంగ సభలో 1949 నవంబరు 26 న రాజ్యాం గం ఆమోదం పొందగా భారతదేశం స్వతంత్ర గణతంత్రంగా ఆవిర్భవించేందుకు 1950 జనవరి 26 లో దీనిని ఒక ప్రజాతంత్ర పరిపాలన పద్ధతితో పాటుగా అమలులోకి తీసుకురావాలని నిర్ణయించారు. ఈ కారక్రమంలో టీపీసీసీ కార్యదర్శి కట్ల రంగారావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శీలంవెంకట నర్సిరెడ్డి, పట్టణ అధ్యక్షులు ఏదునూరి సీతా రాములు బొర్రా రాజశేఖర్, మిట్టపల్లి నాగి, పొదిలి హరినాథ్, మచ్చ బుజ్జి, దార్నా రాజశేఖర్,   అధికారులు అనధికారులు పాల్గొన్నారు.

# హానోక్ కంటి హాస్పటల్ ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

76వ గణతంత్ర వేడుకల సందర్భంగా హానోక్ కంటి హాస్పటల్ ఆధ్వర్యంలో వైరాలోని బ్రాహ్మణపల్లి ఆదివారం ఘనంగా నిర్వహించారు . ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా వైరా ఎమ్మెల్యే మాలోత్ రామదాసు నాయక్ , బొర్రా రాజశేఖర్ పాల్గొని జాతీయ జెండాను ఎగరవేశారు . అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగ ఫలితమే మనకు పూర్తి స్వాతంత్రం వచ్చిందని అన్నారు. అనంతరం హానాకర్ ,మాధవి ల దంపతులను రాందాస్ నాయక్ ఘనంగా సన్మానించారు . అనంతరం క్రీడల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పనితి సైదులు, రహీం, పూర్ణకంటి రామారావు, సుదర్శన్, నల్లగట్ల బాబు, హుస్సేన్, సురేష్ ,రాజేష్ ,మధు, గోపి ,వెంకీ, పండు, అక్బర్ ,వార్డ్ కౌన్సిలర్ తదితరులు పాల్గొన్నారు.

# మాంసం దుకాణదారులకు జరిమానా



**సూర్యా ప్రతినిధి ఖమ్మం**

ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలోని చికెన్,మటన్ చేపల దుకాణాలను జనవరి 26 రిపబ్లిక్ డే సందర్భంగా ఆదివారం తెరవకూడదని మునిసిపల్ కమిషనర్  ఆదేశాలు జారీ చేశారు. వీటిని ఉల్లంఘిస్తూ కొంతమంది చికెన్, మటన్ దుకాణదారులు తెరిచి  అమ్ముతున్నందున వారికి  మున్సిపల్ అధికారులు  మొత్తం 31,000 జరిమానా  విధించి దుకాణాలను మూసి వేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పారిశుధ్య సూపర్వైజర్ ఎం సాంబయ్య , శానిటరీ ఇన్స్పెక్టర్లు, దేవరకొండ రమేష్, కలకోట మల్లయ్య,  పి వెంకటేశ్వర్లు,జర్పుల భీమయ్య, షేక్ బాబు లు పాల్గొనడం జరిగింది

# తాళ్లూరు వెంకటాపురం గ్రామం ప్రభుత్వ పాఠశాలలో అంగరంగ వైభవంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ జనవరి 26 :**

మండల పరిధి తాళ్లూరు వెంకటాపురం గ్రామం ప్రభుత్వ పాఠశాలలో అంగరంగ వైభవంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు గ్రామ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తోటకూర శేషగిరిరావు ల ఆధ్వర్యంలో ఈ వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి రామారావు జై వెంకటేశ్వర్లు ఐ భరత్ ఎన్ గోపి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోటకూర రావు గ్రామ పంచాయతీ మాజీ వార్డు సభ్యులు జొన్నలగడ్డ ప్రసాద్, జొన్నలగడ్డ బాలరాజు నాయుడు గోపి రామకృష్ణ  పురుషోత్తరావు వెంకటేశ్వర్లు కందిమల్ల శాంతయ్య గ్రామ కార్యదర్శి ఉపాధి హామీ మోదుగు బాబు గ్రామ దీపికలు అంగన్వాడి కార్యకర్తలు ఆశాలు విద్యార్థినీ విద్యార్థులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కల్లూరు రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో త్రివర్ణ పతాకానికి గౌరవ వందనం చేస్తున్న డివిజనల్ అధికారి రాజేంద్ర గౌడ్

## – జాతీయ జెండాకు వందనం చేస్తున్న తహసీల్దార్ పులి సాంబశివుడు , ఏఎంసీ మహిళా చైర్మన్ భాగం నీరజ

## – కల్లూరు గురుకుల విద్యాలయాల్లో ఆకట్టుకున్న విద్యార్థినీల పిరమిడ్స్ ప్రదర్శన



**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ జనవరి 26 :**

పట్టణంలోని పలు ప్రభుత్వ ప్రైవేటు ఏఎంసీ కార్యాలయాల్లో వాడవాడలా రిపబ్లిక్ డే వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా పలు విద్యాసంస్థల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు స్థానికంగా గురుకుల విద్యాలయంలో విద్యార్థినీల పిరమిడ్స్ విన్యాసాలు ప్రతి ఒక్కరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మహిళా చైర్మన్ భాగం నీరజ  ఎంపీడీవో చంద్రశేఖర్ మేజర్ గ్రామపంచాయతీ ఈవో నందిశెట్టి నాగేశ్వరరావు గురుకుల పాఠశాల కళాశాల ఇంచార్జ్  ప్రిన్సిపాల్ కనకదుర్గ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి చందర్రావు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు భాగం ప్రభాకర్ చౌదరి పాప భత్తిని నగేష్ ఏనుగు సత్యంబాబు తదితరులు పాల్గొన్నారు.

# వాడ వాడలా ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
గణతంత్ర దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాల యాలు, కళాశాలలు, పాఠశాలల్లో, అలాగే వివిధ రాజకీయ పార్టీలు, పలు ప్రజా సంఘాల కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేశారు. ఈ సందర్భంగా గణతంత్ర దినోత్సవం గురించి పలువురు వివరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, విన్యాసాలు అలరించాయి. తిరుమలాయపాలెం మండల పరిధిలోని ఎర్రగడ్డ గ్రామపంచాయతీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ నరసింహారావు76 వ భారత రాజ్యాంగ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఎర్రగడ్డ గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో 76 వ భారత రాజ్యాంగ గణతంత్ర దినోత్సవ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేశయ్య నాయక్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు 76 వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుని వారి ఆదర్శాలకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగంలోని విలువలు హక్కుల కోసం పాటుపడాలన్నారు. చట్టాల పై విద్యార్థుల అవగాహన కల్పించారు. స్వాతంత్ర్యం కోసం మన జాతీయ పోరాటానికి స్ఫూర్తి ఇచ్చిన సత్యం, అహింస, శాంతి, సంఘీభావం, సార్వత్రిక సౌభ్రాతృత్వం గొప్ప ఆదర్శాలకు తిరిగి అంకితం చేసే రోజుగా గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని వివరించారు. అనంతరం పాఠశాల క్రీడల్లో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు శ్రీ.శే గద్దల వెంకటయ్య పేరు మీదుగా పిల్లలకు





బహుమతులు అందించారు. కొక్కిరేణి గ్రామంలో నీ గ్రామపంచాయతీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ నరసింహారావు76 వ భారత రాజ్యాంగ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం కొక్కిరేణి గ్రామానికి చెందిన కొత్తపల్లి బాలాజీ కుమారుడు కె.వి.ఎస్.పి.యశ్వంత్ 2023 సంవత్సరంలో ఇంటర్మీడియట్ లో స్టేట్ సెకండ్ ర్యాంక్ సాధించినందుకు గాను కొక్కిరేణి గ్రామానికి చెందిన ఇద్దరు రిటైర్డ్ ఆర్మీ జవాన్ లను, మన గ్రామపంచాయతీ సిబ్బందిని మరియు గ్రామంలో పెద్దవారైన కొందరు సీనియర్ సిటిజన్స్ ను గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణంలో గ్రామ కార్యదర్శి మరియు మిగతా గ్రామ పెద్దల ను శాలువాతో ఘనంగా సన్మానించి దేశం పట్ల వారికి ఉన్న గౌరవాన్ని చాటుకున్నారు

## ప్రభుత్వ పథకాల ను ప్రారంభించిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



మండల పరిధిలోని కొత్తూరు గ్రామం లో ఆదివారం తెలంగాణ రాష్ట్ర ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డ్ లు, రైతు భరోసా , ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నాలుగు పథకాలను సత్తుపల్లి నియోజక వర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్ లు లబ్ధిదారులకు పత్రాలు అందజేసి ప్రారంభించినారు . ఈ కార్యక్రమం లో రామ్మోహన్ రెడ్డి ఆర్ డీ ఓ,స్పెషల్ ఆఫీసర్, ఎమ్ ఆర్ ఓ, ఎంపీడీఓ, ప్రభుత్వ అధికారులు,సత్తుపల్లి పట్టణ కౌన్సిలర్స్,సత్తుపల్లి పట్టణం, మండలం పార్టీ అధ్యక్షులు, సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ ,గ్రామస్తులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



స్థానిక 10 వ వార్డ్ జలగం నగర్ లో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ శంకుస్థాపన చేసినరు.వాటిలో 35 లక్షలు రూపాయలు తో బీటి రోడ్ కు శంకుస్థాపన కార్యక్రమం మరియు 4.25 లక్షలు రూపాయలు తో నూతన అంగన్వాడీ భవనం ప్రారంభించినరు.ఈ కార్యక్రమం లో సత్తుపల్లి పట్టణ కౌన్సిలర్స్, సత్తుపల్లి పట్టణం, మండలం పార్టీ అధ్యక్షులు, సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్, అభిమానులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సి.ఎం మల్లు భట్టి విక్రమార్కను కలిసిన ఖమ్మం నగర నాయి బ్రాహ్మణ సేవ సంఘం నగర నాయకులు

**-ప్రమాణస్వీకారానికి ఆహ్వానించిన నగర అధ్యక్షులు యలమందల జగదీష్**





**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** ఇటీవల కాలంలో జరిగిన నాయి బ్రాహ్మణ సేవా సంఘం నగర కమిటీ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన నగర అధ్యక్షులు యలమందల జగదీష్ , ప్రధాన కార్యదర్శి గుండ్లపల్లి శ్రీనివాసరావు లు రాష్ట్ర తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ను క్యాంపు కార్యాలయంలో శాలువా తో సత్కరించారు. ఫిబ్రవరి మొదటి వారంలో జరిగే నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కమిటీ ప్రమాణస్వీకారానికి ఆహ్వానించారు.ఈ సందర్భంగా నగర అధ్యక్షులు యలమందల జగదీష్, ప్రధాన కార్యదర్శి గుండ్లపల్లి శ్రీనివాస రావు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా నాయి బ్రాహ్మణసేవ సంఘం అందరుని కార్యక్రమాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారానికి బట్టీ తో పాటు మిగతా ఇద్దరు మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, , రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నీ కలిసి ఆహ్వానించనున్నట్లు తెలిపారు. బట్టిని కలిసిన వారిలో ఖమ్మం నగర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## షైన్ హై స్కూల్‌లో రెపరెపలాడిన 'మువ్వన్నెల జెండా'

**-ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు**

**-150 అడుగుల జాతీయ జెండాతో విద్యార్థుల భారీ ర్యాలీ**

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**






మండల కేంద్రమైన బోనకల్ లోని షైన్ హై స్కూల్ లో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా స్థానిక ఎస్సై కడగండ్ల మధుబాబు హాజరై మువ్వన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించారు. ముందుగా మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం షైన్ హై స్కూల్ యాజమాన్యం గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా 150 అడుగుల మువ్వన్నెల జాతీయ జెండాను బోనకల్ లోని స్థానిక సాయి నగర్ లోని సాయిబాబా మందిరం నుండి పంచాయతీ కార్యాలయం వరకు అక్కడనుండి గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ వరకు విద్యార్థులతో ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా ఎస్సై కడగండ్ల మధుబాబు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులను స్మరించుకొని వారి ఆదర్శాలకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగంలోని విలువలు హక్కుల కోసం పాటుపడాలన్నారు. చట్టాలపై విద్యార్థుల అవగాహన కలిగి ఉండాలన్నారు. స్వాతంత్ర్యం కోసం మన జాతీయ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన సత్యం అహింస శాంతి సంఘీభావం సాంస్కృతిక సౌభ్రాతత్వం గొప్ప ఆదర్శాలను తిరిగి అంకితం చేసే రోజుగా గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుందామని వివరించారు. చిన్నారులు, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. గణతంత్ర దినోత్సవ సందర్భంగా పాఠశాలలో జరిగిన క్రీడా పోటీలలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు షైన్ హై స్కూల్ యాజమాన్యం బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో షైన్ హై స్కూల్ కరస్పాండెంట్ సతీమణి సిరి ఫర్హద్, లాల్ మియా ప్రిన్సిపాల్ పి నాగేశ్వరరావు, ప్రసీదా, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాల ను ప్రారంభించిన వ్యవసాయ కమిషన్ డైరెక్టర్ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**
మండల పరిధిలోని పొన్నెకల్ గ్రామం లో ఆదివారం తెలంగాణ రాష్ట్ర ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డ్ లు, రైతు భరోసా , ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నాలుగు పథకాలను రాంరెడ్డి గోపాల్ రెడ్డి లబ్ధిదారులకు పత్రాలు అందజేసి ప్రారంభించినారు .ఈ కార్యక్రమం ,స్పెషల్ ఆఫీసర్, మధుసూదన్ రావుఎమ్ ఆర్ ఓ, సిహెచ్ సుధాకర్.ఎంపీడీఓ జి రవీందర్. ఏపీవో శ్రీ రాణి. వ్యవసాయ శాఖ అధికారి బి తారా దేవి ప్రభుత్వ అధికారులు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్. కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి. కొండయ్య గూడెం సొసైటీ అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ భావ్ సింగ్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ ,గ్రామస్తులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్‌లో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్):**



జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లోజిల్లా కాంగ్రెస్ అద్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు జావేద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,మాజి ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణలు శ్రేణులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ... 76వ గణతంత్మహనీయుల చిత్ర పటాలకు పుష్పాంజలి ఘటించి వారి త్యాగాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం భారత రాజ్యాంగాన్ని అంబేద్కర్ రూపొందించారన్నారు. భారత రాజ్యాంగం దేశంలోని సకల సమస్యలకు పరిష్కారం చూపుతుందని చెప్పారు. భారత రాజ్యాంగాన్ని సంపూర్ణంగా అమలు చేస్తే దేశంలో సమానత్వం, సౌభ్రాతృత్వం వెల్లి విరుస్తుందని వివరించారు. సమాజం మీద ఆధిపత్యం చేయాలనుకునే కుట్రదారులు భారత రాజ్యాంగాన్ని అమలు చేయకుండా బలహీన పరిచే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. భారత రాజ్యాంగాన్ని అమలు చేసి దేశంలోని ప్రజలందరికీ స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, సమానత్వం కాంగ్రెస్ పార్టీ కల్పించిందన్నారు.. లౌకిక వాదులు, దేశభక్తులు మనువాద కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వా మిక వాదులు,సమతా వాదులు భారత రాజ్యాంగాన్ని రక్షించుకుని దేశాన్ని సమానత్వంలో ముందుకు తీసుకుపో వాల్సిన ఆవశ్యకత ఏర్పడిందన్నారు. అనంతరం నగరంలోని పలు డివిజన్ లలో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా ఐఎన్టియుసి మహిళా, సేవాదళ్, మైనారిటీ అధ్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, కార్పొరేటర్లు లకావత సైదులు నాయక్,మిక్కిలినేని మంజులనరెందర్, కన్నం వైష్ణవి ప్రసన్న,మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, జింజిరాల రాజేష్, జిల్లా ఓ .బి.సి.సెల్ ఉపాధ్యక్షులు బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, గజ్జి సూర్యనారాయణ, వాసిం భాయ్,రాంబాబు, సంపటం నరసిం హరావు, మహమూద్, ఫరీద్ ఖాద్రి, జగదీష్, బడేమియా, కమతం రామక్రిష్ణ,కొట్టే ప్రసాద్, రజి భాయ్ , సాయి కిరణ్, పర్వత శ్రీనివాస్, చల్లా ప్రతిభారెడ్డి, భవాని,దమయంతి, రమాదేవి తదితర నాయకులు పాల్గొన్నారు.

# రెపరెపలాడిన జాతీయ జెండా

## – ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



రాజ్యాంగాన్ని గౌరవించి కాపాడవలసిన బాధ్యత పోలీసుల పై ఉందని సత్తుపల్లి రూరల్ సీఐ ముత్తి లింగం అన్నారు. స్వతంత్ర భారతదేశ 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పెనుబల్లి మండలంలో ప్రభుత్వ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. వియ్యం బంజర పోలీస్ స్టేషన్లో సిఐ ముత్తిలింగం పోలీసు వందనంతో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎంపీడీవో కార్యాలయంలో, తహసిల్దార్ కార్యాలయం, విద్యా శాఖ, ప్రభుత్వ ప్రైవేట్ స్కూళ్లలో, ప్రభుత్వ ఆసుపత్రులలో గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీస్ స్టేషన్లో పోలీసు వందనంతో సీఐ ముత్తి లింగయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ రాజ్యాంగ విలువలని ప్రజలందరూ పాటిస్తూ గౌరవించాలని అన్నారు. రాజ్యాం గాన్ని కాపాడవలసిన బాధ్యత పోలీస్ శాఖ పై ఉందని అన్నారు. రాబోవు స్థానిక ఎన్నికలకు సన్నద్ధం కావాలని రాజ్యాంగబద్ధంగా ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ కే వెంకటేష్, ఏఎస్ఐ సత్యనారాయణ, హెడ్ కానిస్టేబుల్లు, కానిస్టేబుల్స్, లేడీ కానిస్టేబుల్స్, పోలీసు సిబ్బంది, పిపిడిఓ అన్నపూర్ణ, తాసిల్దార్ గంట ప్రతాప్ ఎంపీడీవో కార్యాలయం, తాసిల్దార్, ఇతర కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా అంగరంగ వైభవంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్ ):**



మండల వ్యాప్తంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహాశీల్దార్ అనిశెట్టి పున్నం చందర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎంపీపీ కార్యాలయంలో ఎంపీడీవో ఆర్ రమాదేవి, పోలీస్ స్టేషన్ లో ఎస్సై కడగండ్ల మధుబాబు, మండల వనరుల విద్యా కేంద్రం, జిల్లా పరిషత్ రావినూతల ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య, ఐకెపి కార్యాలయంలో కట్టా సురేంద్రబాబు, మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డా. వేముల స్రవంతి, నీటిపారుదల శాఖ కార్యాలయంలో డిఈఈ తమ్మారపు వెంకటేశ్వరరావు, విద్యుత్ శాఖ కార్యాలయంలో మనోహర్, బోనకల్ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వరి మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఆయా గ్రామ పంచాయతీ లలో కార్యదర్శులు, ప్రాథమిక సహకార సంఘాలలో సీఈవోలు, కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో రిపబ్లిక్ డే సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. బోనకల్ లోని స్థానిక ఆటో స్టాండ్ ల వద్ద ఆటో డ్రైవర్లు గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ముందుగా మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తహాశీల్దార్ పున్నం చందర్, ఎంపీడీవో ఆర్ రమాదేవి లు మాట్లాడుతూ మండలం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందంజలో ఉందని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రజా ప్రతినిధుల,అధికారుల సహకారం ఎంతో అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు అధికార ప్రతిపక్ష పార్టీల నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

## – జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , డాక్టర్ మట్టా దయానంద్.

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో జనవరి 26 ,76 వ రిపబ్లిక్ డే సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ జాతీయ జెండా ను ఆవిష్కరించి, ప్రజలు అందరికి ఘనతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేసినరు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి పట్టణ కౌన్సిలర్స్,సత్తుపల్లి పట్టణం, మండలం పార్టీ అధ్యక్షులు,సత్తుపల్లి ప్రముఖులు, సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# తెలంగాణ గెజిట్ అధికారుల కార్యాలయంలో రిపబ్లిక్ డే వేడుకలు

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**




తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఖమ్మం ఆధ్వర్యంలో 76 వ గణతంత్ర దినోత్సవము కార్యక్రమము టీజీవో భవనం నందు జాతీయ జెండాను జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి అసోసియేట్ ప్రెసిడెంట్ వాసిరెడ్డి శ్రీనివాస్ ట్రెజరర్ కొండపల్లి శేషు ప్రసాద్ రాష్ట్ర వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రమేష్ బాబు ,ఉమెన్ కార్యదర్శి సుధారాణి జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ హరీష్ సంయుక్త కార్యదర్శి జెల్లె. పుష్పరాజ్, ఆర్గనైజేషన్ సెక్రటరీ ఎం.డి జహీరుద్దీన్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ కార్యదర్శి తమ్మిశెట్టి శ్రీనివాస్ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ మోదుగు వెంకటేశ్వర్లు కృష్ణవేణి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# పండుగలా నాలుగు పథకాలు ప్రారంభం

## – ప్రారంభించిన ఎమ్మెల్యే రాగమయి దయానంద్

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**





రామచంద్రపురం గ్రామంలో పండుగులా కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను సత్తుపల్లి శాసన సభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రారం భించారు. పెనుబల్లి మండలం రామచంద్రపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డ్ లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నాలుగు పథకాలను ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగం అనంతరం లబ్ధిదారులకు పత్రాలు ఎమ్మెల్యే రాగమయి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ దయానంద్ అందజేశారు. ఈ కార్యక్రమం లో కల్లూరు, పెనుబల్లి ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ, సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్, వైస్ చైర్మన్ కోటేశ్వరరావు, ఆర్డీవో రాజేందర్ గౌడ్, తాసిల్దార్ గంట ప్రతాప్, ఎంపీడీవో అన్నపూర్ణ, ఏపిఎం విజయ్, స్పెషల్ ఆఫీసర్, మండలం పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, షేక్ కరీముల్లా, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దేశ ద్రోహం చేసేందుకు కుట్రలు పన్నుతున్న బీ అర్ ఎస్

## -10 ఎడ్లు ప్రజల కోసం కాదు- పాలకులు లబ్ధి కోసం పాలన

## - చిన్నగోపతిలో4 సంక్షేమ పథకాలు ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి బట్టి

## -ప్రతి అర్హునికి పథకాలు అందిస్తాం..ఏం ఎల్ ఏ రాందాస్ నాయక్



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**

మిగిలున్న తెలంగాణ రాష్ట్రంలోగత బీ అర్ ఎస్ ప్రభుత్వం ప్రజల కోసం పనిచేయకుండా పాలకుల లబ్ధి కోసం మాత్రమే పనిచేసి రాష్ట్రాన్ని అప్పులు పాలుచేసిందని,డాక్టర్ బి అర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం మానవ జీవన శైలి మెరుగు పదలని అర్హత వున్న ప్రతి పేదవాడికి ఇందిరమ్మ రాజ్యంలో సంక్షేమ పథకాలు అందించాలని కాంగ్రెస్ ప్రభుత్వం తలపెడితే అమాయక ప్రజలను ఉసికొలిపి దేశ ద్రోహా%శీ% చేయుటకు బీ అర్ ఎస్ (టి ఆర్ ఎస్ )నాయకులు కుట్ర పన్నుతున్నారని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి,ఆర్థిక శాఖ మంత్రి మల్లు.బట్టి విక్రమార్క గత ప్రభుత్వాన్ని విమర్శించారు. వైరా ఏం ఎల్ ఏ మాలతీ రాందాస్ నాయక్ అధ్యక్షతన ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 4గు సంక్షేమ పథకాలు అమలులో బాగంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులను లబ్ధి దారులకు మంజూరు పత్రాన్ని అందించే కార్యక్రమాన్ని మండలంలోని చిన్నగోపతి గ్రామంలో ఆదివారం ఏర్పాటు చేసారు.ఈపంపిణి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క చేతుల మీదగా ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆద్వర్యంలో వూరి ప్రారంభం నుండే కార్యకర్తలు, అభిమానులు ఆయనకు పూల వర్షం కురిపించి ఘనస్వాగతం పలికారు.ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి అమరులకు నిమిషం పాటు మౌనం పాటించారు.గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఎల్ ఈ డీ టివి ద్వారా ముఖ్యమంత్రి ఎనుముల.రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు ఇచ్చే భరోసా, సంక్షేమ పథకాల అమలు,రైతులు సుభిక్షంగా వుండాలనే సందేశాన్ని ప్రదర్శించారు.అనంతరం ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మాట్లాడుతూ..ఆనాడు ఎన్నికల ముందు ఏదైతే హామీ ఇచ్చమో దానికి కట్టుబడి అర్హ్వాత వున్న ప్రతి ఒక్కరికీ దశలవారీగా పథకాలు అందిస్తామని ఇది కేవలం ఆరంభమే నని తెలిపారు.ప్రజా సంక్షేమ పథకాలు నిరంత ప్రక్రియ అంటూ ప్రజాపాలనలో బాగంగా ఇచ్చిన హామీలకు కట్టుబడి వున్నామని తెలంగాణ ఏర్పాటు నాటికి తెలంగాణ మిగులు బడ్జెట్ వుందని ఆనాడు కెసిఅర్ పది ఎడ్ల పరిపాలనలో రైతుల కున్న అప్పులో లక్ష రుణమాఫీ చేస్తానని చెప్పి చేయలేదని,దళితులకు మూడెకరాల భూమి ఇవ్వకుండా మోసం చేశాడని గుర్తు చేస్తూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు కట్టుబడి మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం,500 రూ లకే గ్యాసు,200 యూనిట్లు లోపు వున్న వారికి ఉచిత విద్యుత్ అందించామన్నారు.అంతేకాక రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం లోటు బడ్జెట్ లో వున్నకాని 22వేల కోట్ల రూపాయలను రుణమాఫీ చేశామని అన్నారు. జిల్లాలో 586 కోట్ల తో సన్న వడ్లు కొనుగోలు చేశామని,138కోట్లు బోనస్ కింద రైతుల ఖాతాలో జమచేశమన్నారు.మహిళ సాధికార కోసం వడ్డీలేని రుణాన్ని ఏడాదికి 20 కోట్ల రూపాయలను అందిస్తూట్లు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పారిదర్శకంగా వ్యవహరిస్తూ నిరుద్యోగులకు 56వేల ఉద్యగలు నియమించమనారు.జనవరి 26 ఎంతో పవిత్రమైన రోజని ఖమ్మం జిల్లా వాసిగా రాష్ట్ర మంత్రిగా వున్న తను జిల్లా అభివృద్ధి కోసం కృషిచేస్తానని సంక్షేమ పథకాలు రానివారు ఏమి ఆందోలన చెందనవసరం లేదని నిరంతర పక్రియని ప్రభుత్వానికి ఎంత ఎబ్బంధైన కానీ ఏడాదికి 45వేల కోట్ల రూపాయలు బారమైన కానీ చివరి అర్హవుడి వరకు అందిస్తామని భరోసా ఇచ్చారు.ఏం ఎల్ ఏ రాందాస్ మాట్లాడుతూ మన జిల్లాలో ఉప ముఖ్యమంత్రి,ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క వుండటం అదృష్టమని ఆయన సారథ్యంలో వైరా నియోజక వర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశారని ఆదరిని కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు దొబ్బల.సౌజన్య బట్టిని సన్మానించారు.ఆయనకు రైతు నాగలినీ బహుకరించారు.వైరా ఏసిపి రెహమాన్,సి ఐ సాగర్ పర్యవేక్షణలో స్థానిక ఎస్సై సురాజ్ పోలీసు సిబ్బంది ఎటువంటి అవంచన సంఘటనలు కాకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఏం ఎల్ సి పోట్ల.నాగేశ ్వరావు,రాయల.నాగేశ్వరావు,కలెక్టర్ ముజమిల్ ఖాన్,అర్ డి ఓ నరసింహారావు,సిపి సునీల్ దత్,డి ఎల్ పి ఓ రాంబాబు,డి ఎఫ్ ఓ మం జుల,ఎంపీడీఓ రోజా రాణి,ఏం పి ఒ రాజేశ్వరి, తహసీల్దార్ రాము, బొర్రా.రాజశేఖర్,వడ్డే.నారాయణ రావు,మాజీ ఎంపిపి గోసు .మధు,చేరుకుమలి.రవి,కోసూరి.శ్రీను,గాలిబ్.పాషా,పొట్లపల్లి.శ్రీను,జిల్లా .మహేష్,నాగేశ్వరావు,ముత్తయ్య,కాటయ్య,రాజశేఖర్,వేంకటి ల్గొన్నారు.

# మండలంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**







స్వాతంత్రం కోసం ఎందరో తమ ధనమాన ప్రాణాన్ని సైతం లెక్కచేయక పోరాటం చేసి అమరవీరులు అయ్యారని, స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాల సుదీర్ఘకాలం అయినప్పటికీ నేటి వరకు పేదలకు కనీస అవసరాలైన కూడు గూడు గుడ్డ అందలేదని, వారి జీవితాలలో ఎలాంటి మార్పు రాకపోవడం దురదృష్టకరమని కామేపల్లి మాజీ జెడ్పిటిసి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ వ్యాఖ్యానించారు. 76వ గణతంత్ర దినోత ్సవం సందర్భంగా బండిపాడు కాలనీ పాఠశాలలో, అంబేద్కర్ సెంటర్లో, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన జెండా ఆవిష్కరణ కార్య్ర కమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ ఈనాడు కులాలు మతాలు, ప్రాంతాలు అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేస్తున్నారని, కేవలం ఓట్ల కోసమే పథకాలు ప్రకటించి తర్వాత మరిచిపోతున్నారని, కానీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు ఇచ్చిన మాటకు కట్టుబడి కేవలం ఒక సంవత్సరం కాలంలోనే ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తుందని, ఈ గ్రామంలోనే చూసుకుంటే పేదలకు ఇందిరమ్మ హయాంలో వచ్చిన ఇండ్లు, తర్వాత కీర్తిశేషులు వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో వచ్చిన ఇండ్లు, మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే పేద ప్రజలకు ఇండ్లు వస్తున్నాయని, పేర్కొన్నారు. గత 12 సంవత్సరాలుగా పరిపాలిస్తున్న కేంద్ర ప్రభుత్వం ఒక్క హామీని నెరవేర్చలేదని, స్విస్ బ్యాంకులో దాచుకున్న రాజకీయ నాయకుల డబ్బులను మన దేశానికి తెప్పిస్తానని, ప్రతి ఒక మహిళ అకౌంట్లో నగదు ఇచ్చిన హామీ జమ చేస్తానని, చెప్పి డొంకతిరుగుడు సమాధానం చెబుతు న్నారని, కేవలం మతాన్ని అడ్డం పెట్టుకుని మాత్రమే రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. ఈనాటి సోషల్ మీడియా ను మంచి విజ్ఞానానికి ఉపయె ాగించుకోవాలని విద్యార్థులకు యువ కులకు సూ చించారు.మన పిల్లలకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు భారతదేశ స్వా తంత్ర్యం గురించి, నాటి నాయకుల గురించి, వారి త్యాగాల గురించి తరచూ బోధించి దేశభక్తిని పెంచాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బానోతు నరసింహ నాయక్ మేకపోతుల మహేష్, ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు భూక్య నాగేంద్రబాబు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, శీలం పుల్లయ్య,బండి ఉపే ందర్, మోదుగు రాము, గుండ్ల వెంకటరత్నం, మోదుగు ఆనం దరావు, గుండ్ల మన్మధరావు సాంబశివరావు, తురక బిక్షం రాయల నాగ శంకర్, మొగిలి శ్రీను, బాదావత్ నాగరాజు, బానోత్ వీరనాగులు, దాస ్ రి వెంకన్న . గుగులోతు రవి . బానోతు దాన్యా . కురసం రాధమ్మ. విద్యార్థులు మహిళలు మరియు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం డైరీని ఆవిష్కరించిన

## -ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క మల్లు ను తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఖమ్మం జిల్లా శాఖ కలిసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ టి.జీ. ఓ ఖమ్మం జిల్లా డైరీ 2025 వారి చే ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం కు గెజిటెడ్ అధికారుల సంక్షేమం కోసం రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. వీడివోస్ కాలనీలో ప్రస్తుతం ఉన్న టీజీవో భవనము ను పర్మనెంట్ గా ఇవ్వవలసిందిగా కొరుచూ గెజిటెడ్ ఉద్యోగుల సంక్షేమం కొరకు కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేసుకొనుటకు నిధులు కేటాయించమని అభ్యర్థించడం జరిగింది. తెలంగాణ గెజిటెడ్ అధికారుల హౌస్ బిల్డింగ్ సొసైటీ ద్వారా రాజీవ్ స్వగృహ అపార్ట్మెంట్స్ ని గెజిటెడ్ అధికారులకు గవర్నమెంట్ నామినల్ రేటు ప్రకారంగా ఇవ్వవలసిందిగా కోరారు.పై రెండు అంశాల పైన డిప్యూటీ సీఎం సానుకూలంగా స్పందిస్తూ.. రాజీవ్ స్వగృహ అపార్ట్మెంట్స్ విషయంలో మేము అడుగుతున్న రేట్ల విషయంలో వారు సలహా ఇస్తూ వాటిని ఏ విధంగా గెజిటెడ్అధికారులు కు ఇస్తే అనుకూలంగా ఉంటదో రిప్రజెంటేషన్ ఇవ్వవలసిందిగా సూచించారు .ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి అసోసియేట్ ప్రెసిడెంట్ వాసిరెడ్డి శ్రీనివాస్ ట్రెజరర్ కొండపల్లి శేషు ప్రసాద్ ఉమెన్ వింగ్ అధ్యక్షురాలు శ్రీమతి గుంటుపల్లి ఉషశ్రీ కార్యదర్శి పి సుధారాణి గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బాబు రత్నాకర్ పబ్లిసిటీ సెక్రటరీ శ్రీమతి అరుణకుమారి సంయుక్త కార్యదర్శి డాక్టర్ బానోత్ రాంబాబు డాక్టర్ బెజవాడ సైదులు ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండి జహీరుద్దీన్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ కార్యదర్శి తమ్మిశెట్టి శ్రీనివాస్ సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 50 అడుగుల దివ్య కారుణ్య ఏసుక్రీస్తు స్వరూపం ఏర్పాటుకు భూమిపూజ

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ జనవరి 26 :**



పట్టణంలో ప్రభుత్వ హాస్పటల్ ఎదురు గల లిటిల్ ఫ్లవర్ చర్చి, ఫాదర్ సురేష్ జోష్ ఆధ్వర్యంలో ఆదివారం 50 అడుగుల ఎత్తు దివ్య కారుణ్య ఏసుక్రీస్తు ని ముఖ ద్వారం పై ఏర్పాటు చేసేందుకు కార్యక్రమాన్ని లిటిల్ ఫ్లవర్ చర్చ్ ఫాదర్ సురేష్ జోష్, ఫాదర్ విజయ్ లు భూమి పూజ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏసుక్రీస్తు అనేక రూపాలలో మానవాళికి దర్శనమిచ్చారని అందులో భాగంగా ఈ దివ్యకారుణ్యమూర్తి దర్శనం అని ఏసుక్రీస్తుని సిలువ పై వేలాడితీసినప్పుడు ఏసుక్రీస్తు ప్రాణాలు వదిల్యాడా లేదా అని చూసేందుకు ఒక సైనికుడు తన వద్ద ఉన్న బల్లెము తో యేసుక్రీస్తు డొక్కలో పొడవుగా ఆ సింది పడిన రక్తం కారణంగా ఒక కంటి చూపుతో జీవిస్తున్న ఆ సైనికుడికి రెండొవ కనుచూపు రావడంతో అతను ఆ దివ్యకారుణ్య మూర్తి ముందు మోకరించి ప్రార్థించాడని దానికి గుర్తు దివ్య కారుణ్య మూర్తి హృదయము నుండి రెండు కిరణాలు ఒకటి నీరు, మరొకటి రక్తంతో వెలువడుతున్న కిరణాలు గుర్తు లు అని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఎంసీ మహిళా చైర్మన్ భాగం నీరజ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్రావు, భాగం ప్రభాకర్ రావు లక్కినేని రమేష్ పద్మశ్రీ, ఆర్ సి యం చర్చి సంఘస్తులువిరివిగా పాల్గొన్నారు.

## తిరుమలాయపాలెం మండలంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ సంబరాలు

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
తిరుమలాయపాలెం మండలం లో ఆదివారం 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు,గణతంత్ర దినోత్సవం సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో పివి రామకృష్ణ స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై కూచిపూడి జగదీష్ ఎంపీడీవో కార్యాలయంలో షేక్ సిలార్ సాహెబ్ వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయంలో ఏవో నా రెడ్డి సీతారాం రెడ్డి ఐకెపి కార్యాలయంలో కొట్టె వెంకటేశ్వర్లు వైద్య విధాన పరిషత్ లో డాక్టర్ కృప కస్తూరిబాయ్ పాఠశాలలో కే రమాకుమారి విద్యుత్ శాఖ కార్యాలయంలో ఎలక్ట్రిసిటీ ఇంజనీర్ ఆర్ భాస్కర్ పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ శ్రీనివాసరావు ప్రభుత్వ పాఠశాలలో ఏలు వారి గూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి స్నేహితులత కాకరవాయి గ్రామపంచాయతీ కార్యాలయంలో అంజి



జాతీయ జెండా పతాకాలను ఆవిష్కరించారు ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రైవేటు విద్యాసంస్థలు, అన్ని ప్రభుత్వ , ప్రైవేటు కార్యాలయాల ముందు ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగినాయి, ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ సూర్యనారాయణ ఏపీవో నరసింహారావు డిప్యూటీ తాసిల్దార్ కనకం నరసింహారావు యల్మారెడ్డి అశోక్ రెడ్డి లైన్మెన్ ఉండేటి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన టీఆర్ఎస్ నాయకులు



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ సమక్షంలో 28 వ డివిజన్ లోని పార్టీ నుండి భారీ చేరికలు జరిగాయి. జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ సమక్షంలో 28 వ డివిజన్ కార్పొరేటర్ గజ్జల లక్ష్మీ వెంకన్న, అంకాల వీరభద్రం పోతుల నరసింహారావుల ఆధ్వర్యంలో 28 వ డివిజన్ లోని బి.ఆర్. ఎస్ పార్టీకి చెందిన 40 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారందరికీ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ నగర మేయర్ పునుకొల్లు నీరజ, నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జావేద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ శాసన మండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు,టి.పి.సి.సి సభ్యులు పుచ్చకాయల వీరభద్రం, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య , మొక్కా శేఖర్ గౌడ్ లతో కలిసి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించినారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఖమ్మం నియోజకవర్గంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేయుచున్న అభివృద్ధికి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టె పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిని మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నామని అన్నారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు ఎం.డి.పాషా, కాసనబోయిన సతీష్,కాసనబోయిన వెంకన్న,చెరుకుమల్లి నరసింహారావు,చెరుకుమల్లి అంజిబాబు,Md అఫ్జల్, వీర్ల రమన, నిమ్మల రామారావు,Ch. వేంకటేశ్వర్లు, పొట్లపల్లి ప్రసాద్,సుంకేసుల వెంకటే శ్వర్లు,సుంకేసుల వెంకటరమణ,దయ్యాల సతీష్,నిమ్మనగొట్టి కనకయ్య, కాసనబోయిన ప్రసాద్ ,చెరుకుమల్లి సాయి, వెంపటి నాని,చెరుకుమల్లి అఖిల్,వడ్లమూడి రాజేష్, బొడ్డు పండు, పాల్ సన్, మాదాసి పవన్,నాగేశ్వర రావు,గూడపాటి సందీప్, కొండపల్లి రాము,సుంకేసుల రామకృష్ణ, జంగిలి వీరన్న , మేకల కోటేశ్వరరావు తదితర నాయకులు చేరారు.

## ప్రజా ప్రభుత్వం పథకాల అమలుకు శ్రీకారం

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**







తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేద ప్రజలకు అందించనున్న నాలుగు సంక్షేమ పథకాలకు మండలంలో ఎంపిక చేసిన రాజుల దేవరపాడు గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు మంజూరి పథకాలను మండల ప్రత్యేక అధికారి అబ్దుల్ ఆలీమ్ అందజేశారు .ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి ఇరిగేషన్ డి సాంబశివరావు, తాసిల్దార్ ఉషా శారద, ఎంపీడీవో బి సురేందర్, ఏవో సాయి శివ,ఏపీవో నాగరాజు ఆధ్వర్యంలో లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందించారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ పేదల పక్షపాతిగా పేదలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కల సాహిధ్యంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు దూసుకుపోతుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అన్నింటిని అమలు చేసేందుకు సిద్ధంగా ఉందని ప్రతి ఒక్క లబ్ధిదారునికి ప్రభుత్వ పథకాలు అందుతాయని ఎవరు ఎటువంటి అపోహలు అపోహలు చెందవలసిన అవసరం లేదన్నారు. మండల ప్రత్యేక అధికారి అలీమ్ తాసిల్దార్ ఉషా శారద ఎంపీడీవో సురేందర్, ఎస్సై వెంకటేష్ , స్పెషల్ అధికారి సాంబశివరావు,ఏపీవో నాగరాజు,నాయకులు పథకాల అమలుపై లబ్ధిదారులకు వివరించారు.లబ్ధిదారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి,భద్రాచలం ఆలయ మాజీ చైర్మన్ బలూరి వెంకటేశ్వర రెడ్డి పిసిసి సభ్యులు శీలం ప్రతాపరెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు బండారు నరసింహారావు,శీలం శ్రీనివాసరెడ్డి, సీనియర్ నాయకులు బొగ్గుల గోవర్ధన్ రెడ్డి, అనుమోలు వెంకట కృష్ణారావు, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు తలపురెడ్డి నాగిరెడ్డి,మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ, మీడియా ఇంచార్జ్ మల్లెల లక్ష్మణరావు, సొసైటీ చైర్మన్ మూల్పూరి శ్రీనివాసరావు, మండల నాయకులు షేక్ ఇస్మాయిల్,పసుపులేటి వెంకటనారాయణ,యన్నం పిచ్చిరెడ్డి, బాబురావు, అధికారులు ఎంపీఓ శ్రీలక్ష్మి,ఆర్ఐ లు రవికుమార్,రాజశేఖర్, ఏపిఎం హరినారాయణ, లబ్ధిదారులు గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

## కృష్ణ మాదిగ కు పద్మశ్రీ ఇవ్వడంపట్ల సంతోషం వ్యక్తం చేసిన కామేపల్లి మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షులు పాటి బండ్ల ప్రసాద్

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**
అసమానమైన,అసాధారణమైన ,నిర్విరామమైన కృషికి, పోరాటానికి గుర్తింపుగా ఓ అలుపెరుగని 30 సం. ల పోరాట యోధునికి కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకమైన పద్మశ్రీ అవార్డు పురస్కారం తో గౌరవించడం మాదిగ జాతికి దక్కిన అరుదైన గౌరవం. దండోరా ఉద్యమాన్ని, కృష్ణ మాదిగ గారి నాయకత్వాన్ని గౌరవిస్తూ 30 సంవత్సరాలు పెంచి పోషించిన మాదిగ జాతికి కృతజ్ఞతలు. ఈ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం లో కృష్ణ మాదిగ గారికి అండగా వారి అడుగులో అడుగు వేసుకుంటూ ఉద్యమంలో భాగస్వాములైన కార్యకర్తలకు,నాయకులకు , సహచరులకు శ్రేయోభిలాషులకు అభిమానులకు అందరికి పేరు పేరునా కాలపల్లి మండల కమిటీ తరపున ధన్యవాదాలు తెలపనైనది.



## వాణి ఐటిఐ లో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్):**



వాణి ఐటిఐ కళాశాల సారధి నగర్, ఖమ్మంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి స్వాతి డా.బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. గణతంత్ర దినోత్సవ వేడుక సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రతి కంపెనీలో తీసుకునే పని విషయంలో ఐటిఐ విద్యార్థిని విద్యార్థులకు మాత్రమే ఎక్కువ అవకాశాలు మెండుగా ఉన్నాయని తెలిపారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా కళాశాల జెండా ఆవిష్కరణకి విచ్చేసిన కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ దరిపల్లి కిరణ్ మాట్లాడుతూ, ప్రతి ట్రైనీ విద్యార్థిని విద్యార్థి కష్టపడి తమ శ్రమని వృధా చేయకుండా ఇష్టంగా ప్రాక్టికల్స్ మీద ప్రావీణ్యం తెచ్చుకోవాలని తద్వారా కంపెనీలలో మెరుగైన అవకాశాలు అందిపుచ్చుకోవచ్చని విద్యార్థినీ విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ దరిపల్లి స్వాతి, వివిధ ట్రేడ్స్ ల ట్రైనింగ్ ఆఫీసర్స్ యుగేందర్, లక్ష్మణ్, పుల్లయ్య, అస్మత్, ప్రవీణ్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ సిబ్బంది సువర్చల, వెంకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వైరా లో "ఉచిత కంటి" వైద్య శిబిరం



**వైరాసూర్యమేజర్ న్యూస్:**
గ్రేట్ విజన్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ తోటకూర శ్రీకాంత్(బన్ను) ఆధ్వర్యంలో రాయన్నపేట గ్రామం నందు లయన్స్ కంటి ఆసుపత్రి వైరా వారిచే ఉచిత క్యాంప్ నిర్వహించారు ఈ క్యాంపును గ్రామ పెద్దలు కర్నాటి రామకోటేశ్వరరావు స్వాతి దంపతులు ప్రారంభించారు. ఈ క్యాంపుకు సుమారు 120మంది పేషెంట్స్ కు స్క్రీనింగ్ చేయడం జరిగింది. అందులో 25 నుంచి 30 మందికి కేట్రాక్ట్ ఉందని గుర్తించి వారికి లయన్స్ కంటి హాస్పిటల్ నందుఆపరేషన్ చేస్తామని కంటి ఆసుపత్రి నిర్వాహకులు ఉండ్రు శ్యాంబాబు వరలక్ష్మీ దంపతులు తెలిపారు ఈ కార్యక్రమం లో డాక్టర్ రవిచంద్ర కే. గోపి నాగేశ్వరావు చిన్నా మధు మరియు హాస్పిటల్ సిబ్బంది గ్రామస్థులు పాల్గొన్నారు

## మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**
76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు మండలంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ప్రభుత్వ కార్యాలయాలలో,గ్రామ పంచాయితీల వద్ద,ప్రభుత్వ పాఠశాల,ప్రైవేట్ పాఠశాల మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు.మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ రోజా రాణి,తహసీల్దార్ కార్యాయంలో తహసీల్దార్ రాము జెండాను ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ అశోక్ కుమార్,రమేష్, ఎంపిఓ రాజేశ్వరి,నాయకులు యర్ర. బాబు,తాత.సుధాకర్ పాల్గొన్నారు.